నేటి నిజం

తెలుగు దినపత్రిక

website2:www.netinijam.com

ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433

E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ శుక్రవారం 19-1-2024 NETI NIZAM Telugu Daily, RNI No.52865/93· Postal No. HQ/SD/258/2024-2026 సంపుటి :30 సంచిక:131 పేజీలు:6 వెల: రూ.1/-

చైతన్యపురి పోలీస్‌స్టేషన్‌లో ఏసీబీ అధికారులు దాడులు

-రెడ్ హ్యాండెడ్‌గా దొరికిన ఇద్దరు కోర్టు కానిస్టేబుళ్లతో పాటు కోర్టు అధికారులు

హైదరాబాద్ జనవరి 18 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: చైతన్యపురి పోలీస్‌స్టే షన్‌లో ఏసీబీ అధికారులు దాడులు నిర్వహించారు. ఇద్దరు కోర్టు కానిస్టేబుళ్లతో పాటు కోర్టు అధికారులను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఒక కేసు విషయంలో కానిస్టేబుల్ నిందితుని దగ్గర నుంచి డబ్బులు డిమాండ్ చేశారు. దీంతో బాధితుడు డబ్బులు ఇవ్వాలంటూ తనను వేధిస్తున్నారని ఏసీబీ అధికారులకు ఫిర్యాదు చేశాడు. దీంతో అర్ధరాత్రి చైతన్యపురి పోలీస్‌సే షన్‌లో అధికారులు సోదాలు చేపట్టారు.మరోవైపు రంగారెడ్డి జిల్లా, రాజేంద్రనగర్‌లోని హైదర్ షాకోట్‌లోని ఓ గ్యాస్ రీ ఫిలింగ్ కేంద్రంపై ఎస్‌వోటీ పోలీసులు దాడులు చేశారు. అక్రమంగా గ్యాస్ రీ ఫిలింగ్ చేస్తున్న వారిని అదుపులోకి తీసుకున్నారు. డొమెస్టిక్ సిలిండర్స్ నుంచి అక్రమంగా చిన్న చిన్న సిలిండర్స్‌లో రీ ఫిలింగ్ చేస్తున్నారు. 100 డొమెస్టిక్ సిలిండ ర్స్‌ను సీజ్ చేసి.. నార్సింగీ పోలీసులకు అప్పగించారు.

కొత్త ఏడాదిలోనూ కొనసాగుతోన్న కొలువుల కోత

-ఈ ఏడాదిలోనూ కొలువుల కోత ఉంటుంది

-బాంబు పేల్చిన సెర్చింజన్ దిగ్గజం సీఈవో సుందర్ పిచాయ్

న్యూ డిల్లీ జనవరి 18 (ఎక్స్ ప్రెస్ న్యూ);గత ఏడాది టెక్ దిగ్గజాలు ఎడాపెడా లేఆఫ్స్ కు తెగబడగా, కొత్త ఏడాదిలోనూ కొలువుల కోత కొనసాగుతోంది. గూగుల్ ఇప్పటికే లేఆఫ్స్ ప్రకటించగా ఈ ఏడాదిలోనూ కొలువుల కోత ఉంటుందని ఏకంగా సెర్చింజన్ దిగ్గజం సీఈవో సుందర్ పిచాయ్ బాంబు పేల్చారు. ఉద్యోగులకు పంపిన ఇంటర్నల్ మెమోలో జాబ్ ఈ ఏడాది జాబ్ కట్స్ ఉంటాయనే సంకేతాలు పంపారు. మరోవైపు కంపెనీలు పనిభారాలను తగ్గించుకునేందుకు ఏఐ సాఫ్ట్‌వేర్, ఆటోమేషన్ వైపు మళ్లుతున్న క్రమంలో కొలువుల కోతపై ఆందోళన నెలకొన్న నేపథ్యంలో సుందర్ పిచాయ్ వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. గత ఏడాది ఉద్యోగుల కుదింపు తరహాలో ఈసారి తొలగింపులు ఉండవని, ప్రతి టీమ్‌లోనూ లేఆఫ్స్ ప్రభావం ఉండదని ఉద్యోగులకు పంపిన మెమోలో పిచాయ్ స్పష్టం చేశారు. ఈ ఏడాది ప్రతిష్టాత్మక లక్ష్యాలను నిర్దేశించుకున్నామని, అందుకు అనుగుణంగా ఆయా రంగాల్లో పెట్టుబడులు పెడతామని పేర్కొననారు. కాగా వాయిస్ అసిస్టెంట్ యూనిట్స్, పిక్సెల్, నెస్ట్, ఫిట్‌బిట్, యాడ్ సేల్స్ టీంకు సంబంధించిన హార్డ్‌వేర్ టీంకు చెందిన పలువురు ఉద్యోగులను తొలగించనున్నట్టు గతవారం గూగుల్ ప్రకటించిన విషయం తెలిసిందే. అగ్‌మెంటెడ్ రియాలిటీ విభాగంలోనూ ఉద్యోగులపై వేటు వేయనున్నట్టు టెక్ దిగ్గజం వెల్లడించింది.

ఇరాన్‌పై ప్రతీకార దాడికి దిగిన పాకిస్థాన్

న్యూ డిల్లీ జనవరి 18 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);పాకిస్థాన్ లోని బలూచిస్థాన్ ప్రావిన్స్‌లో ఉగ్రవాదుల స్థావరాలపై క్షిపణులు, డ్రోన్లతో ఇరాన్ దాడి చేసిన విషయం తెలిసిందే. ఈ దాడిని పాక్ తీవ్రంగా ఖండించింది. తీవ్ర పరిణామాలు ంటాయని ఇరాన్‌కు హెచ్చరికలు చేసింది. ఈ నేపథ్యంలోనే తాజాగా ఆ దిశగా చర్యలు తీసుకుంది.ఇరాన్‌పై గురువారం ప్రతీకార దాడికి దిగింది. ఇరాన్ భూభాగంలోని బలూచిస్థాన్ ప్రావిన్స్ లో గల సరవన్ నగరానికి సమీపంలో ఉన్న 'బలూచిస్థాన్ లిబరేషన్ ఫ్రంట్', 'బలూచిస్థాన్ లిబరేషన్ ఆర్మీ' స్థావరాలపై పాక్ గురువారం వైమానిక దాడులు చేసినట్లు స్థానిక మీడియా వెల్లడించింది. పాకిస్థాన్ లోని జైష్-అల్-అదల్ ఉగ్రవాద సంస్థ స్థావరాలపై మంగళవారం ఇరాన్ దాడి చేసిన విషయం తెలిసిందే. క్షిపణులు, డ్రోన్‌లను ఉపయోగించి దాడికి దిగింది. అయితే ఇరాన్ దాడులను పాకిస్థాన్ విదేశాంగ మంత్రిత్వ శాఖ తీవ్రంగా ఖండించింది. దాడిలో ఇద్దరు అమాయక పిల్లలు చనిపోయారని, మరో ముగ్గురు బాలికలు గాయపడ్డారని వెల్లడించింది. ఇది పాకిస్థాన్ సార్వభౌమాధికారాన్ని ఉల్లంఘించడమేనని, ఈ దాడి తీవ్ర పరిణామాలకు దారితీస్తుందని హెచ్చరించింది.

రైతులకు కార్పొరేట్ తరహా లాభాలు రావాలనేదే నా స్వప్నం : దావోస్‌లో సీఎం రేవంత్

హైదరాబాద్, జనవరి 18: రైతులకు కార్పొరేట్ తరహాలో లాభాలు రావాలన్నదే తన స్వప్నమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. దావోస్‌లో జరిగిన వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ వార్షిక సమావేశంలో 'ఆహార వ్యవస్థలు, స్థానిక చర్యలు' సదస్సు జరిగింది. ఇందులో రేవంత్‌రెడ్డి పాల్గొని మాట్లాడారు. భారత్‌లో రైతుల ఆత్మహత్యలు అతిపెద్ద సమస్య అన్నారు. రైతులకు బ్యాంకు రుణాలు రావు, ఆధునిక టెక్నాలజీ లేదన్నారు. రైతులకు సరైన లాభాలు రావడం లేదని.. తెలంగాణలో మాది రైతు ప్రభుత్వమని చెప్పారు. రైతు భరోసా ద్వారా నేరుగా పెట్టుబడి సాయం అమలు చేస్తున్నామన్నారు.

రైతులకు కార్పొరేట్ తరహా లాభాలు రావాలనేదే నా స్వప్నమని.. లాభాలు వస్తే రైతు ఆత్మహత్యలు 99శాతం ఉండదవన్నారు. వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చే విధానాలు అవసరమని, ఎంతో సాయం చేస్తున్న రైతులకు ప్రపంచం అండగా నిలవా లని పిలుపునిచ్చారు. వ్యవసాయాన్ని లాభదాయకంగా మార్చేందుకు స్థిరమైన మోడల్‌ను రూపొందించాల్సిన అవసరం ఉందని.. రైతులు ఎప్పుడూ ప్రపంచానికి సహాయం చేస్తూనే ఉన్నారని.. ఇప్పుడు ప్రపంచం రైతులకు అండగా నిలువాల్సిన సమయం ఆసన్నమైందని అన్నారు.

హైదరాబాద్‌లో రూ.231కోట్లతో పెట్టుబడులు పెట్టనున్న ఎస్ఐజీహెచ్

హైదరాబాద్ జనవరి 18 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);యూకేకు చెందిన ప్రముఖ వైద్య పరికరాల తయారీ సంస్థ సర్జికల్ ఇన్‌స్ట్రుమెంట్స్ గ్రూప్ హోల్డింగ్స్ (ఎస్ఐఉ ఊ) హైదరాబాద్‌లో మ్యానుఫాక్చరింగ్ యూనిట్ నెలకొల్పనున్నది. ఇప్పటి వరకు దేశంలో తయారు చేయని పలు సర్జికల్ పరికరాలను ఇక్కడే కంపెనీ తయారు చేయనున్నది. రాబోయే రెండుమూడేళ్లలో అందుకు అవసరమయ్యే రూ. 231.5 కోట్ల పెట్టుబడులు పెడుతామని కంపెనీ ప్రకటించింది. ప్రపంచవ్యాప్తంగా విస్తరించే ప్రణాళికలో భాగంగా ఈ కంపెనీ భారతీయ మార్కెట్‌లోకి అడుగిడుతున్నది. ఈ ఫెసిలిటీ ఏర్పాటుతో హెల్త్ కేర్ రంగంలో తెలంగాణ మరో ముందడుగు వేయనుంది. దావోస్‌లో సీఎం రేవంత్‌రెడ్డి, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబుతో ఎస్ఐజీహెచ్ ఎండీ గౌరీ శ్రీధర్, డైరెక్టర్ అమర్ చీడిపోతు సమావేశమ య్యారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని ముఖ్యమంత్రి వారికి హామీ ఇచ్చారు. ఈ ప్రాజెక్టు మొదటి దశలో జనరల్ సర్జికల్ పరికరాలు, మైక్రో సర్జరీకి ఉపయోగించే అధునాతన పరికరాలను తయారు చేయనున్నారు. ఆర్థోపెడిక్, చర్మ, నేత్ర సంబంధిత సున్నితమైన సర్జరీలకు అవసరమయ్యే పరికరాలను తయారు చేస్తుంది. రెండో దశలో రోబోటిక్ వైద్య పరికరాలను తయారీ చేసేలా యూనిట్‌ను విస్తరిస్తుంది. ఎస్ఐజీహెచ్ కంపెనీ యూకేలో నేషనల్ హెల్త్ సర్వీస్, అక్కడి మినిస్ట్రీ ఆఫ్ డిఫెన్స్ (ఆర్మీ) హాస్పిటల్స్, ప్రైవేట్ హాస్పిటళ్లకు తమ పరికరాలను సరఫరా చేస్తోంది.

వసతి గృహాలు,గురుకులాల్లో పరిశుభ్రత, విద్యార్థుల భద్రతపై ప్రత్యేక దృష్టి సారించాలి

– విద్యార్థులకు మెనూ ప్రకారం రుచి, శుచికరమైన భోజనం వడ్డించాలి.

-ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్లు, గురుకులాల ఆకస్మిక తనిఖీలో జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి

రాజన్న సిరిసిల్ల, జనవరి 18:(నేటినిజం ప్రతినిధి): ప్రభుత్వ వసతి గృహాలు, గురుకులాలలోపరిశుభ్రత తో పాటు వాటిలో ఉండి విద్యనభ్యసిస్తున్న విద్యార్థినీ, విద్యార్థులకు క్వాలిటీ విద్య అందేలా చూడడంతో పాటు భద్రతపై ప్రత్యేక దృష్టి సారించాలనీ జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి

గురుకులాల ప్రిన్సిపాల్ లు, వసతి గృహాల సంక్షేమ అధికారులను ఆదేశించారు. సిరిసిల్ల జిల్లాకేంద్రం గీతా నగర్ లోని ప్రభుత్వ వెనుకబడిన తరగతుల బాలికల హాస్టల్ ను జిల్లా కలెక్టర్ , స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పూజారి గౌతమీ తో కలసి గురువారం ఆకస్మికనీగా తనిఖీ చేశారు. హాస్టల్ లోని వంట గదులు, వాష్ రూం లలో పరిశుభ్రత ను పరిశీలించారు. స్టోర్ రూం ను , స్టాక్ రిజిస్టర్ లను పరిశీలించారు .విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. గ్లిజర్ సౌకర్యం ఉందా? మినరల్ వాటర్ అందుబాటులో ఉందా?దుప్పట్లు, యూనిఫాంల పంపిణీ చేశారా? మెను ప్రకారం భోజనం వడ్డిస్తున్నారా ?అంటూ ప్రశ్నించారు.హాస్టల్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు.

హాస్టల్ కు కొత్తగా పేయింట్ వేయించాలని స్పెషల్ ఆఫీసర్, లేబర్ ఆఫీసర్ రఫీని ఆదేశించారు. ఆర్ ఓ ప్లాంట్ ఏర్పాటు, మ్యాట్ ,ఇతర మౌలిక సదుపాయాల కల్పన కు ప్రతిపాదనలు సిద్ధం చేసి పంపాలని చెప్పారు.ప్రస్తుతం హాస్టల్ లో 55 మంది విద్యార్థినీ ఉన్నందున వీరి సంఖ్యను 100 కి పెంచడం పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. అక్కడి నుంచి నేరుగా అగ్రహారంలోని పాలిటెక్నిక్ కళాశాలలోని బాలికల హాస్టల్ ను సందర్శించారు. విద్యార్థుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు.అనంతరం వేములవాడలోని మైనార్టీ గురుకుల బాలుర, పాఠశాల, కళాశాల ను పరిశీలించారు.తరగతి, వంట, వసతి గదులు, ఆహార నరుకులను పరిశీలించారు. సరుకుల సరఫరాలో ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు

ఇక్కడే ఒకే బోరు బావి మీద మూడు పాఠశాలలు ఆధారపడి ఉన్నందున మరో బోరుబావిని మంజూరు చేయాలని చెప్పారు. మిషన్ భగీరథ కనెక్షన్ కూడా ఇవ్వాలన్నారు.

విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ లేకపోవడం వల్ల ఓవర్లోడ్ తో విద్యుత్ సరఫరాలో ఇబ్బందులు ఎదురవ ుతున్నాయని ప్రిన్సిపల్ రాజేష్ జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు.మెస్ పాడవడం వల్ల విద్యార్థులు దోమకాటు కు గురవుతున్నారని చెప్పారు. ప్రైవేట్ బిల్డింగ్ లో గురుకులం నిర్వహిస్తున్న దృష్ట్యా భవన యజమానితో మాట్లాడి విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు చేసేలా చూడాలని జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి బి గంగయ్య కు సూచించారు. దోమల బెడద లేకుండా మెస్ ఏర్పాటు కు చర్యలు తీసుకోవాలని చెప్పారు.

మినరల్ వాటర్ ప్లాంట్ ను వారం రోజుల్లోగా పునరుద్ధరించాలని చెప్పారు. వాష్ రూం లకు డోర్ లను వెంటనే బిగించాలని సూచించారు.

పదో తరగతి విద్యార్థుల కోసం ప్రత్యేక క్లాసులు నిర్వహించాలని ప్రిన్సిపాల్ రాజేశంను ఆదేశించారు.అక్కడి నుంచి నేరుగా వేములవాడ తిప్పాపూర్ ప్రభుత్వ బాలికల హాస్టల్ ను సందర్శించారు.హాస్టల్ ను ప్రైవేట్ భవనంలో నిర్వహిస్తున్నామని చాలా నెలల నుంచి అద్దె డబ్బులు రావడం లేదని జిల్లా కలెక్టర్ దృష్టికి హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ జ్యోతి తీసుకువచ్చారు. ఇక్కడ ఉండే విద్యార్థులు తీనిబిబీ, డిప్లొమా కోర్సులు చదువుతున్నారని హాస్టల్ సమీపంలో ఆర్టీసీ బస్సులు అపడం లేదన్నారు. ఈ హాస్టల్ లో 80 మంది విద్యార్థులు ఉంటున్నారని , సరిపడా బెడ్ లు లేక కొద్ది మంది విద్యార్థులు క్రింద పడుకుంటున్నారనీ చెప్పారు. సాధ్యమైనంత త్వరలో 15 కొత్త బెడ్ లను హాస్టల్ కు అందజేస్తామని కలెక్టర్ తెలిపారు. అక్కడి నుంచి వేములవాడ పట్టణంలోని బిసి బాలుర వసతి గృహాన్ని సందర్శించారు. హాస్టల్ లో పడక గదులు, వంట గది , వాష్ రూం లను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి విద్యార్థుల పట్ల కేర్ తీసుకోండి... ఒక్క విద్యార్థి కూడా అనారోగ్యం బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలనీ హాస్టల్ నిర్వాహకులు , ప్రిన్సిపల్ లకు సూచించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం రుచి, శుచికరమైన భోజనం వడ్డించాలన్నారు.

వసతి గృహా అధికారినీ పై వేటు

కలెక్టర్ సిరిసిల్ల ప్రభుత్వ బాలికల బిసి వసతి గృహాన్ని తనిఖీ చేస్తున్న సమయంలో హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్) హెచ్ డబ్ల్యు ఓ కళ్యాణి విధుల్లో లేకపోవడం పై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

ముందస్తు అనుమతి లేకుండా విధులకు గైర్హాజరైన

సిరిసిల్ల ప్రభుత్వ బాలికల బిసి వసతి గృహా హెచ్ డబ్ల్యూ ఓ కళ్యాణి నీ సస్పెండ్ చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆమె స్థానంలో మరో మహిళా అధికారినికి ఇంచార్జీ బాధ్యతలు అప్పగించాలని సూచించారు.కలెక్టర్ వెంట జిల్లా ఇన్ ఛార్జ్ మైనార్టీ ఆఫీసర్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ గంగయ్య, స్పెషల్ అధికారి సర్వర్ మియా, ప్రత్యేక అధికారులు జిల్లా పశు సంవర్ధక శాఖా అధికారి కొమురయ్య, రఫీహాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.

మోకిలాలో భారీగా గంజాయి పట్టివేత

హైదరాబాద్, జనవరి 18:గంజాయి రవాణా, విక్రయాలపై పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు.

విస్తృతంగా తనిఖీలు చేపడుతూ గంజాయి రవాణాను అడ్డుకుంటున్నారు. తాజాగా మోకిలాలో 44 కేజీల గంజాయిని పోలీసులు సీజ్ చేశారు.

గంజాయిని బ్రౌన్ కలర్ ప్యాకెట్స్‌లో ప్యాకింగ్ చేసి హైదరాబాద్ నగరంలో విక్రయించే యత్నం చేసిన కేటుగాళ్ల ఆట కట్టించారు. మహారాష్ట్రకు చెందిన ఓ లేడీ కిలాడితో పాటు మరో ఇద్దరని అరెస్ట్ చేశారు. ఎడీపీఎస్ యాక్ట్ కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

క్లాస్‌లోనే గుండెపోటు.. సివిల్ సర్వీస్ అభ్యర్థి కన్నుమూత !

న్యూఢిల్లీ, జనవరి 18:ఇటీవలి కాలంలో వయసుతో సంబంధం లేకుండా గుండెపోటుతో మరణిస్తున్న వారి సంఖ్య పెరుగుతోంది. పెళ్లి వేడుకల్లో డ్యాన్స్ చేస్తూ, జిమ్‌లో వ్యాయామం చేస్తూ.. అప్పటి వరకు ఎంతో ఉత్సాహంగా ఉన్నప్పటికీ క్షణాల్లోనే ప్రాణాలు కోల్పోతున్నారు. మధ్యప్రదేశ్ లోని ఇండోర్‌లో ఇలాంటి విషాదకరమైన ఘటనే ఒకటి చోటు చేసుకుంది. కోచింగ్ సెంటర్‌లో పాఠాలు వింటున్న ఓ విద్యార్థి గుండెపోటుతో మృతి చెందాడు.

మధ్యప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (ఓఖఖూఅ) పరీక్షలకు సిద్ధమవుతున్న ఓ విద్యార్థి ఇండోర్‌లోని తన కోచింగ్ క్లాస్‌లో పాఠాలు వింటూనే గుండెపోటుతో మరణించాడు. బాధితుడిని సాగర్ జిల్లాకు చెందిన రాజా లోధిగా (18) బాధితుడిని గుర్తించారు. క్లాస్ వింటూనే అకస్మాత్తుగా ఛాతి నొప్పితో బాధపడటం, పక్కనే ఉన్న విద్యార్థులు గమనించి సాయం అందిచేందుకు ప్రయత్నించడం అంతా అక్కడ సీసీ కెమెరాల్లో రికార్డైంది. కొన్ని సెకన్లలోనే అపస్మారక స్థితిలోకి వెళ్లాడు. పక్కనున్న విద్యార్థులు వెంటనే అతడిని ఆస్పత్రికి తరలించారు. అయితే అప్పటికే అతడు ప్రాణాలు కోల్పోయినట్లు వైద్యులు తెలిపారు. ఈ ఘటన మొత్తం అక్కడి క్లాస్ రూమ్‌లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల్లో రికార్డు అయ్యింది. ఇది ప్రస్తుతం వైరల్‌గా మారింది.

ఇరాన్‌పై ప్రతీకార దాడికి దిగిన పాకిస్థాన్

న్యూ డిల్లీ జనవరి 18 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);పాకిస్థాన్ లోని బలూచిస్థాన్ ప్రావిన్స్‌లో ఉగ్రవాదుల స్థావరాలపై క్షిపణులు, డ్రోన్లతో ఇరాన్ దాడి చేసిన విషయం తెలిసిందే. ఈ దాడిని పాక్ తీవ్రంగా ఖండించింది. తీవ్ర పరిణామాలు ంటాయని ఇరాన్‌కు హెచ్చరికలు చేసింది. ఈ నేపథ్యంలోనే తాజాగా ఆ దిశగా చర్యలు తీసుకుంది.ఇరాన్‌పై గురువారం ప్రతీకార దాడికి దిగింది. ఇరాన్ భూభాగంలోని బలూచిస్థాన్ ప్రావిన్స్ లో గల సరవన్ నగరానికి సమీపంలో ఉన్న 'బలూచిస్థాన్ లిబరేషన్ ఫ్రంట్', 'బలూచిస్థాన్ లిబరేషన్ ఆర్మీ' స్థావరాలపై పాక్ గురువారం వైమానిక దాడులు చేసినట్లు స్థానిక మీడియా వెల్లడించింది. పాకిస్థాన్ లోని జైష్-అల్-అదల్ ఉగ్రవాద సంస్థ స్థావరాలపై మంగళవారం ఇరాన్ దాడి చేసిన విషయం తెలిసిందే. క్షిపణులు, డ్రోన్‌లను ఉపయోగించి దాడికి దిగింది. అయితే ఇరాన్ దాడులను పాకిస్థాన్ విదేశాంగ మంత్రిత్వ శాఖ తీవ్రంగా ఖండించింది. దాడిలో ఇద్దరు అమాయక పిల్లలు చనిపోయారని, మరో ముగ్గురు బాలికలు గాయపడ్డారని వెల్లడించింది. ఇది పాకిస్థాన్ సార్వభౌమాధికారాన్ని ఉల్లంఘించడమేనని, ఈ దాడి తీవ్ర పరిణామాలకు దారితీస్తుందని హెచ్చరించింది.

స్వర్గీయ ఎన్టీఆర్‌కి భారతరత్న ఇవ్వాలి

-సిరిసిల్ల పట్టణ టీడీపీ అధ్యక్షుడు తీగల శేఖర్ గౌడ్

రాజన్న సిరిసిల్ల, జనవరి 18:(నేటినిజం ప్రతినిధి): : సిరిసిల్ల పట్టణ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో స్వర్గీయ ఎన్టీఆర్ 28వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు, అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తీగల శేఖర్ గౌడ్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు, సీనీ రంగంలో మకుటం లేని మహారాజు తెలుగుదే శం పార్టీని స్థాపించి అనధి కాలంలోనే ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టడం జరిగిందన్నారు. బడుగు బలహీన వర్గాలకు అండగా నిలిచి రాజకీయంగా ఎదగడానికి కృషి చేసిన గొప్ప మహనీయులు ఎన్టీఆర్ అని కొనియాడారు. బానిసత్వం నుండి పటేల్ పట్వారీ వ్యవస్థ నుండి తొలగించి పేద ప్రజలకు రెండు రూపాయలకె కిలో బియ్యం, గృహంలేని పేద ప్రజలకు పక్క గృహ నిర్మాణాలు, కడుని రుపేదలకు సంక్షేమ పథకాలు, కూడు, గూడు, గుడ్డ అనే నినాదంతో ప్రజల గుండెల్లోస్థిరస్థాయిగా నిలిచి పోయిన్న మహనీయుడని అన్నారు. తెలుగుజాతికే ఎన్టీఆర్ గర్వకారణం అని తెలిపారు. ఎన్టీఆర్ కి భారతరత్న ఇవ్వాలని, వారి వర్ధంతి సందర్భంగా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ ఉపాధ్యక్షుడు మచ్చ ఆంజనేయులు, రాష్ట్ర నాయకులు దుమాల సత్యనారాయణ, పార్లమెంట్ కార్యదర్శి ఇరుకుల్ల భాస్కర్, బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి మ్యాన వెంకటేశం, టీఎన్ఎస్ఎఫ్ కరీంనగర్ పార్లమెంట్ అధ్యక్షుడు మోతె రాజిరెడ్డి, టీఎన్ఎస్ఎఫ్ నాయకులు శ్యాగ ప్రశాంత్, కొనరావుపేట జడ్పీటీసీ అభ్యర్థి మోతె బాలవ్వ, పట్టణ కోశాధికారి మోతె స్నేహారెడ్డి, బింగి వెంకటేశం, జెట్టి కొమురయ్య, గుజ్జె అశోక్, సమ్మెట రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

వాహనాలను ఢీ కొట్టిన కంటైనర్ లారీ.. ముగ్గురికి గాయాలు

ఆదిలాబాద్, జనవరి 18: ఆదిలాబాద్ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. కంటైనర్ లారీ రెండు వాహనాలను ఢీ కొట్టడంతో ముగ్గురికి గాయాలయ్యాయి. ఈ విషాదకర సంఘటన హత్నూర్ మండలం సీతగొంది వద్ద గురువారం చోటు చేసుకుంది.

స్థానికుల కథనం మేరకు.. హైదరాబాద్ నుంచి ఆదిలాబాద్ వెళుతున్న బోర్‌వెల్ వాహనాన్ని వెనుక నుంచి కంటైనర్ లారీ ఢీ కొట్టింది.లదీంతో బోర్‌వెల్ వాహనం బోల్తాపడింది. ఈ క్రమంలో కంటైనర్ లారీ ఆదిలాబాద్ నుంచి హైదరాబాద్ వెళ్తున్న మరో లారీని ఢీ కొట్టింది.

ఈ ప్రమాదంలో ముగ్గురు గాయపడ్డారు. క్షతగాత్రులను ఆదిలాబాద్ రిమ్స్ దవాఖానకు తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

రాష్ట్రాలు తమ హక్కుల్ని కోల్పోయాయి: తమిళనాడు సీఎం

చెన్నై: బీజేపీ దశాబ్ద పాలనలో రాష్ట్ర ప్రభుత్వాలు తమ హక్కుల్ని కోల్పోయినట్లు తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్(ఓఐ ూబిజీశ్రీతిని) ఆరోపించారు. బీజేపీ పాలన లేని రాష్ట్రాల్లో గవర్నర్లతో నిరంకుశ విధానాన్ని అవలంబిస్తున్నట్లు విమర్శించారు. ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వాలు కాకుండా పాలనపై ఆధిపత్యం చెలాయించడం రాజ్యాంగాన్ని ఉల్లంఘించడమే అని ఆయన అన్నారు. లోక్‌సభ ఎన్నికల తర్వాత ఇండియా కూటమి నేతృత్వంలో కేంద్ర ప్రభుత్వం ఏర్పడుతుందని, అప్పుడు రాష్ట్రాలకు తమ స్వతంత్రతా గౌరవం దక్కుతుందని అన్నారు. గడిచిన పదేళ్లలో ఏన్నో రాష్ట్రాలు తమ హక్కులను కోల్పోయాయని ఆయన ఆరోపించారు. రాష్ట్రాల విద్య, భాష, ఆర్థిక, న్యాయ వ్యవస్థలపై కేంద్రం తన ప్రభావం చూపిస్తోందని స్టాలిన్ తెలిపారు. గవర్నర్ల వల్లే దేశంలో రాజకీయ వ్యవస్థ క్షీణించినట్లు ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.

కేంద్ర ప్రభుత్వ పథకాల ద్వారా అర్హులైన వారు లబ్ధి పొందేలా అవగాహన కల్పించాలి

-మల్లికార్జున్ రెడ్డి లాంటి విద్యావంతులు ఎందరికో ఆదర్శం కావాలి

-భారత ప్రధాని నరేంద్రమోదీ

కరీంనగర్, జనవరి 18:(నేటినిజం ప్రతినిధి) ఉన్నత అభ్యసించినప్పటికీ స్వగ్రామంలో వ్యవసాయం పై మక్కువ చూపే మల్లికార్జున్ రెడ్డి లాంటి వారు యువత కేంద్ర ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధి పొందేలా యువతకు, కళాశాల విద్యార్థులకు అవగాహన కల్పించాలని భారత ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు. గురువారం భారత్ వికసిత్ సంకల్ప్ యాత్ర కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన కార్యక్రమంలో భారత ప్రధాని న్యూఢిల్లీ నుండి వర్చువల్ గా పాల్గొని లబ్ధిదారులతో మాట్లాడారు.

కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ చొప్పదండి పట్టణ కేంద్రంలో ఏర్పాటుచేసిన వికసిత భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమంలో డైరెక్టర్, మినిస్ట్రీ ఆఫ్ హోమ్ అఫైర్స్ యోగేష్ మోహన్ దీక్షిత్, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతిలతో ఎంపీ పాల్గొని జ్యోతి ప్రజ్వలన తో కార్యక్రమాన్ని ప్రారంభించారు అనంతరం కార్యక్రమం వద్ద ఏర్పాటు చేసిన వివిధ శాఖల స్టాళ్లను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా భారత ప్రధాని నరేంద్రమోదీ కార్యక్రమంలో వర్చువల్ గా పాల్గొని తెలంగాణ, రాజస్థాన్ , హర్యానా, మేఘాలయ, మహారాష్ట్ర, రాష్ట్రాలకు చెందిన వారితో మాట్లాడుతూ వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. మొదటగా చొప్పదండి మండలం పెద్ద కుమ్మరిపల్లి గ్రామానికి చెందిన మల్లికార్జున్ రెడ్డి తో ప్రధాన మంత్రి మాట్లాడుతూ, ఉన్నత విద్యను అభ్యసించి కార్పోరేట్ సంస్థలో మంచి ఉద్యోగాన్ని వదులుకొని స్వగ్రామంలో వ్యవసాయం చేస్తున్న మల్లికార్జున్ ఎంతో మందికి ఆదర్శమని ప్రధాని అభివర్ణించారు. అనంతరం ప్రధానమంత్రి యోజన పథకాలు, కిసాన్ క్రెడిట్ కార్డు ల ద్వారా పొందిన లబ్ధిని గురుంచి వివరాలను మరియు మల్లికార్జున్ నిర్వహిస్తున్న ఇంటిగ్రేటెడ్ ఫార్మింగ్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. విశ్వవిద్యాలయాల్లో నిర్వహించే సెమినార్ ల ద్వారా మల్లికార్జున్ లాంటి వారు యువతకు స్వయం అభివృద్ధి పథకాలపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని వెల్లడించారు. వ్యవసాయంలో భర్తకు చేదోడుగా నిలుస్తున్న మల్లికార్జున భార్య లాంటి వారు భారత నారి శక్తులని అభివర్ణించారు. అనంతరం కేంద్ర ప్రభుత్వం ద్వారా కల్పిస్తున్న వలు పథకాలను వివరించారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను అర్హులైన లబ్ధి దారులకు చేర్చడం తో పాటు పథకాలను గురుంచి అవగాహన కల్పించే దిశగా ప్రారంభించిన వికసిత్ భారత్ సంకల్ప యాత్ర అనుకున్న లక్ష్యాలను చేరుకోగలిగిందని, ఈ సంకల్ప యాత్రను ఫిబ్రవరి 2024 లో కూడా కొనసాగించడం జరుగ

పట్టణ గాలి కాలుష్య నివారణలో ఎలక్ట్రిక్ - బస్సులు సత్ఫలితాలు ఇచ్చేనా?!

ఢిల్లీ, ఫరీదాబాదు, బాగుసరాయ్, బహదూర్‌ఘర్, బివాండీ, బికనీరా, నోయిడా లాంటి భారత నగరాలు అత్యంత గాలి కాలుష్య సంక్షోభంలో చిక్కుకొని ప్రజారోగ్యాన్ని హరిస్తున్నాయని డబ్ల్యూహెచ్‌ఓ అధ్యయనాలు హెచ్చరిస్తున్నాయి. భారత మగానగరాలన్నీ గరళ గాలి మబ్బులు కమ్మి నగరవాసుల ఊపిరిని తీయడానికి కాచుకొని ఉన్నాయి. ముఖ్యంగా శీతాకాల సీజన్లో ఏయిర్ క్వాలిటీ, పిఎం2.5 (పార్టికులేట్ మ్యాటర్-2.5) గాఢతలు ప్రమాదకర స్థితులకు చేరడంతో విద్యాలయాలకు కూడా ప్రత్యేక సెలవులు ప్రకటించే దుస్థితులను చూస్తున్నాం. 'లోకల్ క్లైమెట్ ఆక్షన్ సమిట్' పేరుతో కోప్-28 సమావేశాల్లో ప్రత్యేక చర్చలు చేసి నగరాల గాలి కాలుష్యాలను తగ్గించడానికి పలు నిర్ణయాలు తీసుకోవడం చూసాం. ఇదే క్రమంతో వాతావరణ మార్పులకు చెక్ పెట్టే లక్ష్యంతో భారత కేంద్ర ప్రభుత్వం సరి కొత్త 'పిఎం ఈ-బస్ సేవా స్కీమ్' పథరడకాన్ని ప్రవేశపెట్టి దేశంలోని ముఖ్యమైన 100 నగరాల్లో 10,000 విద్యుత్ బస్సులను (ఈ-బస్సులు) ప్రవేశ పెట్టింది. ఇలాంటి అనేక వాతావరణ హిత మార్పులకు తగిన చర్యలతో 2070 నాటికి నెట్ జీర్ ఉద్గార స్థితికి చేరడానికి నెమ్మదిగా, పటిష్టమైన అడుగులు పడడం సంతోషదాయకం.

భారతంలో 87 శాతం రోడ్డు రవాణా:

భారత రవాణా వ్యవస్థలో రోడ్డు రవాణా మాత్రమే 87 శాతం ఆక్రమించింది. పర్యావరణహిత రోడ్డు రవాణాకు సరైన మార్గం విద్యుత్ వాహనాల (ఎలక్ట్రిక్ వెహకిల్స్ లేదా ఈ-వాహనాలు) వినియోగం పెంచడమే అని గుర్తించాలి. రోడ్డు రవాణాలో విద్యుత్ వాహనాల (ద్విచక్ర వాహనాలు, త్రిచక్ర ఆటోలు/ట్రాలీలు, కార్లు, లారీల వంటి సరుకు రవాణా వాహనాలు, ప్రజారవాణా బస్సులు) వాడకంతో గ్రీన్ హౌజ్ వాయువులు కట్టడి చేయబడుతూ, భూతాప ప్రభావం, గాలి కాలుష్య తీవ్రతలు తగ్గుతాయని అర్థం చేసుకోవాలి. దేశంలో పట్టణీకరణ వేగంగా పెరగడంతో పట్టణాలు అసంబద్ధంగా విస్తరించడం, ప్రజా రవాణా వాహనాల ఆదరణ పెరగడం అనివార్యం అవుతున్నది. 2050 నాటికి 66 శాతానికి పైగా ప్రజలు పట్టణాల్లో తిష్ట వేస్తారనే హెచ్చరికలు భవిష్యత్తు నగరాల దుస్థితులను కళ్ల ముందు ఉంచుతున్నాయి.

పట్టణ ప్రజా రవాణాకు ఎలక్ట్రిక్ బస్సులు:

పట్టణ ప్రజా రవాణాలో బస్సుల భాగస్వామ్యం ప్రధానమైంది. ప్రస్తుతం ప్రతి రోజు 42,000 బస్సులు 35 మిలియన్ల ప్రయాణికులను (బస్సుకు 840 మంది ప్రయాణీకుల చొప్పున) రవాణా చేస్తున్నాయి. ప్రజా రవాణాలో బస్సుల పాత్ర 80 శాతం వరకు ఉంటున్నది. దీని దృష్టిలో పెట్టుకొని నేడు పర్యావరణ హిత ఈ-బస్సులను (ఎలక్ట్రిక్ బస్సులు) పట్టణ రోడ్లపై ప్రవేశ పెట్టే ఉద్దేశంతో 'పిఎం ఈ-బస్ సేవా స్కీమ్' ప్రవేశ పెడుతూ రూ: 20,000 కోట్లను కేటాయించడం జరిగింది. ఈ స్కీమ్‌కు మొత్తంగా రూ: 57,613 కోట్లు అవసరం అవుతాయని, దశల వారీగా నిధులను విడుదల చేయడానికి రాష్ట్ర ప్రభుత్వాలు కూడా నిర్ణయించడం ముదావహం. ఈ - బస్సులను వాడడంతో ప్రత్యక్షంగా 50,000ల మందికి ఉద్యోగాలు దొరుకుతున్నాయి. ప్రస్తుతం భారత పట్టణాల్లో రోజుకు సగటున 42,260 బస్సులు తిరుగుతూ లక్ష మందిని తమ తమ గమ్య స్థానాలకు చేర్చుతున్నాయి. నిర్ధారిత ప్రమాణాల ప్రకారం పట్టణ ప్రజా రవాణా డిమాండ్‌ను బట్టి 93,480 బస్సులు అవసరం అవుతాయని తేల్చారు. నేడు ప్రవేశ పెట్టబడిన 10,000 ఈ - బస్సులతో రానున్న దశాబ్దకాలంలో 16.5 మిలియన్ టన్నుల కార్బన్‌డైఆక్సైడ్ ఉద్గారాలు తగ్గుతాయనే అంచనాలు భవిష్యత్తు తరాలకు ఉపశమనంగా ఉంటాయని ఆశిస్తున్నారు.

ఈ - బస్సులతో సంబంధాలున్న మాన్యుఫాక్చరర్స్, ట్రాన్స్‌పోర్ట్ ఆపరేటర్స్, పెట్టుబడి పెట్టే సంస్థలు, ఇన్నొవేటర్స్, రీసెర్చర్స్ వర్గాలకు తగిన ప్రోత్సాహకాలులేదా సబ్సిడీలు ఇవ్వడానికి కూడా ప్రభుత్వాలు వెనకడుగు వేయరాదు. ప్రపంచ డీకార్బనైజేషన్ విధానంలో 1.4 బిలియన్ల జనాభా కలిగిన భారత్ ఒక ఆదర్శ దేశంగా ప్రపంచ ప్రజారవాణా వ్యవస్థలకు దారినదీపం కావాలని కోరుకుందాం. మన మహానగరాలను ఈ - వాహనాల ఉద్యమంతో నగర ప్రజలకు పరిశుద్ధ గాలిని అందించే నందన వనాలుగా మార్చుదాం.

- డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి,
99497 00037

ప్రైవేట్ రంగం సహకారంతో నేషనల్ పెస్ట్ సర్వైలెన్స్ సిస్టమ్‌ను కూడా అభివృద్ధి చేస్తోన్న మంత్రిత్వ శాఖ

న్యూఢిల్లీ, జనవరి 18:భారత ప్రభుత్వం వ్యవసాయం మరియు రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ రైతుల ప్రయోజనం కోసం మరియు ఉత్పాదకతను పెంచడం కోసం అత్యాధునిక కృత్రిమ మేధస్సు (ఏఐ) సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగిస్తోంది. ఏఐ ఏకీకరణలో మార్గదర్శక శక్తిగా భారతదేశంలో రైతులు ఎదుర్కొంటున్న సవాళ్లను పరిష్కరించడానికి అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకోవడానికి మంత్రిత్వ శాఖ ఒక ఉదాహరణగా నిలుస్తోంది. ఇది భారత ప్రభుత్వ ఎలక్ట్రానిక్స్ ఉ ఐటీ మంత్రిత్వ శాఖ రూపొందించిన ఇండియా డిజిటల్ ఎకోసిస్టమ్ ఆర్కిటెక్చర్ (ఇండియా) 2.0 నెట్‌వర్క్ విధానాన్ని విజయవంతం చేస్తోంది.

ఈ ప్రయాణంలో ఒక ముఖ్యమైన మైలురాయి 'కిసాన్ ఇ-మిత్ర' అభివృద్ధి, ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి పథకం గురించి రైతుల సందేహాలను పరిష్కరించే ఏఐ-ఆధారిత చాట్‌బాట్. హిందీ, తమిళం, ఒడియా, బంగ్లా మరియు ఇంగ్లీషు భాషల్లో అందుబాటులో ఉన్న ఈ సమగ్ర పరిష్కారం ఇతర ప్రభుత్వ కార్యక్రమాలకు మద్దతుగా అభివృద్ధి చెందుతోంది మరియు 2 నెలల్లోనే 21 లక్షల కంటే ఎక్కువ మంది రైతులు దీనిని ఉపయోగించారు.

దీంతోపాటు మంత్రిత్వ శాఖ ప్రైవేట్ రంగం సహకారంతో నేషనల్ పెస్ట్ సర్వైలెన్స్ సిస్టమ్‌ను అభివృద్ధి చేస్తోంది. ఏఐ మరియు మెషిన్ లెర్నింగ్ (ఎంఎల్) నమూనాలు పంట సమస్యలను గుర్తించి, సత్వర చర్య కోసం రైతులకు సకాలంలో సమాచారాన్ని అందిస్తాయి. ఈ కార్యక్రమం ఆరోగ్యకరమైన పంటలు పండుతాయని, దిగుబడిని పెంచడంతోపాటు రైతుల జీవనోపాధి మెరుగుపడుతుందని భావిస్తున్నారు.

17 జనవరి 2024న డిజిటల్ ఇండియా కార్పొరేషన్ ఆధ్వర్యంలోని ఇండియాఏఐ, నేషనల్ ఫార్మర్స్ వెల్ఫేర్ ప్రోగ్రామ్ ఇంప్లిమెంటేషన్ సొసైటీ మరియు వాధ్వాని ఫౌండేషన్ మధ్య త్రైపాక్షిక అవగాహన ఒప్పందం (ఎంఓయూ) సంతకం చేయబడింది. కార్యక్రమంలో శ్రీ మనోజ్ అహుజా, సెక్రటరీ, డాక్టర్ పి.కె.మెహెర్దా, అదనపు కార్యదర్శి, శ్రీమతి రుచికా గుప్తా, సలహాదారు (డిజిటల్), శ్రీ శామ్యూల్ ప్రవీణ్ కుమార్, జాయింట్ సెక్రటరీ (ఎక్స్‌టెం.), శ్రీ ముక్తానంద్ అగర్వాల్, డైరెక్టర్ (డిజిటల్), వ్యవసాయం మరియు రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ మరియు ఎలక్ట్రానిక్స్ అండ్ ఐటీ మంత్రిత్వ శాఖ నుండి ఇతర సీనియర్ అధికారులు మరియు వాధ్వాని ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ పాలసీ సిఈఓ శ్రీ ప్రకాష్ కుమార్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

శ్రీ మనోజ్ అహుజా సలహాలు, ఫీడ్‌బ్యాక్ సేకరణ, పంట పర్యవేక్షణ, దిగుబడి అంచనా, చీడపీడల నియంత్రణ మరియు వనరుల ఆప్టిమైజేషన్‌లో సామర్థ్యాలను వివరిస్తూ ఏఐ పాత్రను నొక్కిచెప్పారు. శ్రీ ప్రకాష్ కుమార్ మంత్రిత్వ శాఖతో ఒక సంచలనాత్మక ప్రయాణాన్ని ప్రారంభించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. మరింత సంపన్నమైన మరియు ఆహార-సురక్షిత భవిష్యత్తు కోసం ఆవిష్కరణ మరియు విజ్ఞాన అంశాలను వివరించారు.

ఈ అవగాహన ఒప్పందం ప్రకారం వాధ్వాని ఫౌండేషన్ ఏఐ వ్యూహాన్ని రూపొందించడంలో మరియు అమలు చేయడంలో కీలకమైన మద్దతును అందిస్తుంది. ఏఐ ఆధారిత డిజిటల్ వ్యవసాయ పరివర్తనలో భారతదేశాన్ని గ్లోబల్ లీడర్‌గా స్థాపించడంలో మంత్రిత్వ శాఖకు సహాయం చేయడానికి ఫౌండేషన్ కట్టుబడి ఉంది. ఏఐ కోసం ఎంఇఐటివై జాతీయ ప్రణాళికకు అనుగుణంగా ఉంటుంది. ఈ సహకారం భారతదేశ వ్యవసాయ రంగంలో ఒక కీలక ఘట్టాన్ని సూచిస్తుంది,.మంత్రిత్వ శాఖలో ఏఐ సెల్‌ను రూపొందించడం ద్వారా డిజిటల్ వ్యవసాయాన్ని మార్చడంలో ఏఐ ఉపయోగాన్ని మంత్రిత్వ శాఖ సంస్థాగతీకరించింది.

వనరులశాఖ ఏడీపై హత్యాయత్నం.. భార్యే చేయించిందన్న బాధితుడు

అమరావతి, జనవరి 18: బుధవారం రాత్రి జల వనరులశాఖ ఏడీ రాజశేఖర్ రెడ్డిపై హత్యాయత్నం జరిగింది. అయితే బాధితుడు రాజశేఖర్ మాత్రం తనపై దాడికి తన భార్యే కారణమని, ఆమె కొంత మందితో కలిసి తనను అంతమొందించాలని ఈ హత్యాయత్నానికి ప్రయత్నించారని ఆరోపించాడు.

అయితే పోలీసుల కథనం మేరకు.. శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తి జిల్లా కేంద్రంలో బుధవారం రాత్రి 11గంటల సమయంలో జల వనరుల శాఖ ఏడీ రాజశేఖర్ రెడ్డిపై హత్యాయత్నం జరిగినట్లు పుట్టపర్తి పోలీసులు తెలిపారు. పుట్టపర్తి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి సమీపంలో రాజశేఖర్ రెడ్డి నివాసం ఉంటున్నారు. గుర్తు తెలియని వ్యక్తులు ఇంట్లోకి చొరబడి మారుణాయుధాలతో దాడికి పాల్పడి, హత్యాయత్నం చేశారన్నారు. ఇవాళ ఉదయం సంఘటన స్థలానికి పుట్టపర్తి సిఐ కొండారెడ్డి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. అయితే బాధితుని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని, బాధితున్ని వైద్యం నిమిత్తం ఆస్పత్రిలో చేర్చి, దర్యాప్తు చేపట్టినట్లు సీఐ తెలిపారు.

కాంగ్రెస్ 420 హామీలను ఎప్పటికప్పుడు ప్రజలకు గుర్తు చేయాలి

-పార్టీ శ్రేణులకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ పిలుపు

హైదరాబాద్ జనవరి 18 (ఎక్స్ ప్రెస్ న్యూస్):కాంగ్రెస్ 420 హామీలను ఎప్పటికప్పుడు ప్రజలకు గుర్తు చేయాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ పార్టీ మహబూబ్‌నగర్ లోక్‌సభ నియోజకవర్గ సన్నాహక సమావేశం జరిగింది. సభకు మాజీ మంత్రులు నిరంజన్‌రెడ్డి, వీ శ్రీనివాస్‌గౌడ్, లక్ష్మారెడ్డి, కడియం శ్రీహరి, మాజీ స్పీకర్‌లు పోచారం శ్రీనివాస్‌రెడ్డి, మధుసూదనాచారి, ఎంపీ మన్నె శ్రీనివాస్‌రెడ్డి, పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మాజీ ఎమ్మెల్యేలు, జెడ్పీ చైర్మన్లు, మాజీ చైర్మన్లు, మున్సిపల్ చైర్మన్లు, మాజీ మున్సిపల్ చైర్మన్లు, వివిధ కార్పొరేషన్ల మాజీ చైర్మన్లు, నియోజకవర్గాల ఇన్‌చార్జీలు, పార్టీ జిల్లా శాఖల అధ్యక్షులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. కాంగ్రెస్, బీజేపీ కుమ్మక్కు రాజకీయాలను ప్రజలకు వివరించాలని సూచించారు. మొన్నటి వరకు ప్రధాని, అదానీ ఒకటే అని రేవంత్‌రెడ్డి మాట్లాడారని, ఇవాళ దావోస్ సాక్షిగా అదానీతో అలయ్ బలయ్ చేసుకున్నారన్నారు. బీజేపీ ఆదేశాల మేరకు అదానీతో రేవంత్‌రెడ్డి కలిసి పని చేస్తున్నారని ఆరోపించారు. ఆరు నెలల్లో కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలు తిరగబడతారని, కాంగ్రెస్ 420 హామీలను ప్రజలకు ఎప్పుడూ గుర్తు చేయాలన్నారు. రూ.2లక్షల రుణమాఫీ ఒకే విడతలో చేస్తామని రేవంత్‌రెడ్డి అన్నారని.. ఇప్పుడు రుణమాఫీ దశలవారీగా చేస్తామని వ్యవసాయ మంత్రి అంటున్నారని గుర్తు చేశారు. ఎరువుల కోసం రైతులు లైన్‌లో నిలబడే పరిస్థితులు మళ్లీ వచ్చాయన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అప్పులు కాదు.. ఆస్తులు సృష్టించిందన్నారు. బంగారు పళ్లెంలో పెట్టి తెలంగాణను కాంగ్రెస్‌కు అప్పగించామన్నారు.

ఉత్పత్తి లింక్డ్ ప్రోత్సాహక పథకాల్లో నవంబర్ 2023 వరకు రూ. 1.03 లక్షల కోట్ల పెట్టుబడులు

న్యూఢిల్లీ, జనవరి 18:ఉత్పత్తి లింక్డ్ ఇన్సెంటివ్ (పిఎల్ఐ) పథకాలు నవంబర్ 2023 వరకు రూ.1.03 లక్షల కోట్ల పెట్టుబడి, ఉత్పత్తి/అమ్మకాలు రూ. 8.61 లక్షల కోట్లు మరియు ఉపాధి కల్పన (ప్రత్యక్ష ఉ పరోక్ష) 6.78 లక్షలకు పైగా ఉంది. పిఎల్ఐ పథకాలు ఎగుమతులు రూ. 3.20 లక్షల కోట్లుగా ఉంది.

వీటిలో భారీ-స్థాయి ఎలక్ట్రానిక్స్ తయారీ, ఫార్మాస్యూటికల్స్, ఫుడ్ ప్రాసెసింగ్ మరియు టెలికాం ఉ నెట్‌వర్కింగ్ ఉత్పత్తులు వంటి రంగాల నుండి గణనీ యమైన సహకారం అందించబడింది.

ప్రస్తుతం 14 రంగాలలో 746 దరఖాస్తులు ఆమోదం పొందాయి. వీటి పెట్టుబడుల విలువ రూ. 3 లక్షల కోట్లు. ఇందులో బల్క్ డ్రగ్స్, మెడికల్ డివైజెస్, ఫార్మా, టెలికాం, వైట్ గూడ్స్, ఫుడ్ ప్రాసెసింగ్, టెక్స్‌టైల్స్ ఉ డ్రోన్స్ వంటి రంగాలలో పిఎల్ఐ లబ్ధిదారులలో 176 ఎంఎస్ఎంఈలు ఉన్నాయి. అనేక ఎంఎస్ఎంఈలు పెద్ద కార్పొరేట్‌లకు పెట్టుబడి భాగస్వాములు/ కాంట్రాక్ట్ తయారీదారులుగా పనిచేస్తున్నాయి.

ప్రోత్సాహక మొత్తం సుమారు 8 రంగాలకు పిఎల్ఐ పథకాల కింద రూ.4,415 కోట్లు పంపిణీ చేయబడ్డాయి. పెద్ద-స్థాయి ఎలక్ట్రానిక్స్ తయారీ (ఎల్ఎస్ఈఎం), ఐటీ హార్డ్‌వేర్, బల్క్ డ్రగ్స్, మెడికల్ డివైసెస్, ఫార్మాస్యూటికల్స్, టెలికాం ఉ నెట్‌వర్కింగ్ ఉత్పత్తులు, ఫుడ్ ప్రాసెసింగ్ మరియు డ్రోన్స్ ఉ డ్రోన్ కాంపోనెంట్స్ వంటివి ఇందులో ఉన్నాయి.

బ్యాటరీ, ఛార్జర్‌లు, పిసిబిఏ, పిసిబి, కెమెరా మాడ్యూల్స్, పాసివ్ కాంపోనెంట్ , పలు రకాల ఎలక్ట్రానిక్ భాగాల తయారీ దేశంలో స్థానికీకరించబడింది. కాంపోనెంట్ ఎకోసిస్టమ్ గ్రీన్ షూట్స్‌లో టాటా వంటి పెద్ద కంపెనీలు కాంపోనెంట్ తయారీలోకి ప్రవేశించాయి. పిఎల్ఐ లబ్దిదారులు మార్కెట్ వాటాలో ది 20% మాత్రమే ఉన్నారు.

అయితే 2022-23 ఆర్థిక సంవత్సరంలో ది 82% మొబైల్ ఫోన్‌ల ఎగుమతులకు సహకరించారు. 2020-21 ఆర్థికసంవత్సరంలో మొబైల్ ఫోన్‌ల ఉత్పత్తి 125% కంటే ఎక్కువ పెరిగింది మరియు మొబైల్ ఫోన్‌ల ఎగుమతి ది4 రెట్లు పెరిగింది. ఎల్ఎస్ఈఎం కోసం పిఎల్ఐ పథకం ప్రారంభించినప్పటి నుండి విదేశీ ప్రత్యక్ష పెట్టుబడి (ఎఫ్‌డిఐ) ది254% పెరిగింది.

పిఎల్ఐ పథకం కారణంగా ఫార్మా రంగంలో ముడిసరుకు దిగుమతులు గణనీయంగా తగ్గింది. పెన్సిలిన్-జితో సహా భారతదేశంలో ప్రత్యేకమైన ఇంటర్మీడియట్ మెటీరియల్స్ మరియు బల్క్ డ్రగ్స్ తయారు చేయబడుతున్నాయి. సిటి స్కాన్, లీనియర్ యాక్సిలరేటర్ (ఎన్ఐఎన్ఏసి), రొటేషనల్ కోబాల్ట్ మెషిన్, సి-ఆర్మ్, ఎంఆర్ఐ, క్యాథ్ ల్యాబ్, అల్ట్రాసోనోగ్రఫీ, డయాలసిస్ మెషిన్, హార్ట్ వాల్వ్‌లు, స్టెంట్‌లు మొదలైన 39 వైద్య పరికరాల ఉత్పత్తి ప్రారంభమైంది.

టెలికాం రంగంలో 60% దిగుమతి ప్రత్యామ్నాయం సాధించబడింది మరియు 2023-24 ఆర్థిక సంవత్సరంలో పిఎల్ఐ లబ్దిదారుల కంపెనీల టెలికాం ఉ నెట్‌వర్కింగ్ ఉత్పత్తుల అమ్మకాలు బేస్ ఇయర్ (2019-20)తో పోలిస్తే 370% పెరిగాయి. 90.74% సిఏజిఆర్‌తో డ్రోన్ పరిశ్రమలో పెట్టుబడిపై గణనీయమైన ప్రభావం కనిపించింది.

ఫుడ్ ప్రాసెసింగ్‌లో పిఎల్ఐ పథకం కింద భారతదేశం నుండి ముడి పదార్థాల సోర్సింగ్ గణనీయమైన పెరుగుదలను సాధించింది. ఇది భారతీయ రైతులు మరియు ఎంఎస్ఎంఈల ఆదాయాన్ని వృద్ధి చేసింది. ఆర్గానిక్ ఉత్పత్తుల అమ్మకాలు పెరిగాయి మరియు విదేశాల్లో బ్రాండింగ్ ఉ మార్కెటింగ్ ద్వారా అంతర్జాతీయ మార్కెట్‌లో భారతీయ బ్రాండ్ దృశ్యమానత మెరుగుపడింది.

ఈ పథకం మిల్లెట్ సేకరణను 668 ఎంటి (20-21 ఆర్థికసంవత్సరం) నుండి 3,703 ఎంటీ (22-23ఆర్థిక సంవంత్సరం)కి పెంచడానికి దారితీసింది.

'ఆత్మనిర్భర్'గా మారాలనే భారతదేశ దృష్టిని దృష్టిలో ఉంచుకుని, 14 కీలక రంగాలకు పిఎల్ఐ పథకాలు శిరూ. ప్రోత్సాహక వ్యయంతో. 1.97 లక్షల కోట్లు (యూఎస్‌వి26 బిలియన్లకు పైగా)రి భారతదేశ తయారీ సామర్థ్యాలు మరియు ఎగుమతులను మెరుగుపరచడానికి అమలులో ఉన్నాయి.

ఈ కీలకమైన నిర్దిష్ట రంగాలలో పిఎల్ఐ పథకం భారతీయ తయారీదారులను ప్రపంచవ్యాప్త పోటీకి సిద్ధం చేయడానికి, ప్రధాన యోగ్యత మరియు అత్యాధునిక సాంకేతికత రంగాలలో పెట్టుబడులను ఆకర్షించడంతో పాటు సమర్థతలను నిర్ధారించడం; స్థాయి ఆర్థిక వ్యవస్థలను సృష్టించడం; ఎగుమతులను మెరుగుపరచడం మరియు ప్రపంచ విలువ గొలుసులో భారతదేశాన్ని అంతర్భాగంగా మార్చడానికి ఉపయోగపడుతోంది.

పిఎల్ఐ పథకాలు భారతదేశ ఎగుమతుల్లో సాంప్రదాయ వస్తువుల నుండి ఎలక్ట్రానిక్స్ ఉ టెలికమ్యూనికేషన్ వస్తువులు, ప్రాసెస్ చేయబడిన ఆహార ఉత్పత్తులు మొదలైన అధిక విలువ-ఆధారిత ఉత్పత్తులకు మార్చాయి.

బి.ఆర్. అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ మరో నూతనాధ్యాయనం.. మంత్రి ధర్మాన

శ్రీకాకుళం, జనవరి 18:: రాష్ట్రంలో బి.ఆర్. అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ ?ముఖ్యమంత్రి వై ఎస్ జగనమోహన్ రెడ్డి దార్శనికతతో, దేశ చరిత్రలో ఆంధ్ర రాష్ట్రం మరో నూతనాధ్యాయాన్ని లిఖించిందని రాష్ట్ర రెవిన్యూ మంత్రివ ధర్మాన ప్రసాద రావు అన్నారు. గురువారం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఆయన నివాళులార్పించారు.

అనంతరం ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ విగ్రహం ప్రపంచంలోనే అతి పొడవైనటువంటి స్టీల్, ఇతడి లోహాలతో తయారుచేయడం జరిగిందన్నారు. ఈ విషయాన్ని ఐదు సంవత్సరాల క్రితం రాష్ట్ర ముఖ్య మంత్రి తన పాదయాత్రలో రాష్ట్ర ప్రజలకు మాట ఇవ్వడం జరిగిందని, ఆ మాట మేరకు విజయవాడ నది ఒడ్డున ఈ విగ్రహాన్ని ఏర్పాటుచేసి ఆవిష్కరించే కార్యక్రమం శుక్రవారం జరుగుతుందన్నారు. ఈ విగ్రహం భౌతికంగా కనిపించేటటువంటిది కాదని, దేశ ప్రజలందరి హృదయాల్లో చిరస్థాయిగా ఉండాలనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. భారతదేశాన్ని సరైన మార్గంలో నడిపించడానికి విధానాలను, చట్టాన్ని, రాజ్యాంగాన్ని తయారు చేసినటువంటి మహోన్నతమైన వ్యక్తి అని కొనియాడారు.

ఆ కాలంలో సమాజాన్ని ముందుకు నడిపించడానికి రామాయణాన్ని, భారతాన్ని ప్రామాణికంగా తీసుకునే వారు.. కానీ ఆధునిక భారతదేశాన్ని నడిపించడానికి అంబేద్కర్ రాజ్యాంగాన్ని ప్రామాణికంగా తీసుకుంటున్నామని తెలిపారు. 75 సంవత్సరాలు పూర్తయినా చెక్కుచెదరని భారత రాజ్యాంగాన్ని అధ్యయనం చేసి సమాజాన్ని స్థితిని కనుక్కొని అవసరమైనటువంటి వెసులు బాట్లను కల్పించి రాజ్యాంగాన్ని రచించినటువంటి మహోన్నతమైన వ్యక్తి అని కొనియాడారు . శుక్రవారం విజయవాడ జరగబోయే ఈ కార్యక్రమంలో అన్ని వర్గాల ప్రజలు హాజరై, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.

అక్కా చెల్లెమ్మలు హ్యాపీ.. వారికి సొంత ఆస్తి సమకూర్చాం-జగన్

అమరావతి, జనవరి 18:దేశంలో ఎక్కడా, ఎప్పుడు చూడని విధంగా.. ఏపీలో అక్కా చెల్లెమ్మలకు సొంత ఆస్తిని తమ ప్రభుత్వం సమకూర్చిందని ఒక అన్నగా.. తమ్ముడిగా ఎంతో గర్విస్తున్నానని ఏపీ సీఎం జగన్ అన్నారు. ఏపీలో పావలా వడ్డీపై ఇళ్ల నిర్మాణానికి రుణ సాయం పొందిన మహిళల ఖాతాలో వడ్డీ రీఎంబర్స్ మెంట్ నగదును

విడుదల చేశారు. ఈమేరకు గురువారం తాడేపల్లిలోని క్యాంప్ కార్యాలయంనుంచి బటన్ నొక్కి బ్యాంక్ ఖాతాల్లో జమ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో 12.77 లక్షల మంది అక్కచెల్లెమ్మలకు పావలావడ్డీ రుణాలు ఇప్పించామని, ఈదఫాలో 4.07 లక్షల మందికి వడ్డీ రీయింబర్స్ కిందరూ.46.9 కోట్లు విడుదల చేశామని సీఎం జగన్ వివరించారు. ప్రతిప్రతి ఆరు నెలలకు ఒకసారి ఈకార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు..

గతంలో సుమారు 5.43 లక్షల మంది అక్క చెల్లెమ్మలకు రూ.54 కోట్ల పైబడి ఇచ్చామని, పావలా వడ్డీకేరూ. 35 వేల వేరకు రుణాలను ఇస్తున్నామని వివరించారు. దేశ చరిత్రలో ఎప్పుడూ జరగని విధంగా 31,19,000 ఇళ్ల స్థలాలు అక్క చెల్లెమ్మలకు ఇచ్చామని, అందులో ఇప్పటికే 22లక్షలకు పైగా ఇళ్ల నిర్మాణం జరుగుతోందన్నారు. ఒక్కొక్క ఇంటికి రూ. 2.7 లక్షలు ఖర్చు అవుతుందని, మౌలిక సదుపాయాలకు మరో రూ.1 లక్ష ఖర్చు అవుతోందన్నారు. ఇళ్ల నిర్మాణంకోసం, ఇసుక, ఇనుము, సిమ్మెంటు, ఇతర మెటీరియల్‌ను ఉచితంగా ఇస్తున్నామని సీఎం వివరించారు. .ఇంటి నిర్మాణ సామగ్రిపై కనీసంగా రూ.40వేలు సమకూరేలా మంచి జరిగేలా చూస్తున్నామని విశదీకరించారు. . ఒక్కో ఇంటి స్థలం విలువ జిల్లాను బట్టిప్రాంతాన్ని బట్టి రూ.2.5 లక్షల నుంచి రూ. 15 లక్షలవరకూ ఉంటుందని, అన్ని కలిపితే.. దాదాపు ప్రతి అక్కచెల్లెమ్మకు రూ.5 లక్షల నుంచి రూ.-20 లక్షల వరకూ ఒక ఆస్తినిఅక్కచెల్లెమ్మలకు ఇవ్వగలిగామన్నారు. ఈ అవకాశాన్ని తనకు దేవుడు ఇచ్చినందుకు చాలా సంతోషంగా ఉందని, ఈ మంచి కార్యక్రమాన్ని మరింత ముందుకు తీసుకెళ్తాం" అని జగన్ తెలిపారు.

22న ప్రతి ఇంట్లో రామ జ్యోతులు వెలిగించాలి.. ఎంపీ ధర్మపురి

నిజామాబాద్, జనవరి 18: అయోధ్య రామ మందిర పున ప్రతిష్టాపన కార్యక్రమంలో భాగంగా ఈనెల 22న ప్రతి ఇంట్లో రామ జ్యోతులు వెలిగించి హిందూ ధర్మ ఐక్యతను ప్రపంచ దేశాలకు చాటి చెప్పేలా అయోధ్య పండుగను వైభవంగా జరుపు కోవాలని ఎంపీ ధర్మపురి అరవింద్, అర్బన్ ఎమ్మెల్యే ధనపాల్ సూర్యనారాయణ పిలుపునిచ్చారు.

అయోధ్యలో జరిగే భవ్యమైన రామమందిరం పునః ప్రతిష్టాపన కార్యక్రమాన్ని పురస్కరించుకొని ఆలయాల శుద్ధీకరణ కార్యక్రమంలో భాగంగా గురువారం ఇందూర్ పట్టణంలో దశాబ్దాల చరిత గల ఖిల్లా రామాలయాన్ని శుద్ధి చేసారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్, అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్య నారాయణలు హాజరై ఖిల్లా ఆలయాన్ని అందరితో కలిసి శుభ్రం చేశారు.

ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు బస్వ లక్ష్మి నరసయ్య, నాయకులు నాగోళ్ళ లక్ష్మీనారాయణ, పోతంకర్ లక్ష్మీనారాయణ, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గోపిడి ప్రవంతి రెడ్డి, మహిళ మోర్చా అధ్యక్షురాలు ప్రవళిక, స్థానిక కార్పొరేటర్ ఇల్లెందుల మమత -ప్రభాకర్, ఆలయ కమిటీ అధ్యక్షులు కొండ వీర్ శేఖర్ కార్పొరేటర్లు, మండల అధ్యక్షులు, కార్యకర్తలు, ఆలయ కమిటీ సభ్యులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పోస్టుకార్డు కథల పోటీ

సాహితీకిరణం గౌరవ సంపాదకులు గుదిబండి వెంకటరెడ్డి 83వ జన్మదినం సందర్భంగా సాహితీకిరణం ఆధ్వర్యంలో పోస్టుకార్డ్ కథలపోటీ నిర్వహిస్తున్నారు. కనుక ఏ ప్రాంతంలో ఉన్న తెలుగు రచయితలైనా సరే, అందరూ ఈ క

జనవరి 19న మహారాష్ట్ర.. కర్ణాటక.. తమిళనాడులలో ప్రధాని పర్యటన

న్యూఢిల్లీ, జనవరి 18: ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ జనవరి 19వ తేదీన మహారాష్ట్ర, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల్లో పర్యటిస్తారు. ఆ రోజున ఉదయం 10:45 గంటల ప్రాంతంలో ఆయన మహారాష్ట్రలోని షోలాపూర్‌లో పలు అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించ డంతోపాటు శంకుస్థాపన చేస్తారు. మధ్యాహ్నం 2:45 గంటలకు కర్ణాటకలోని బెంగళూరు నగరంలో 'బోయింగ్ ఇండియా ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ సెంటర్'ను, 'బోయింగ్ సుకన్య ప్రోగ్రామ్'ను ప్రధాని ప్రారంభిస్తారు. ఆ తర్వాత సాయంత్రం 6:00 గంటలకు తమిళనాడులోని చెన్నై నగరంలో 'ఖేలో ఇండియా-2023' యువజన క్రీడల ప్రారంభ కార్యక్రమంలో ప్రధాని పాల్గొంటారు.

షోలాపూర్‌లో ప్రధానమంత్రి

మహారాష్ట్రలోని షోలాపూర్‌లో నిర్వహించే బహిరంగ సభలో దాదాపు రూ.2,000 కోట్ల విలువైన 8 అమృత్ (అటల్ మిషన్ ఫర్ రిజువెనేషన్ అండ్ అర్బన్ ట్రాన్స్ ఫర్మేషన్) ప్రాజెక్టులకు ప్రధానమంత్రి శంకుస్థాపన చేస్తారు. దీంతోపాటు రాష్ట్రంలో 'పిఎంవైఎ-పట్టణ' పథకం కింద నిర్మించిన 90,000కుపైగా పక్కా ఇళ్లను జాతికి అంకితం చేస్తారు. అలాగే షోలాపూర్‌లోని రాయ్‌నగర్ హౌసింగ్ సొసైటీకి చెందిన 15,000 ఇళ్లను కూడా ఆయన లబ్ధిదారులకు ప్రదానం చేస్తారు. వీరిలో చేనేత కార్మికులు, విక్రేతలు, పవర్ లూమ్ కార్మికులు, చెత్త సేకరణదారులు, బీడీ కార్మికులు, డ్రైవర్లు తదితరులున్నారు. ఇదే కార్యక్రమంలో భాగంగా రాష్ట్రంలోని 10,000 మంది 'పిఎం-స్వానిధి' పథకం లబ్ధిదారులకు తొలి, మలి విడత రుణ పంపిణీని ప్రారంభిస్తారు.

బెంగళూరులో ప్రధానమంత్రి

బెంగుళూరులో కొత్త అత్యాధునిక 'బోయింగ్ ఇండియా ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ సెంటర్' (బిఐఇటిసి) ప్రాంగణాన్ని ప్రధానమంత్రి ప్రారంభిస్తారు. దీన్ని 43 ఎకరాల విస్తీర్ణంలో రూ.1,600 కోట్ల వ్యయంతో నిర్మించగా, అమెరికా వెలుపల బోయింగ్ సంస్థ తొలిసారిగా ఇంత భారీ పెట్టుబడి పెట్టడం విశేషం. దీనిద్వారా భారతదేశంలోని అంకుర, ప్రభుత్వ-ప్రైవేటు పరిశ్రమల పర్యావరణ వ్యవస్థతో శక్తిమంతమైన భాగస్వామ్యానికి బోయింగ్ సంస్థ శక్తిమంతమైన మూలస్తంభం కాగలదు. అంతేకాకుండా ప్రపంచ గగనతల-రక్షణ పరిశ్రమకు భవిష్యత్తరం ఉత్పత్తులు-సేవల రూపకల్పనలోనూ తోడ్పడుతుంది.

ఈ కార్యక్రమంలో భాగంగా ప్రధానమంత్రి 'బోయింగ్ సుకన్య ప్రోగ్రామ్'ను కూడా ప్రారంభిస్తారు. నానాటికీ విస్తరిస్తున్న భారత విమానయాన రంగంలో మరింత పెద్ద సంఖ్యలో యువతుల ప్రవేశానికి తోడ్పడటం ఈ పథకం లక్ష్యం. దీనిద్వారా 'స్టెమ్' (సైన్స్, టెక్నాలజీ, ఇంజనీరింగ్, మ్యాథ్స్) రంగాల్లో దేశవ్యాప్తంగాగల యువతులు, మహిళలు సంక్లిష్ట నైపుణ్యం సముపార్జించే అవకాశం లభిస్తుంది. అలాగే విమానయాన రంగంలో ఉద్యోగాలకు తగిన శిక్షణ కూడా వారికి లభిస్తుంది. ఈ కార్యక్రమం కింద యువతులలో 'స్టెమ్' ఆధారిత భవిష్యత్తుపై ఆసక్తి పెంపు దిశగా 150 ప్రణాళికాబద్ధ ప్రదేశాల్లో 'స్టెమ్' ప్రయోగశాలలు ఏర్పాటవుతాయి. ఇదే కార్యక్రమం కింద పైలట్లుగా శిక్షణ పొందేవారికి ఉపకార వేతనం కూడా లభిస్తుంది.

ఖేలో ఇండియా యువజన క్రీడలు-2023లో ప్రధానమంత్రి

అట్టడుగు స్థాయిలో క్రీడాభివృద్ధి తోపాటు వర్ధమాన క్రీడా ప్రతిభను ప్రోత్సహించడంపై ప్రధానికిగల తిరుగులేని నిబద్ధత 'ఖేలో ఇండియా యువజన క్రీడల' నిర్వహణకు బాటలు పరచింది. ఈ మేరకు చెన్నైలోని జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో 6వ 'ఖేలో ఇండియా యువజన క్రీడలు-2023' ప్రారంభోత్సవ కార్యక్రమంలో ప్రధానమంత్రి ముఖ్య అతిథిగా పాల్గొంటారు. కాగా, దక్షిణ భారతంలో తొలిసారిగా నిర్వహిస్తున్న ఈ క్రీడా ఉత్సవం తమిళనాడులోని చెన్నై, మదురై, తిరుచ్చి, కోయంబత్తూర్ నగరాల్లో 2024 జనవరి 19 నుంచి 31 వరకు సాగుతుంది.

ఈ క్రీడలకు 'వీర మంగై'ని చిహ్నంగా ఎంపిక చేశారు. బ్రిటిష్ వలస పాలనపై పోరాడిన భారతీయ 'రాణి వేలు నాచియార్'ను ప్రజలు 'వీర మంగై'గా ప్రేమాభిమానాలతో పిలుచుకునేవారు. ఆమె పేరిట ఎంపిక చేసిన ఈ చిహ్నం భారత మహిళల పరాక్రమం, స్ఫూర్తికి సంకేతం. భారతనారి శక్తిసామర్థ్యాలను ఇది చాటిచెబుతుంది. ఇక ఆటల సంబంధిత లోగోలో కవి తిరువళువర్ చిత్రం ఉంటుంది.

ఈ ఖేలో ఇండియా యువజన క్రీడల్లో దేశం నలుమూలల నుంచి 5,600 మంది క్రీడాకారులు 26 క్రీడల్లో పోటీపడతారు. మొత్తం 13 రోజులపాటు 15 కేంద్రాల్లో నిర్వహించే ఈ క్రీడలలో 275 పోటీలతోపాటు ఒక ప్రదర్శనా క్రీడ కూడా ఉంటుంది. ఫుట్‌బాల్, వాలీబాల్, బ్యాడ్మింటన్ తదితరాలు సహా సంప్రదాయక కలరిపయట్టు, గట్కా, తంగ్ టా, కబడ్డీ, యోగా తదితరాల వైవిధ్యభరిత సమ్మేళనంగా ఈ 26 క్రీడల్లో పోటీ సాగుతుంది. కాగా, ఈసారి యువజన క్రీడల్లో తొలిసారిగా తమిళనాడు సంప్రదాయ క్రీడ 'సిలంబం'ను ప్రదర్శనా క్రీడగా పరిచయం చేయబడుతోంది.

ఈ క్రీడల ప్రారంభోత్సవ వేడుకల్లో భాగంగా ప్రసార రంగానికి సంబంధించిన దాదాపు రూ.250 కోట్ల విలువైన ప్రాజెక్టులకు ప్రధాని ప్రారంభ, శంకుస్థాపన చేస్తారు. ఈ మేరకు 'దూరదర్శన్ తమిళ్'గా నవీకరించిన 'డీడీ పొదిగై' ఛానెల్ ప్రారంభం; 8 రాష్ట్రాల్లో 12 ఆకాశవాణి 'ఎఫ్ఎం' ప్రాజెక్టులు; జమ్ముకశ్మీర్‌లో 4 'డీడీ ట్రాన్స్‌మిటర్లను ఆయన ప్రారంభిస్తారు. అలాగే 12 రాష్ట్రాల్లో 26 కొత్త 'ఎఫ్ ఎం' ట్రాన్స్‌మిటర్ ప్రాజెక్టులకు ప్రధానమంత్రి శంకుస్థాపన చేస్తారు.

మేడిగడ్డ బ్యారేజీ కుంగుబాటుపై రంగంలోకి విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్

యశంకర్ భూపాలపల్లి జనవరి 18 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: కాళేశ్వరం ప్రాజెక్టులో కీలకమైన మేడిగడ్డ బ్యారేజీ కుంగుబాటుపై విచారణ చేపట్టేందుకు విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ డీజీ రాజీవ్ రతన్ రంగంలోకి దిగారు. బుధవారం ఆయన ఎస్పీ శ్రీనివాసులుతో కలిసి కాళేశ్వరం హరిత హోటల్‌లో ఇంజినీరింగ్ అధికారులతో సమావేశం నిర్వహించారు. మేడిగడ్డతోపాటు కన్నెపల్లి పంప్ హౌస్ మునకకు కారణాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. బ్యారేజీని విజిలెన్స్ ఆఫీసర్లు పరిశీలిస్తున్నారు. వారంతా రెండ్రోజులపాటు విచారణ చేపట్టి ప్రభుత్వానికి నివేదిక ఇవ్వనున్నట్లు తెలుస్తోంది.

కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాలతో ఏపిలో పలువురు తహశీల్దార్ల బదిలీ

అమరావతి జనవరి 18 (ఎక్స్ ప్రెస్ న్యూ స్); : కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాలతో ఆంధ్రప్రదేశ్ లో పలువురు తహశీల్దార్లను రాష్ట్ర ప్రభుత్వం బదిలీ చేసింది. జోన్-4 పరిధిలోని 21 మంది ఎమ్మార్వోలను బదిలీ చేస్తూ సీసీఎస్ఏ కార్యాలయం ఉత్తర్వులను జారీ చేసింది. ఈ నేపథ్యంలో బదిలీ అయిన తహసీల్దార్లు సంబంధిత కలెక్టర్లకు రిపోర్టు చేయాలని కేంద్ర ఎన్నికల సంఘం సూచించింది. ఏపీలో త్వరలో ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో ఓటర్ల నమోదులో అధికార పార్టీ బోగస్ ఓటర్ల ను చేర్చిందని వచ్చిన ఆరోపణలపై ఎన్నికల సంఘం ఏపీపై ప్రత్యేక దృష్టిని సారించింది. ఇటీవల రెండు రోజుల పాటు ఏపీలో ఎన్నికల నిర్వహణపై సమీక్ష నిర్వహించిన కేంద్ర, రాష్ట్ర ఎన్నికల సంఘం అధికారుల వ్యవహారంపై మొట్టికాయలు వేసింది . ఎన్నికలు నిష్పక్షపాతంగా, ప్రశాంతవాతావరణంలో జరిపేందుకు అధికారులు ఇప్పటి నుంచే అన్ని చర్యలు తీసుకోవాలని సూచించింది .

సమీకృత వ్యవసాయంతో రైతు-ఇంజినీరుకు రెట్టింపు ఆదాయం

న్యూఢిల్లీ, జనవరి 18: ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఇవాళ వికసిత భారత్ సంకల్పయాత్ర లబ్ధిదారులతో వీడియో కాన్ఫరెన్స్ సదుపాయం ద్వారా సంభాషించారు. దేశవ్యాప్తంగాగల యాత్ర లబ్ధిదారులు కూడా ఇందులో పాలుపంచుకున్నారు. అలాగే కేంద్ర మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, స్థానిక ప్రజా ప్రతినిధులు కూడా కార్యక్రమంలో పాల్గొన్నారు.

ప్రధాని ముందుగా తెలంగాణ రాష్ట్రంలోని కరీంనగర్ రైతు శ్రీ ఎం.మల్లికార్జున రెడ్డితో ముచ్చటించారు. ఆయన వ్యవసాయంతోపాటు పశుపోషణ, ఉద్యాన సాగు కూడా చేస్తుంటారు. కాగా, బి.టెక్ పట్టభద్రులైన శ్రీ రెడ్డి ఇంతకుముందు ఒక సాఫ్ట్ వేర్ కంపెనీలో ఉద్యోగం చేసినవారు కావడం గమనార్హం. ఈ సందర్భంగా తన జీవన వయనం గురించి వివరిస్తూ- తాను విద్యావంతుణ్ని కాబట్టే రైతుగా రాణిస్తున్నానని శ్రీ రెడ్డి చెప్పారు. ఈ మేరకు ప్రకృతి వ్యవసాయంతోపాటు తోటల పెంపకం, పశుపోషణ ద్వారా సమీకృత వ్యవసాయం చేపట్టానని ఆయన వెల్లడించారు. ఈ పద్ధతి వల్ల ప్రధానంగా రోజువారీ ఆదాయానికి భరోసా ఉంటుందని తెలిపారు. వ్యవసాయంలో భాగంగా ఔషధ మొక్కల సాగు కూడా చేస్తున్నందున ఐదు మార్గాల్లో ఆదాయం పొందుతున్నట్లు చెప్పారు. లోగడ వ్యవసాయం మాత్రమే చేస్తున్నపుడు వార్షికాదాయం రూ.6 లక్షలుగా ఉండేదన్నార

ు. ఇప్పుడు సమీకృత విధానంతో తన ఆదాయం రూ.12 లక్షలు.. అంటే- రెట్టింపు అయిందని తెలిపారు.

వ్యవసాయ రంగంలో తన కృషికి 'ఐకార్'సహా పలు ప్రసిద్ధ సంస్థల నుంచి పురస్కారం లభించిందని శ్రీ రెడ్డి చెప్పారు. భారత పూర్వ ఉప రాష్ట్రపతి శ్రీ వెంకయ్యనాయుడు నుంచి కూడా సత్కారం పొందానని తెలిపారు. సమీకృత వ్యవసాయంపై ప్రచారంతోపాటు పరిసర ప్రాంతాల రైతులకు ప్రకృతి వ్యవసాయంలో శిక్షణ ఇస్తున్నానని శ్రీ రెడ్డి చెప్పారు. కిసాన్ క్రెడిట్ కార్డు, భూసార కార్డు, బిందుసేద్యం రాయితీ, పంటల బీమా పథకం వగైరాల ద్వారా ప్రయోజనం పొందానని మల్లికార్జున రెడ్డి వివరించారు.

అనంతరం ప్రధానమంత్రి స్పందిస్తూ- కిసాన్ క్రెడిట్ కార్డు ద్వారా పొందిన రుణంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రాయితీ ఇస్తున్నందున వడ్డీ శాతాన్ని ఒకసారి పరిశీలించాల్సిందిగా సూచించారు. తరచూ విద్యార్థులతో మమేకమై విద్యావంతులైన యువత వ్యవసాయం రంగంపై మక్కువ చూపేలా కృషి చేయాలని ఆయనకు సూచించారు. ఈ సందర్భంగా శ్రీ రెడ్డి ఇద్దరు కుమార్తెలతోనూ ప్రధాని మాట్లాడారు. విద్యావంతులైన యువత వ్యవసాయ రంగంలో ప్రవేశించడంపై హర్షం వ్యక్తం చేస్తూ- "ఈ రంగంలోగల అపార అవకాశాలకు మీరు బలమైన ఉదాహరణగా నిలిచారు'' అని సమీకృత వ్యవసాయం చేస్తున్న మల్లికార్జున రెడ్డిని ప్రశంసించారు. ఆయన కృషి ఇతర రైతులకూ స్ఫూర్తినిస్తుందని పేర్కొన్నారు. ఈ యువ వ్యవస్థాపకుడి విజయం కోసం తోడునీడగా నిలుస్తూ ఎంతో త్యాగం చేశారంటూ శ్రీ రెడ్డి భార్యను కూడా ప్రధాని మెచ్చుకున్నారు.

ఏపీలో జంప్ జిలానీలు ఎక్కువ అయ్యారు: మంత్రి బొత్స

అమరావతి జనవరి 18 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);ఏపీలో అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో.. జంప్ జిలానీలు ఎక్కువ అయ్యారు. ముఖ్యంగా.. వైసీపీ నేతలు టీడీపీ, జనసేన పార్టీలలోకి చేరుతున్నారు. ఈ విషయంపై మంత్రి బొత్స సత్యనారాయణ తాజాగా మాట్లాడుతూ.. రాజకీయాల్లో మార్పులు, చేర్పులు సహజమేనని అన్నారు. ఎవరైనా, ఎప్పుడైనా, ఏ పార్టీలో అయినా చేరొచ్చని చెప్పారు. ఈ అంశంపై పెద్దగా మాట్లాడాల్సిన అవసరం లేదని అన్నారు. త్వరలోనే ఎన్నికలు రానున్న నేపథ్యంలో.. ఏ విధంగా ముందుకు వెళ్లాలన్న విషయంపై తాము ఈరోజు (18/01/24) నిర్వహించిన సమావేశంలో నిర్ణయించామని తెలిపారు. క్రియాశీలక కార్యకర్తలతో సీఎం జగన్ మోహన్ రెడ్డి నేరుగా మాట్లాడనున్నారని పేర్కొన్నారు. ఈ నెల 25వ తేదీన భీమిలిలో బహిరంగ సభ నిర్వహిస్తున్నామని, ఈ సభకు సుమారు మూడు లక్షల మంది హాజరుకానున్నారని మంత్రి బొత్స తెలిపారు. దళారులు, మధ్యవర్తులు లేకుండా పరిపాలన చేస్తున్నామని, విశాఖ కేంద్రంగా రాజధాని వస్తుందని స్పష్టం చేశారు. తమ కుటుంబ సభ్యులు 2004, 2009లోనే పోటీ చేశారని.. ఇప్పుడే కొత్తగా ఎన్నికల బరిలోకి దిగడం లేదని చెప్పారు. వైఎస్ఆర్, జగన్ పాలనలోనే విశాఖలో ప్రాజెక్టులు వచ్చాయన్నారు. టీడీపీ నాయకులు ఏం చేశారో చెప్పాలని ప్రశ్నించారు. ఉత్తరాంధ్రని అభివృద్ధి చేయడమే తమ సంకల్పమన్నారు. అయితే.. ప్రతిపక్షాలు అభివృద్ధిని అడ్డుకుంటున్నాయని ఆరోపణలు చేశారు. ఇదే సమయంలో.. పిల్లలు, తల్లిదండ్రుల కోరిక మేరకే ఈనెల 21వ తేదీ వరకు సంక్రాంతి సెలవులు పెంచామన్నారు.

యుఎస్ఎ పరివర్తనాత్మక పర్యటన చేసిన టెలికమ్యూనిషన్స్ కార్యదర్శి

న్యూఢిల్లీ, జనవరి 18:భారతీయ సాంకేతిక నైపుణ్యం, ప్రపంచ సహకారానికి సంబంధించిన కీలక అంశాలను ప్రస్తావిస్తూ, 12 జనవరి 2024నుంచి యునైటెడ్ స్టేట్స్‌లో టెలికమ్యూనికేషన్స్ శాఖ కార్యదర్శి నిర్మాణాత్మక పర్యటనను ప్రారంభించారు. ఈ పర్యటనలో కీలకాంశాలలో అనేక అంశాలు ఉన్నాయి.

వాషింగ్టన్ డిసిలో పాన్ఐఐటి 2024 కార్యక్రమం:

పాన్ఐఐటి 2024 కార్యక్రమంలో డిఒటి కార్యదర్శి సాంకేతికత దౌత్యం: భౌగోళిక రాజకీయ పరిదృశ్యాన్ని అధిగమించడం అన్న అంశంపై ప్రేరణాత్మక కీలకోపన్యాసాన్ని ఇచ్చారు. భారతదేశ డిజిటల్ పరివర్తనపై నొక్కి చెప్తూ, ఐసిటి రంగం వృద్ధికి కీలకమైన సరఫరా గొలుసులను బహుముఖీయం చేసేందుకు సాంకేతిక దౌత్యం ప్రాముఖ్యతను ఆయన నొక్కి చెప్పారు. భారతీయ పరిశోధన ప్రాజెక్టుల కోసం నైపుణ్యం మార్పిడిన పెంపొందించడం, ఆత్మనిర్భర్ భారత్ దార్శనికత దిశగా స్టార్టప్‌లకు మార్గనిర్దేశనం చేయడం కోసం పాన్ఐఐటి యుఎస్ఎలో ఒక ఉమ్మడి కార్య ప్రణాళికపై సంతకాలు చేశారు.

క్వాంటం కమ్యూనికేషన్స్ సహకారం కోసం చికాగో విశ్వవిద్యాలయంలో అన్వేషణ:

క్వాంటం కమ్యూనికేషన్స్‌లో భారత్ స్వావలంబనను పెంచాలనే వ్యూహాత్మక చర్యగా, కార్యదర్శి చికాగో విశ్వవిద్యాలయంలో పర్యటించారు. లోతైన చర్చలలో పాల్గొనడం, క్వాంటం కమ్యూనికేషన్ల ప్రయోగశాలలలో పర్యటించడం ద్వారా ఆయన క్వాంటం నెట్‌వర్క్ ఉ క్వాంటం టెలిపోర్టేషన్‌లలో ఆయన సంభావ్య సహకారాన్ని అన్వేషించారు.

ఈ చొరవ భారతదేశంలోని క్వాంటం కమ్యూనికేషన్స్‌లో పరిశోధనడ అభివృద్ధిని పెంచడం, ఆవిష్కరణలను ప్రోత్సహించడం, స్టార్టప్ పర్యావరణ వ్యవస్థను బలోపేతం చేయడం లక్ష్యంగా పెట్టుకుంది.

యుఎస్ఎ డిప్యూటీ ఎన్ఎస్ఎ - మిస్ ఆన్ న్యూబెర్జెర్‌తో సమావేశం:

యుఎస్ఎ డిప్యూటీ ఎన్ఎస్ఎ మిస్ ఆన్ న్యూబెర్జెర్‌తో కార్యదర్శి సమావేశం అయిన ఫలితంగా, యుఎస్- ఇండియా బహిరంగ ఆర్ఎఎన్ (ఓపెన్ రేడియో యాక్సెస్ నెట్‌వర్క్) ను వేగవంతం చేసేందుకు రోడ్ మ్యాప్ క్రమబద్ధీకరణ, విడుదల చేయడం జరిగింది. ఈ మైలురాయి ఒప్పందం ఓపెన్ రాన్ ఉత్పత్తుల ఇంటర్‌ఆపరబిలిటీ, మోహరింపులను పెంచడంలో సహకారాన్ని ప్రోత్సహిస్తుంది.

ప్రపంచ సాంకేతిక పురోగతి వైపు గణనీయమైన పురోగతిని సూచిస్తూ, భవిష్యత్ తరం కమ్యూనికేషన్ సాంకేతికతలలో ఉమ్మడి ప్రయత్నాలపై ఇరుపక్షాలూ ఏకీభావించాయి.

ప్రపంచబ్యాంకు ప్రతినిధులతో చర్చలు

టెలికాం కార్యదర్శి ప్రపంచ బ్యాంకులో సీనియర్ ఎండి యాక్సెల్ వాన్ ట్రోట్సెన్‌బర్గ్, దక్షిణాసియా ఉపాధ్యక్షుడు మార్టిన్ రైజర్, మౌలిక సదుపాయాల ఉపాధ్యక్షుడు గ్వాంగ్జే చెన్, వ్యూహాత్మక ఉ కార్యనిర్వహణ డరెక్టర్ క్విమియాఒ ఫ్యాన్ ను కలిశారు. డిజిటల్ పబ్లిక్ ఇన్ఫ్రాస్ట్రక్చర్, సెల్ బ్రాడ్‌కాస్ట్ టెక్నాలజీ, స్టార్టప్ పర్యావరణ వ్యవస్థ ప్రోత్సాహం వంటి భారతీయ చొరవల చుట్టూ చర్చలు తిరిగాయి. దక్షిణాషియా, ఆఫ్రికన్ ప్రాంతాలపై నిర్దిష్ట దృష్టితో ఐటియు/యుఎన్ 'ఎఐ ఫర్ గుడ్' ప్రయత్నంలో చేరాలని ప్రపంచ బ్యాంకును ఆహ్వానించారు. ఈ పర్యటన ఆత్మనిర్భర్ భారత్ దార్శనికతతో సజావుగా నమలేఖనం చేస్తూ సాంకేతిక నైపుణ్యం, అంతర్జాతీయ సహకారం, స్వావలంబన పట్ల టెలికమ్యూనికేషన్స్ శాఖ నిబద్ధతను ప్రతిబింబిస్తుంది.

ఢిల్లీ లిక్కర్ కేసులో ఈ నెల 22 తర్వాత కీలక పరిణామాలు

- హెచ్చరించిన ఈడీ అధికారులు

ఢిల్లీ జనవరి 18 (ఎక్స్ ప్రెస్ న్యూ స్): : ఢిల్లీ లిక్కర్ కేసు లో ఈ నెల 22 తర్వాత కీలక పరిణామాలు ఉంటాయని ఈడీ అధికారులు హెచ్చరించారు. ఢిల్లీ లిక్కర్ కేసు నిందితుడు అరుణ్ రామచంద్రా పిళ్ళై మధ్యంతర బెయిల్ పొడిగింపునకు ఢిల్లీ హైకోర్టు నో చెప్పింది.

ఈ నెల 20వ తేదీ లోపు పిళ్ళై లొంగిపోవాలని న్యాయమూర్తి ఆదేశించారు. భార్య అనారోగ్యంతో మధ్యంతర బెయిల్‌ను అరుణ్ రామచంద్రన్ పిళ్ళై పొందారు. అరుణ్ రామచంద్రన్ పిళ్ళై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత బినామీ అని ఈడీ అభియోగాలు మోపిన విషయం తెలిసిందే. అయితే ఈ కేసులో ఈడీ విచారణకు కవితని పిలిచిన హాజరుకాలేదు.

సుప్రీంకోర్టులో తన పిటిషన్ పెండింగ్‌లో ఉన్న నేపథ్యంలో విచారణకు తాను హాజరు కాలేనని కవిత సమాధానం ఇచ్చారు. మరోవైపు లిక్కర్ కేసులో గురువారం తమ ముందు హాజరు కావాలని అరవింద్ కేజ్రీవాల్‌కు కూడా ఇప్పటికే ఈడీ అధికారులు నోటీసులు అందజేశారు. నాలుగో సారి కేజ్రీవాల్‌కు ఈడీ నోటీసులు ఇచ్చారు. రేపు కూడా కేజ్రీవాల్ విచారణకు హాజరు అవుతారా లేదా అనేదానిపై సస్పెన్స్ కొనసాగుతోంది. రేపు కూడా కేజ్రీవాల్ విచారణకు హాజరు కాకపోతే తాము సీరియస్‌గా తీసుకుంటామని ఈడీ అధికారులు హెచ్చరించారు

టియుఎల్ఐపి టర్మ్ విత్ యూనిట్ లింక్ ప్లాన్‌ను ప్రారంభించిన కొటక్ మహీంద్రా

హైదరాబాదు జనవరి 18 (ఎక్స్ ప్రెస్ న్యూస్); కోటక్ మహీంద్రా లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ టి యు ఎల్ ఐ పి టర్మీ విత్ యూనిట్ లింక్ ఇన్సూరెన్స్ ప్లాన్ ను ప్రారంభించినట్లు ప్రకటించింది టి యు ఎల్ ఐ పి యూనిట్ లీడ్ టర్మి ఇన్సూరెన్స్ ప్లాన్ ఇది వార్షిక ప్రీమియం కంటే 100 రేట్ల వరకు లైఫ్ కవరేజ్ని అందించడంతోపాటు యూనిట్ లీడ్ ఇన్సూరెన్స్ ప్లాన్ రాబడి పొందే అవకాశాన్ని కస్టమర్లకు అందిస్తుంది ఇది తీవ్రమైన అనారోగ్యాలు మరియు ప్రమాదవశాత్తు మరణం నుండి అదనపు రక్షణ కూడా లభిస్తుంది మిస్టర్ మహేష్ బాల సుబ్రహ్మణ్యం మేనేజింగ్ డైరెక్టర్ కోటక్ మహేంద్ర లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ ఇలా అన్నారు కోటక్ లైఫ్ కస్టమర్ సెంట్రిక్ విధానం మా డివిఎన్ఏ లో కలిసిపోయి ఎల్లప్పుడు మా మొదటి ప్రాధాన్యతగా మారింది టి యు ఎల్ ఐ పి మా కస్టమర్లకు తరిమి ప్లాన్ తో సమానమైన సమగ్రహ రక్షణను అందించడమే కాకుండా యు ఎల్ ఐ పి మాదిరిగానే వారి సంపదను వృద్ధి చేసుకునే అవకాశాన్ని కూడా అందిస్తుంది ఇది కస్టమర్ యొక్క ప్రాధాన్యత ఆర్థిక అవసరాలను తీర్చడం లక్ష్యంగా పెట్టుకుంది పి యు ఎల్ ఐ పి అనే వ్యక్తులను ఆర్థికంగా బలోపేతం చేసే దిశగా ఒక అడుగు ముందుకు వేసింది. ఇది మా బ్రాండ్ వాగ్దానమైన హమ్ ఐన్ హా మే షా తో సమకాలీకరించబడింది.

మాధకద్రవ్యాల నిర్మూలనపై జిల్లా స్థాయి చిత్రలేఖనం పోటీలు

-జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

రాజన్న సిరిసిల్ల, జనవరి 18:(నేటినిజం ప్రతినిధి): మాధకద్రవ్యాల నిర్మూలనపై "యాంటీ డ్రగ్స్ క్లబ్స్" ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా స్థాయి చిత్రలేఖనం పోటీలు నిర్వహిస్తున్నట్లు ఎస్పీ అఖిల్ మహాజన్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ

జిల్లాలోని అన్ని పాఠశాలల్లో, కళాశాలల్లో విద్యార్థినీ, విద్యార్థులను 2, 5, 6, 10వ తరగతి, ఇంటర్మీడియట్, డిగ్రీ మూడు కేటగిరీలుగా విభజించి, మాధకద్రవ్యాల నిర్మూలనకు చేపట్టాల్సిన చర్యలు, అవగాహనపై తమ తమ పాఠశాల్లో, కళాశాలల్లో చిత్రలేఖనం పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులను మండలాల వారీగా ఎంపిక చేసి, వారికి జిల్లా స్థాయిలో ప్రశంసాపత్రాలు, బహుమతులు ప్రధానం చేయడం జరుగుతుందన్నారు.

ముంచెత్తిన అభిమానం - అన్నకు ఘన నివాళి

అమరావతి, జనవరి 18:తెలుగునాట నవ రాజకీయాలకు పునాది వేసిన టీడీపీ వ్యవస్థాపకుడు నందమూరి తారకరామారావు వర్ధంతి వేళ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో అభిమానులు, తెలుగు దేశం పార్టీ కార్యకర్తలు, నేతలు, కుటుంబ సభ్యులు ఘన నివాళి అర్పించారు. హైదరాబాద్లో ఎన్టీఆర్ ఘాట్లో కుటుంబ సభ్యులు బాలకృష్ణ, నందమూరి రామకృష్ణ, జూనియర్ ఎన్టీఆర్, కళ్యాణ్ రామ్ అంజలి ఘటించి నివాళి అర్పించారు. ఇక ఏపీలో అనంతపురం, కడప, కర్నూలు, చిత్తూరు, నెల్లూరు, ప్రకాశం, గుంటూరు, కృష్ణా, ఉభయగోదావరి, ఉత్తరాంధ్ర జిల్లాల్లో ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి తెలుగుదేశం నాయకులు నివాళి అర్పించారు. అభిమానులు సైతం విగ్రహాల చెంతకు చేరి పుష్పాంజలి ఘటించారు.

కుటుంబలో వైరుధ్యాలు..

ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా హైదరాబాద్‌లో ఎన్టీఆర్ కుటుంబంలోని అంతర్గత వైరుధ్యాలు గురువారం బట్టబయలయ్యాయి. మిగిలిన ప్రాంతాల్లో ఎన్టీఆర్ అందించిన రాజకీయ అక్షరాలతో.. ఎదిగిన నేతలే.. ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమాన్ని పెను రాజకీయ క్రీడగా మార్చాయంటే అతిశయోక్తి కాదు.. తెలంగాణాలో ఎన్టీఆర్ ఘాట్ లో.. ఏపీ గుడివాడలో ఎన్టీఆర్ వర్ధంతి వేడుకల్లో తమ ఆధిపత్యాన్ని ప్రదర్శించుకునేందుకు ఇటు కుటుంబ సభ్యులు, అటు టీడీపీనేతలు, గుడివాడ ఎమ్మెల్యే కొడాలి నాని ఢీ అంటే ఢీ అన్నారు. ఇక కృష్ణాజిల్లా గుడివాడలో ఇరువర్గాలు నువ్వా?నేనా అనే రీతిలో చెలరేగిపోయాయి.

కాబోయే సీఎం అంటూ జూనియర్‌కు నినాదాలు..

టీడీపీ వ్యవస్థాపకులు, మాజీ సీఎం ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా .గురువారం వేకువ జామునే జూనియర్ ఎన్టీఆర్, కళ్యాణ రామ్ హైదరాబాద్ లోని ఎన్టీఆర్ ఘాట్లో నివాళి అర్పించారు. దివంగత ఎన్టీఆర్ కు జూనియర్ ఎన్టీఆర్ నివాళి అర్పిస్తున్న సమయంలో పెద్ద సంఖ్యలో అభిమానులకు అక్కడకు చేరుకున్నారు. జూనియర్ ఎన్టీఆర్ కు మద్దతుగా, కాబోయే సీఎం జూనియర్ ఎన్టీఆర్ అంటూ స్లోగన్స్ ఇచ్చారు. కానీ, జూనియర్ ఎన్టీఆర్ ఎక్కడా స్పందించలేదు. అప్పటికే ఘాట్ వద్ద భారీ స్థాయిలో జూనియర్ ఎన్టీఆర్ కు అనుకూలంగా పెద్ద ఎత్తున ఫ్లెక్సీలు ఏర్పాటు చేసారు. ఆ తరువాత నందమూరి కుటుంబ సభ్యులతో పాటుగా నందమూరి బాలకృష్ణ తన తండ్రికి నివాళి అర్పించేందుకుచేరుకున్నారు. అక్కడ జూనియర్ ఎన్టీఆర్ ఫ్లెక్సీలు కనిపించటంతో బాలకృష్ణ ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణమే ఫెక్సీలు తొలగించాలని ఆదేశించారు. బాలకృష్ణ వెళ్లగానే ఈ ఫ్లెక్సీలను తొలగించారు.

గుడివాడలో ఉద్రిక్తం

కృష్ణా జిల్లా గుడివాడలో ఉద్రిక్తత నెలకొంది. ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహం వద్దకు వెళ్తున్న టీడీపీ, -జనసేన నేతలను పోలీసులు అడ్డుకున్నారు. అనుమతి లేదంటూ బారికేడ్లు ఏర్పాటు చేశారు. దీంతో పోలీసులు.. టీడీపీ, -జనస

నాలుగు వేల కోట్లరూపాయలకు పైగా విలువ కలిగిన మౌలిక సదుపాయాల సంబంధిత పథకాలను కేరళలోని కోచిలో దేశప్రజలకు అంకితం చేసిన ప్రధాన మంత్రి

న్యూఢిల్లీ, జనవరి 18:నాలుగు వేల కోట్ల రూపాయల కు పైగా విలువ కలిగిన మౌలిక సదుపాయల రంగం సంబంధి ప్రాజెక్టుల ను మూడింటి ని ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ కేరళ లోని కోచి లో ఈ రోజు న ప్రారంభించారు. ఈ ప్రాజెక్టుల లో కొచ్చిన్ షిప్ యార్డ్ లిమిటెడ్ (సిఎస్ఎల్) లో న్యూ డ్రై డాక్ (ఎన్డిడి) , సిఎస్ఎల్ లోనే ఇంటర్‌నేశనల్ షిప్ రిపేర్ ఫెసిలిటీ (ఐఎస్ఆర్ఎఫ్) మరియు కోచి లోని పుదువిపీన్ లో ఉన్న ఇండియన్ ఆయిల్ కార్పొరేశన్ కు చెందిన ఎల్‌పిజి ఇంపోర్ట్ టర్మినల్ లు భాగం గా ఉన్నాయి. ఈ ప్రధానమైన మౌలిక సదుపాయాల కల్పన సంబంధి పథకాలు భారతదేశం లో ఓడరేవుల ను, శిపింగ్ ను మరియు జలమార్గాల రంగాన్ని మెరుగు పరచి సామర్థ్యాన్ని వృద్ధి చేయడం మరియు ఆ రంగాన్ని స్వయం సమృద్ధం గా తీర్చిదిద్దాలన్న ప్రధాన మంత్రి దృష్టికోణాని కి అనుగుణం గా ఉన్నాయి.

ప్రధాన మంత్రి సభ ను ఉద్దేశించి ప్రసంగిస్తూ, ఈ రోజు న ఉదయం పూట భగవాన్ గురువయూరప్పన్ ను దర్శించుకొన్న విషయాన్ని ప్రస్తావించారు. రామాయణం తో ముడిపడ్డ కేరళ లోని పవిత్ర దేవాలయాల ను గురించి అయోధ్య ధామ్ లో మహర్షి వాల్మీకి అంతర్జాతీయ విమానాశ్రయాన్ని ఇటీవల ప్రారంభించిన సందర్భం లో తాను ఇచ్చిన ప్రసంగం లో ప్రస్తావించడాన్ని కూడా ఆయన గుర్తు కు తీసుకు వచ్చారు. అయోధ్య ధామ్ లో ప్రాణప్రతిష్ఠ జరిగే కంటే కొన్ని రోజుల ముందు రామస్వామి దేవాలయం లో దైవ దర్శనం తాలూకు భాగ్యం తనకు ప్రాప్తించినందుకు ఆయన కృతజ్ఞత ను వ్యక్తం చేశారు. కేరళ కు చెందిన కళాకారులు ఈ రోజు ఉదయం ఇచ్చిన సుందరమైన కార్యక్రమం కేరళ లో అవధ్ పురి తాలూకు భావన ను రేకెత్తించింది అని ఆయన అన్నారు.

అమృత కాలం లో భారతదేశాన్ని 'వికసిత్ భారత్' గా ముందుకు తీసుకుపోవడం లో ప్రతి ఒక్క రాష్ట్రాని కి ఉన్న పాత్ర ను గురించి ప్రధాన మంత్రి నొక్కిపలికారు. మునుపటి కాలాల్లో భారతదేశం ఆర్జించిన సమృద్ధి లో నౌకాశ్రయాల భూమిక ను ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ స్మరణ కు తెస్తూ, ప్రస్తుతం భారతదేశం ప్రపంచ వ్యాపారం లో ప్రధానమైన కేంద్రం గా మారుతూ ఉండడం లో ఓడరేవుల కు అదే తరహా పాత్ర ఉంటుందన్నారు. ఆ స్థితి లో ప్రభుత్వం కోచి వంటి నౌకాశ్రయ నగరాల శక్తి ని సాన పట్టడం లో తలమునకలు గా ఉంది అని ప్రధాన మంత్రి అన్నారు. ఈ సందర్భం లో ఆయన నౌకాశ్రయాల సామర్థ్యాన్ని వృద్ధి చెందింప చేయడం, నౌకాశ్రయాల సంబంధి మౌలిక సదుపాయాల కల్పన లో పెట్టుబడి పెట్టడం, ఇంకా 'సాగర్‌మాల' పథకం లో భాగం గా ఓడరేవుల యొక్క సంధానాన్ని మెరుగు పరచడం వంటి అంశాల ను గురించి వివరించారు.

దేశం అతి పెద్ద డ్రై డాక్ ను కోచి ఈ రోజు న అందుకొందని ప్రధాన మంత్రి అన్నారు. నౌక ల నిర్మాణం, నౌకల కు మరమ్మతుల ను చేయడం మరియు ఎల్‌పిజి ఇంపోర్ట్ టర్మినల్ ల వంటి ఇతర ప్రాజెక్టు లు సైతం కేరళ లోను మరియు దేశ దక్షిణ ప్రాంతాల లోను అభివృద్ధి కి జోరు ను జతపరచ గలుగుతాయి అని కూడా ఆయన అన్నారు. విమాన వాహక నౌక ఐఎన్ఎస్ విక్రాంత్ ను భారతదేశం లోనే తయారు చేసిన ('మేడ్ ఇన్ ఇండియా') ఖ్యాతి కోచి శిప్ యార్డు కు చెందుతుందని కూడా ఆయన అన్నారు. నూతనం గా జత పడే సదుపాయాలు శిప్ యార్డు యొక్క శక్తి యుక్తుల ను అనేక రెట్లు ఇనుమడింప చేస్తాయి అని ఆయన వివరించారు.

గడచిన 10 సంవత్సరాల లో ఓడరేవులు, శిపింగ్, ఇంకా జలమార్గాల రంగం లో చోటు చేసుకొన్న సంస్కరణల ను గురించి ప్రధాన మంత్రి ప్రముఖం గా ప్రస్తుతిస్తూ, అవి భారతదేశ నౌకాశ్రయాల లో క్రొత్త గా పెట్టుబడుల ను తీసుకు వచ్చాయి, క్రొత్త గా ఉద్యోగ అవకాశాల ను కూడా కల్పించాయి అని వివరించారు. భారతదేశ నౌకల కు సంబంధించిన నియమ నిబంధనల పరం గా తలపెట్టిన సంస్కరణ లు దేశం లో నౌక ల సంఖ్య లో 140 శాతం వృద్ధి కి బాట ను పరచాయి అని ఆయన తెలిపారు. అంతర్ దేశీయ జలమార్గాల వినియోగం ద్వారా దేశం లోపల కూడాను ప్రయాణాలు మరియు సరకు రవాణా ల పరం గా పెద్ద ఊతం లభించిందని ప్రధాన మంత్రి అన్నారు.

"సబ్ కా ప్రయాస్ (అందరి ప్రయత్నాలు) మెరుగైన ఫలితాల ను అందిస్తాయి" అంటూ ప్రధాన మంత్రి అభివర్ణించారు. భారతదేశం లో నౌకాశ్రయాలు గత పది సంవత్సరాల లో రెండంకెల వార్షిక వృద్ధి ని నమోదు చేశాయి అని ఆయన అన్నారు. పదేళ్ళ క్రితం వరకు చూసుకొన్నట్లయితే, నౌకలు ఓడరేవుల వద్ద సుదీర్ఘ కాలం వేచి ఉండవలసి వచ్చేది; నౌకల లో సరకుల ను దింపుకోవడానికి ఎంతో కాలం పట్టేది అని ప్రధాన మంత్రి గుర్తు చేశారు. "ఇవాళ్టి స్థితి మారింది" అని శ్రీ నరేంద్ర మోదీ అన్నారు. టర్న్ అరౌండ్ టైము విషయాని కి వస్తే, అభివృద్ధి చెందిన అనేక దేశాల కంటే భారతదేశం ఎంతో ముందుంది అని ఆయన వెల్లడించారు.

"గ్లోబల్ ట్రేడ్‌లో భారతదేశం సామర్థ్యాన్ని, స్థానాన్ని ప్రపంచం గుర్తిస్తోంది", మధ్య ప్రాచ్య ఐరోపా ఎకనామిక్ కారిడార్‌కు సంబంధించి భారతదేశం జి-20 ప్రెసిడెన్సీ సమయంలో చేసిన ఒప్పందాలను వెలుగులోకి తెస్తూ ప్రధాని మోదీ అన్నారు. మధ్య ప్రాచ్య ఐరోపా ఎకనామిక్ కారిడార్ భారతదేశ తీరప్రాంత ఆర్థిక వ్యవస్థకు ఊతమివ్వడం ద్వారా వికసిత భారత్ రూపకల్పనకు మరింత బలోపేతం చేస్తుందని శ్రీ మోదీ చెప్పారు. వికసిత భారత్ కోసం భారతదేశం సముద్ర పరాక్రమాన్ని బలోపేతం చేయడానికి రోడ్‌మ్యాప్‌ను అందించడానికి ఇటీవల ప్రారంభించిన మారిటైమ్ అమృత్ కాల్ విజన్‌ను కూడా ప్రధాన మంత్రి స్పృశించారు. దేశంలో మెగా పోర్ట్‌లు, నౌకానిర్మాణం, నౌకల మరమ్మతు మౌలిక సదుపాయాలను నిర్మించడానికి ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను పునరుద్ఘాటించారు.

కొత్త డ్రై డాక్ భారతదేశానికి గర్వకారణమని ప్రధాని మోదీ అన్నారు. ఇది పెద్ద నౌకలను డాక్ చేయడానికి మాత్రమే కాకుండా ఇక్కడ నౌకానిర్మాణం, ఓడ మరమ్మత్తు పనిని సాధ్యం చేస్తుంది, విదేశాలపై ఆధారపడటాన్ని తగ్గిస్తుంది. అంతే కాకుండా విదేశీ మారకద్రవ్యాన్ని కూడా ఆదా చేస్తుంది.

అంతర్జాతీయ నౌక మరమ్మతు కేంద్రం ప్రారంభోత్సవాన్ని ప్రస్తావిస్తూ, కొచ్చిని భారత్, ఆసియాలోనే అతిపెద్ద ఓడ మరమ్మతు కేంద్రంగా మారుస్తామని ప్రధాని చెప్పారు. ఐఎన్ఎస్ విక్రాంత్ తయారీలో బహుళ ఎంఎస్ఎంఈల సారూప్యతను గుర్తించడం ద్వారా, అటువంటి భారీ నౌకానిర్మాణం, మరమ్మత్తు సౌకర్యాల ప్రారంభోత్సవంతో ఎంఎస్ఎంఈల కొత్త పర్యావరణ వ్యవస్థను రూపొందించడంపై ప్రధాన మంత్రి విశ్వాసం వ్యక్తం చేశారు. కొత్త ఎల్పిజీ దిగుమతి టెర్మినల్ కొచ్చి, కోయంబత్తూర్, ఈరోడ్, సేలం, కాలికట్, మధురై, తిరుచ్చి ప్రాంతాల ఎల్పిజీ అవసరాలను తీరుస్తుందని, అలాగే పరిశ్రమలు, ఇతర ఆర్థిక అభివృద్ధి కార్యకలాపాలు, ఈ ప్రాంతాల్లో కొత్త ఉద్యోగాల కల్పనకు మార్గం వేస్తుందని ఆయన అన్నారు.

అగ్రస్థానంలో ఉన్న కొచ్చి షిప్‌యార్డ్ గ్రీన్ టెక్నాలజీ సామర్థ్యాలను, 'మేక్ ఇన్ ఇండియా' నౌకలను తయారు చేయడంలో దాని ప్రాధాన్యతను ప్రధాన మంత్రి గుర్తించారు. కొచ్చి వాటర్ మెట్రో కోసం తయారు చేసిన విద్యుత్ నౌకలను కూడా ప్రధాని ప్రశంసించారు. అయోధ్య, వారణాసి, మధుర, గౌహతికి ఎలక్ట్రిక్ హైబ్రిడ్ ప్యాసింజర్ ఫెర్రీలు ఇక్కడ తయారు అవుతున్నాయి. "దేశంలోని నగరాల్లో ఆధునిక, గ్రీన్ వాటర్ కనెక్టివిటీలో కొచ్చి షిప్‌యార్డ్ ముఖ్యమైన పాత్ర పోషిస్తోంది" అని ఆయన అన్నారు. నార్వే కోసం జీరో-ఎమిషన్ ఎలక్ట్రిక్ కార్గో ఫెర్రీలు తయారు అవుతున్నాయి. ప్రపంచంలోని మొట్టమొదటి హైడ్రోజన్-ఇంధన ఫీడర్ కంటైనర్ ఓడలో పురోగతిలో ఉన్న పనిని కూడా అతను ప్రస్తావించారు. "కొచ్చి షిప్‌యార్డ్ హైడ్రోజన్ ఇంధన ఆధారిత రవాణా వైపు భారతదేశాన్ని తీసుకెళ్లే మన మిషన్‌ను మరింత బలోపేతం చేస్తోంది. అతి త్వరలో దేశానికి స్వదేశీ హైడ్రోజన్ ఫ్యూయల్ సెల్ ఫెర్రీ లభిస్తుందని నేను విశ్వసిస్తున్నాను" అని ప్రధాని మోదీ తెలిపారు.

నీలి ఆర్థిక వ్యవస్థ, ఓడరేవు ఆధారిత అభివృద్ధిలో మత్స్యకారుల సంఘం పాత్రను ప్రధాన మంత్రి హైలైట్ చేశారు. గత 10 సంవత్సరాలలో చేపల ఉత్పత్తి, ఎగుమతుల్లో అనేక రెట్లు పెరిగిన ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన కింద కొత్త మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల అభివృద్ధికి, లోతైన సముద్రంలో చేపలు పట్టేందుకు ఆధునికీకరించిన పడవలకు కేంద్ర ప్రభుత్వం అందించిన సబ్సిడీ, మత్స్యకారులకు కిసాన్ క్రెడిట్ కార్డ్‌లను శ్రీ మోదీ ప్రశంసించారు. రైతుల తరహాలో. మత్స్యకారుల ఆదాయం భారీగా పెరగడంతో పాటు వారి జీవితాలను సులభతరం చేసేందుకు సీఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో భారతదేశం సహకారాన్ని పెంపొందించడానికి ప్రభుత్వం ప్రోత్సాహాన్ని ఇస్తోందని ఆయన అన్నారు. ప్రధాన మంత్రి కేరళ త్వరగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తూ, కొత్త అవస్థాపన ప్రాజెక్టులకు పౌరులను అభినందించారు.

ఈ కార్యక్రమంలో కేరళ గవర్నర్ శ్రీ ఆరిఫ్ మహమ్మద్ ఖాన్, కేరళ ముఖ్యమంత్రి శ్రీ పినరయి విజయన్, కేంద్ర ఓడరేవులు, షిప్పింగ్, జలమార్గాల శాఖ మంత్రి శ్రీ సర్బానంద సోనోవాల్ తదితరులు పాల్గొన్నారు.

కొచ్చిలోని కొచ్చిన్ షిప్‌యార్డ్ లిమిటెడ్ (సీఎస్ఎల్) ప్రస్తుత ప్రాంగణంలో సుమారు రూ. 1,800 కోట్ల వ్యయంతో నిర్మించిన న్యూ డ్రై డాక్, న్యూ ఇండియా ఇంజనీరింగ్ నైపుణ్యాన్ని ప్రతిబింబించే ఒక ఫ్లాగ్‌షిప్ ప్రాజెక్ట్. 75/60 మీటర్ల వెడల్పు, 13 మీటర్ల లోతు, 9.5 మీటర్ల వరకు డ్రాఫ్ట్‌తో 310 మీటర్ల పొడవున్న ఈ ఒక రకమైన స్టెప్డ్ డ్రై డాక్, ఈ ప్రాంతంలోని అతిపెద్ద సముద్ర మౌలిక సదుపాయాలలో ఒకటి. కొత్త డ్రై డాక్ ప్రాజెక్ట్ భారీ గ్రౌండ్ లోడింగ్‌ను కలిగి ఉంది, ఇది భవిష్యత్తులో 70,000 టన్నుల స్థానభ్రంశం వరకు విమాన వాహకాలు అలాగే పెద్ద వాణిజ్య నౌకలు వంటి వ్యూహాత్మక ఆస్తులను నిర్వహించడానికి అధునాతన సామర్థ్యాలతో భారతదేశాన్ని ఉంచుతుంది, తద్వారా అత్యవసర జాతీయ అవసరాల కోసం భారతదేశం విదేశీ దేశాలపై ఆధారపడటాన్ని తొలగిస్తుంది.

దాదాపు రూ. 970 కోట్లతో నిర్మించిన ఇంటర్నేషనల్ షిప్ రిపేర్ ఫెసిలిటీ (ఐఎస్ఆర్ఎఫ్) ప్రాజెక్ట్ 6000 టన్నుల సామర్థ్యంతో షిప్ లిఫ్ట్ సిస్టమ్, ట్రాన్స్‌ఫర్ సిస్టమ్, ఆరు వర్క్‌స్టేషన్‌లు, 1,400 మీటర్ల బెర్త్‌ను కలిగి ఉంది, ఇందులో 130 ఓడలు ఉంచవచ్చు. ఐఎస్ఆర్ఎఫ్ సిఎస్ఎల్ ప్రస్తుత నౌకల మరమ్మత్తు సామర్థ్యాల ను ఆధునీకరించి, విస్తరింపజేస్తుంది. కొచ్చిని గ్లోబల్ షిప్ రిపేర్ హబ్‌గా మార్చే దిశగా అడుగులు వేస్తుంది.

కొచ్చిలోని పుతువైపీన్ వద్ద ఇండియన్ ఆయిల్ ఎల్పిజి దిగుమతి టెర్మినల్ దాదాపు రూ. 1,236 కోట్లతో నిర్మించారు. ఇది అత్యాధునిక సౌకర్యాలను కలిగి ఉంది. 15400 మెట్రిక్ టన్నుల నిల్వ సామర్థ్యంతో, టెర్మినల్ ప్రాంతంలోని లక్షలాది గృహాలు, వ్యాపారాలకు స్థిరమైన ఎల్పిజి సరఫరాను నిర్ధారిస్తుంది. ఈ ప్రాజెక్ట్ అందరికీ అందుబాటులో ఉండే ఉ అందుబాటు ధరలో ఇంధనాన్ని అందించడంలో భారతదేశం ప్రయత్నాలను మరింత బలోపేతం చేస్తుంది.

ఈ 3 ప్రాజెక్ట్‌ల ప్రారంభంతో, దేశం నౌకానిర్మాణం, మరమ్మత్తు సామర్థ్యాలు, అనుబంధ పరిశ్రమలతో సహా ఇంధన మౌలిక సదుపాయాల వృద్ధికి ఊతం లభిస్తుంది. ఈ ప్రాజెక్టులు ఎగ్జిమ్ ట్రేడ్‌ను కూడా పెంచుతాయి, లాజిస్టిక్స్ ఖర్చులను తగ్గిస్తాయి, ఆర్థిక వృద్ధిని పెంచుతాయి, స్వయం సమృద్ధిని పెంచుతాయి. అనేక దేశీయ, అంతర్జాతీయ వ్యాపార అవకాశాలను సృష్టిస్తాయి.

'సైబర్ సురక్షిత్ భారత్' చొరవ కింద 41వ సీఐఎస్‌వో 'డీప్ డైవ్' శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్న ఎన్ఈజీడీ

న్యూఢిల్లీ, జనవరి 18:సైబర్ నేరాలపై అవగాహన కల్పించడానికి; అన్ని ప్రభుత్వ విభాగాల్లోని ప్రధాన సమాచార భద్రత అధికారులు (సీఐఎస్‌వోలు) ఉ ఫ్రంట్‌లైన్ ఐటీ అధికార్ల సామర్థ్యాలను ఎప్పటికప్పుడు పెంచడానికి; పెరుగుతున్న సైబర్ నేరాల ముప్పును ఎదుర్కొనేలా తగిన భద్రత ఏర్పాట్లు చేయడం, డిజిటల్ రక్షణ వ్యవస్థలను రక్షించుకోవడం ఉ సైబర్ దాడులను ఎదుర్కొనేలా సంస్థలను సదా సిద్ధంగా ఉండటానికి కేంద్ర ఎలక్ట్రానిక్స్ ఉ సమాచార సాంకేతికత మంత్రిత్వ శాఖ 'సైబర్ సురక్షిత్ భారత్' చొరవను తీసుకొచ్చింది.

ఈ చొరవలో భాగంగా, సామర్థ్య నిర్మాణ పథకం కింద, 'నేషనల్ ఇ-గవర్నెన్స్ డివిజన్' (ఎన్ఈజీడీ) ఈ నెల 16-20 తేదీల్లో 41వ సీఐఎస్‌వో 'డీప్-డైవ్' శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది.

గుజరాత్ గాంధీన గర్‌లోని నేషనల్ లా యూనివర్సిటీలో జరుగుతున్న ఈ శిక్షణ కార్యక్రమానికి అరుణాచల్ ప్రదేశ్, గుజరాత్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, కర్ణాటక, న్యూదిల్లీ, ఒడిశా, పశ్చిమ బెంగాల్ నుంచి అధికార్లు పాల్గొంటున్నారు. ఈ నెల 16న మంత్రిత్వ శాఖ, ఎన్ఈజీడీ, ఎన్ఐఎస్‌జీ సీనియర్ అధికార్ల శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు.

సైబర్ దాడుల పట్ల అవగాహన కల్పించడం, సామర్థ్యాలు పెంచడం, సైబర్ దాడులను తట్టుకునే వ్యవస్థను రూపొందించే చర్యలు చేపట్టేలా అన్ని ప్రభుత్వ విభాగాలను ప్రోత్సహించడం శిక్షణ లక్ష్యం. ప్రజలకు వివిధ ప్రభుత్వ సేవలను సమగ్రంగా అందించేందుకు తీసుకొచ్చిన 'డిజిటల్ ఇండియా' కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్లేలా శిక్షణ కార్యక్రమంలో అధికార్లను సమాయత్తం చేస్తారు.

2018 జూన్ నుండి 2023 డిసెంబర్ వరకు, 1,548 మందికి పైగా సీఐఎస్‌వోలు ఉ ఫ్రంట్‌లైన్ ఐటీ అధికార్ల కోసం 40 బ్యాచ్‌ల సీఐఎస్‌వో 'డీప్-డైవ్' శిక్షణ కార్యక్రమాలను ఎన్ఈజీడీ సమర్థవంతంగా నిర్వహించింది.

ఈ నెల 20,21న ప్రత్యేక ఓటరు నమోదు శిబిరం

-జిల్లా కలెక్టర్ రాజర్షి షా.

మెదక్, జనవరి 18: (నేటినిజం ప్రతినిధి):ఈ నెల 20 ,21 వ తేదీ శని ,అది వారాలలో ప్రత్యేక ఓటరు నమోదు శిబిరాల ను ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు.స్థానిక కలెక్టర్ కార్యాలయం లోని సమావేశ మందిరంలో గురువారం ఎంపిడివో లు ,మున్సిపల్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ జనవరి 20,21 తేదీలో శని,అది వారాలలో ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ప్రత్యేక ఓటరు నమోదు శిబిరం గురించి గ్రామాలలో చాటింపు వేసి ప్రచారం చేయాలన్నారు. ప్రత్యేక ఓటరు నమోదు శిబిరం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఉంటుందన్నారు.పోలింగ్ కేంద్రాలలో ఃఒూ, లు, గ్రామ పంచాయతీ కార్యదర్శి ,గ్రామ పంచాయతీ సిబ్బంది అందుబాటులో ఉంటారని తెలిపారు.1 జనవరి,2024 కు 18 సం: నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలి అని, సరైన గుర్తింపు కార్డ్ తీసుకొని పోలింగ్ కేంద్రాలకు వెళ్లి నమోదు చేసుకోవాలన్నారు.ఓటరు గా నమోదు చేసుకున్నవారు చిరునామా మార్పు,ఫోటో మార్పులు - చేర్పులు చేసుకోవచ్చు అని, మరణించిన వారి వివరాలు రికార్డ్ చేయాలన్నారు.ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం లో ఫామ్ 6,7,8 లు కూడా అందుబాటులో ఉన్నాయన్నారు. పోలింగ్ కేంద్రాలకు వెళ్లలేని వారు దగ్గరలోని ఓఖీూ, ఆర్డీఓ కార్యాలయ లో కూడా నమోదు చేసుకోవచ్చు అన్నారు. ఓటరు గా నమోదు కావడానికి ఇదే చివరి అవకాశం కావున, జిల్లా ప్రజలు ఈ ప్రత్యేక ఓటరు నమోదు శిబిరం ను వినియోగించుకోవాలని తెలిపారు. స్పెషల్ సమ్మరీ రివిజన్ 2024 ను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమం అదనపు కలెక్టర్ రమేష్, టతీటనీ శ్రీనివాస్ జిల్లా పంచాయతీ అధికారి సాయి బాబా, జిల్లా అటవీ అధికారి రవి ప్రసాద్, ఎంపిడిఓ లు,మున్సిపల్ అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

వికసిత భారత్ సంకల్ప యాత్రలో పెద్ద సంఖ్యలో పాల్గొంటున్న ప్రజలు

న్యూఢిల్లీ, జనవరి 18:వికసిత భారత్ సంకల్ప యాత్రలో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొంటున్నారు. కేవలం రెండు నెలల కాలంలో వికసిత భారత సంకల్ప యాత్ర దేశ ప్రజల దృష్టిని ఆకర్షించింది. రెండు నెలల కాలంలో వికసిత భారత్ సంకల్ప యాత్రలో 15 కోట్ల మంది పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాల వివరాలు ప్రజలకు వివరించి, అర్హులైన వారందరికీ పథకాల ప్రయోజనాలు అందించేందుకు ప్రారంభమైన వికసిత భారత్ సంకల్ప యాత్రలో ప్రజలు పాల్గొంటూ సమ్మిళిత అభివృద్ధి కోసం ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలకు సహకారం అందిస్తూ కార్యక్రమాన్ని విజయవంతం చేస్తున్నారు.

ప్రారంభించిన నాటి నుంచి రాజస్థాన్, మధ్యప్రదేశ్, చత్తీస్ గఢ్, తెలంగాణ రాష్ట్రాల్లో ప్రజలు పెద్ద సంఖ్యలో కార్యక్రమంలో స్వచ్ఛందంగా పాల్గొంటున్నారు. 2023 డిసెంబర్ 13న నాలుగో వారం ముగిసే సమయానికి యాత్ర లో 2.06 కోట్ల మంది పాల్గొన్నారు. 2023 డిసెంబర్ 22 నాటికి 5వ వారం ముగిసేసరికి ఈ సంఖ్య 5 కోట్లకు పెరిగింది. ఆ తర్వాత నాలుగు వారాల్లో 15 కోట్ల మైలురాయి దాటిన ఈ యాత్రకు 10 కోట్ల మంది హాజరయ్యారు. జనవరి 17 నాటికి వికసిత భారత్ సంకల్ప యాత్ర డాష్ బోర్డు లో పొందిపరిచిన వివరాల ప్రకారం 2.21 లక్షల గ్రామ పంచాయతీలు, 9,541 పట్టణ ప్రాంతాల్లో సాగింది, యాత్రలో 15.34 కోట్ల మంది పాల్గొన్నారు.

ప్రజల భాగస్వామ్యంతో కలిసి ముందుకు:

ఈ యాత్ర "జన్ భాగీ దారి" (ప్రజల భాగస్వామ్యం) స్ఫూర్తిని ప్రతిబింబిస్తుంది. నగరాలు, గ్రామాల్లో పర్యటిస్తున్న ఐఈసీ వ్యాన్ల ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు చేరవేయాలని ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ వ్యాన్ ల ద్వారా ప్రభుత్వ పథకాలు, సుస్థిర వ్యవసాయం, అందుబాటు ధరలో ఆరోగ్య సంరక్షణ, పారిశుధ్యం, ఆర్థిక స్వావలంబన వంటి అంశాలపై అవగాహన కల్పిస్తున్నారు.

ఆరోగ్య శిబిరాల సేవలు పొందిన 4 కోట్ల మంది

దేశవ్యాప్తంగా 2023 జనవరి 17 నాటికి నిర్వహించిన ఆరోగ్య శిబిరాలలో 4 కోట్ల మందికి పైగా స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు. మై భారత్ లో 38 లక్షలకు పైగా రిజిస్ట్రేషన్లు జరిగాయి. అందరికీ అందుబాటులో ఉండేలా 2 కోట్లకు పైగా ఆయుష్మాన్ భారత్ హెల్త్ కార్డులు జారీ అయ్యాయి. ఈ యాత్ర రెండు లక్షలకు పైగా గ్రామ పంచాయతీల పరిధిలో జరిగింది. . 2047 నాటికి అభివృద్ధి చెందిన భారతదేశాన్ని నిర్మించడానికి కృషి చేస్తామని 11 కోట్లకు పైగా ప్రజలు ప్రతిజ్ఞ తీసుకున్నారు.

ప్రతి గ్రామంపై స్పష్టమైన ప్రభావం :

ప్రతి గ్రామంపై వికసిత భారత్ సంకల్ప యాత్ర సానుకూల ప్రభావాన్ని చూపించింది. లక్షకు పైగా గ్రామ పంచాయతీల పరిధిలో ప్రజలందరికీ ఆయుష్మాన్ కార్డులు జారీ అయ్యాయి. లక్షలాది మందికి ఆరోగ్య సంరక్షణ సేవలు అందుబాటులోకి వచ్చాయి. 'హర్ ఘర్ జల్' పథకం ద్వారా స్వచ్ఛమైన నీరు ఇప్పుడు 79,000 గ్రామ పంచాయతీలకు సరఫరా అవుతోంది. , 1.38 లక్షలకు పైగా గ్రామ పంచాయతీల్లో 100% భూ రికార్డుల డిజిటలైజేషన్ పూర్తయింది. 17,000 కంటే ఎక్కువ గ్రామ పంచాయతీలు ఓడిఎఫ్ ప్లస్ స్థాయి సాధించాయి, ఇది పరిశుభ్రమైన జీవనానికి నిదర్శనం.

ప్రజల ఆకాంక్షలు, కలలు సాకారం అయ్యేందుకు సంకలప యాత్ర దోహద పడింది. ప్రతి ఇంటి ముంగిటకు పురోగతి ఫలితాలు చేరడం, సమృద్ధిని అందరూ పంచుకోవడం, అభివృద్ధి సాధికార జీవితాలను అందించడం లక్ష్యంగా సంకలప యాత్ర సాగింది. ప్రతి గ్రామ పంచాయతీ, నమోదు చేయబడిన ప్రతి లబ్ధిదారుడు, తీసుకున్న ప్రతి ప్రతిజ్ఞతో వికసిత భారత్ కలను సాకారం చేయడానికి యాత్ర భారతదేశాన్ని ఒక అడుగు ముందుకు వేసేలా సహకరించింది.

సదాశివపేట మున్సిపల్ చైర్ పర్సన్ పై అవిశ్వాసం

మెదక్, జనవరి 18: (నేటినిజం ప్రతినిధి): సదాశివపేట పట్టణానికి చెందిన బీఆర్ఎస్ పార్టీకి చెందిన మున్సిపల్ చైర్ పర్సన్ పిల్లోడి జయమ్మపై అవిశ్వాసం పెట్టాలని గురువారం 24మంది కౌన్సిలర్లు జిల్లా అడిషనల్ కలెక్టర్ కి నోటిసులు అందజేశారు. 26మంది కౌన్సిలర్లలో అవిశ్వాసానికి మద్దతు తెలిపిన 24 మంది కౌన్సిలర్లు నాశ్రీన్, రజియాబేగం, వడ్లమహేశ్వరి వీరేశం, సాతాని లలితా శ్రీశైలం, నల్ల శివలక్ష్మి, సత్యనారాయణ గౌడ్, ఓదెల రాజేశ్వరి మాణిక్రావ్, పీచ రాగడి రేణుక శివ, షహజాది బేగం, ఆకుల శివ కుమార్, రేష్మ మోబిన్, నైనావత్ శ్రీనివాస్, కంది ఇంద్ర మోహన్ గౌడ్, ముంతాజ్ బేగం, కొవ్వూరి లక్ష్మీప్రసన్న శంకర్ గౌడ్, అపర్ణ పాటిల్, కోఆప్షన్ సభ్యులు కోడూరు అంజయ్య, సయ్యద్ అబ్దుల్ కలాం, తదితరులు ఉన్నారు.

సంక్రాంతి సందర్భంగా పమెంకాప్ మానసిక వికలాంగుల విద్యాలయంలో అన్నదానం

హైదరాబాద్ జనవరి 18 (ఎక్స్ ప్రెస్ న్యూస్);బిట్ల నరసింహ రావు ఫౌండేషన్ ,టాటా మణి ఛారిటబుల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యం లో సంక్రాంతి పర్వదినం పురస్కరించుకొని సికింద్రాబాద్ లోని ఖార్ఖానా లో గల పమెంకాప్ మానసిక వికలాంగుల విద్యాలయం లో 100 మంది మానసిక వికలాంగుల విద్యార్థులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ కార్యక్రమం లో బిట్ల నరసింహ రావు ఫౌండేషన్ సుజాత, టాటా మణి ఛారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ చైర్‌పర్సన్ లయన్ డా.కాకుమాను జ్యోతి,సభ్యులు కొమ్ము ప్రవీణ్ కుమార్, బి.ప్రేమలత, పుల్లా కవిత, శాంత కుమారి, కొండల రావు,కడారి అన్నపూర్ణ యాదవ్, జగదాంబ గారిపర్తి, పరిమళ సింగర్, చార్టబుల్ ట్రస్ట్ సభ్యులు పాల్గొనారు

మహేష్ కుమార్ గౌడ్ ని సన్మానించిన జిల్లా కాంగ్రెస్ నేతలు

నిజామాబాద్, జనవరి 18: తెలంగాణ రాష్ట్రంలో జరిగే ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ప్రకటించిన మహేష్ కుమార్ గౌడ్ ని జిల్లా కాంగ్రెస్ నాయకులు సన్మానించారు. గురువారం కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు సోనియా గాంధీ, ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే తెలంగాణ రాష్ట్రంలో జరిగే ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులుగా నిజామాబాద్ జిల్లా వాస్తవ్యులు మహేష్ కుమార్ గౌడ్ ని నియమించిన సందర్భంగా బోధన్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డి, మాజీ ప్రభుత్వ విప్ ఈరవత్రి అనిల్, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డిలు మహేష్ కుమార్ గౌడ్ ని సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో పీసీసీ ఉపాధ్యక్షులు తహెర్ బిన్

లబ్ధిదారులకు గ్రూప్ యాక్సిడెంట్ ఇన్సూరెన్స్ స్కీమ్ (జీఏఐఎస్) చెక్కులను పంపిణీ చేసిన కేంద్ర మంత్రి

న్యూఢిల్లీ, జనవరి 18:హైబ్రీడ్ మోడ్లో ఫిషరీస్ మరియు అక్వాకల్చర్ ఇన్సూరెన్స్ అంశంపై న్యూఢిల్లీలోని పీయూఎస్ఏ(పుసా)లో ఈరోజు కేంద్ర మత్స్య, పశుసంవర్ధక ఉ పాడిపరిశ్రమ శాఖ మంత్రి శ్రీ పర్షోత్తమ్ రూపాల అధ్యక్షతన జాతీయ సదస్సు జరిగింది. గుర్తింపు పొందిన లబ్ధిదారులకు ఒక్కొక్కరికి రూ.5 లక్షల చొప్పున గ్రూప్ యాక్సిడెంట్ ఇన్సూరెన్స్ స్కీమ్ (జీఏఐఎస్) చెక్కులను కేంద్ర మంత్రి పంపిణీ చేశారు. ఫిషరీస్ విభాగం కార్యదర్శి అభిలాక్ష్ లిఖి, సంయుక్త కార్యదర్శి సాగర్ మెహ్రో, నీతు కుమారి ప్రసాద్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా కేంద్ర మత్స్య, పశుసంవర్ధక ఉ పాడిపరిశ్రమ శాఖ మంత్రి శ్రీ పర్షోత్తమ్ రూపాల మాట్లాడుతూ.. నౌకా బీమా పథకాల కోసం మార్గదర్శకాలను సిద్ధం చేయడంపై తమ సూచనలు మరియు ఇన్పుట్లతో ముందుకు రావాలని వాటాదారులందరికీ పిలుపునిచ్చారు. గ్రూప్ యాక్సిడెంట్ ఇన్సూరెన్స్ స్కీమ్ (జీఏఐఎస్) చాలా విజయవంతమైందని, మత్స్యకారుల సమాజంలో పంటల బీమా, నౌకల బీమా విషయంలో కూడా ఇదే విజయం సాధించాలని ఆయన అన్నారు. కొత్త పథకాలను రూపొందించేటప్పుడు వాతావరణ మార్పుల వల్ల తలెత్తే సమస్యలను కూడా పరిగణనలోకి తీసుకోవాలని మంత్రి అన్నారు. భాగస్వామ్య దారులందరినీ చైతన్యవంతం చేయడంలో ఎంతో దోహదపడేలా సదస్సును నిర్వహించడంపై మంత్రి పర్షోత్తమ్ రూపాల సంబంధిత శాఖను అభినందించారు.

తెలంగాణలోని వివిధ జిల్లాలకు చెందిన గ్రూప్ యాక్సిడెంట్ ఇన్సూరెన్స్ స్కీమ్ (జీఏఐఎస్)లబ్ధిదారులు జి సుజాత, శ్రీమతి జి. పార్వతి, జి. శ్రీకాంత్, శ్రీ ఎం. ప్రశాంత్, శ్రీమతి జి. నాగమణి మరియు శ్రీమతి లబ్ధిదారులకు ఒక్కొక్కరికి రూ. 5 లక్షల గ్రూప్ యాక్సిడెంట్ ఇన్సూరెన్స్ స్కీమ్ (జీఏఐఎస్) చెక్కులను కేంద్ర మంత్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు లబ్ధిదారులతో మంత్రి సంభాషించారు.

జమ్మూ కశ్మీర్ నుండి శ్రీమతి బిమ్లా దేవి, అస్సాం నుండి శ్రీమతి గీత, అండమాన్ మరియు నికోబార్ నుండి ఊర్వశి తదితర లబ్ధిదారులతో మంత్రి సంభాషించి వారి అభిప్రాయాలను కూడా తెలుసుకున్నారు. లబ్ధిదారులు బీమాను పొందే ప్రక్రియను సజావుగా మరియు అవాంతరాలు లేని విధంగా ఉండడాన్ని మంత్రి ప్రశంసించారు. సంభాషణలో భాగంగా విల్లాపురం జిల్లాలో రొయ్యల పెంపకాన్ని చేపడుతున్న భరణి, ప్రసన్నలు వ్యవసాయ పంటల బీమా పథకం రొయ్యల పెంపకంలో వచ్చే నష్టాలను తగ్గించడంలో కీలక పాత్ర పోషించిందని పేర్కొన్నారు. అంతేకాకుండా సదస్సు సందర్భంగా వివిధ రాష్ట్రాలకు చెందిన మత్స్యకారులు, చేపల పెంపకందారులైన పలువురు రైతుల నందేహాలను కూడా సదస్సు సందర్భంగా కేంద్ర మంత్రి ప్రస్తావించారు.

ఫిషరీస్ విభాగం కార్యదర్శి డాక్టర్ అభిలాక్ష్ లిఖి మాట్లాడుతూ.. జపాన్ మరియు ఫిలిప్పీన్స్ వంటి ఇతర దేశాలలో మత్స్యకారుల విజయవంతమైన బీమా నమూనాలను డిపార్ట్మెంట్ అధ్యయనం చేస్తుందని మరియు వారి అనుభవాలను స్థానిక పరిస్థితులకు అనుగుణంగా మార్చుకుంటామని తెలిపారు. కంపెనీల నుండి నౌకా బీమా పథకాలను ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని మరియు అటువంటి పథకాలకు సాధారణ పారామితులపై పని చేయడానికి ఒక కమిటీని ఏర్పాటు చేసినట్లు కూడా లిఖి నొక్కిచెప్పారు. మత్స్యకార కమ్యూనిటీకి నమ్మకం లోటును తొలగించేందుకు పంటల బీమా కింద పథకాలను సమీక్షిస్తున్నట్లు చెప్పారు. గ్రూవ్ యాక్సిడెంట్ ఇన్సూరెన్స్ స్కీమ్ (జీఏఐఎస్) అనేది 'ప్రధాన్ మంత్రి మత్స్య సంపద యోజన' (పీఎంఎంఎస్వై) కింద అత్యంత పురాతనమైన మరియు అత్యంత విజయవంతమైన పథకం అని కార్యదర్శి అభిలాక్స్ లిఖి పేర్కొన్నారు.

మత్స్యశాఖ(జలవనరుల) సంయుక్త కార్యదర్శి సాగర్ మెహ్రో మాట్లాడుతూ... మత్స్యరంగం యొక్క స్థిరత్వం, మత్స్యకారుల జీవనోపాధిని ప్రోత్సహించడానికి చేపడుతున్న బీమా మరియు రిస్క్ మేనేజ్మెంట్ కోసం డి పార్ట్మెంట్ ఆధ్వర్యంలో అమలవుతున్న పథకాలు మరియు కార్యక్రమాలను స్పృశించారు. మత్స్య రంగంలోని నష్టాల మరియు అవకాశాలను కూడా సాగర్ మెహ్రో హైలైట్ చేశారు. మత్స్యకారులు మరియు చేపల పెంపకందారులలో బీమా ప్రయోజనాల గురించి అవగాహనను వ్యాప్తి చేయాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు. బీమా కవరేజీ యొక్క ప్రాముఖ్యతపై వారి అవగాహనను పెంపొందించడానికి సామర్థ్యాన్ని పెంపొందించే కార్యక్రమాలు, ఆర్థిక అక్షరాస్యత వంటి కార్యక్రమాలను అమలు చేయడం గురించి ప్రస్తావించారు.

పరిశ్రమ నిపుణులు శ్రీమతి. సుచిత్ర ఉపరే, సైంటిస్ట్ షినోజ్ పరప్పురతు ఫిషరీ కోఆర్డినేటర్ సీఏఎఫ్ఐఎస్ఎస్ఎఫ్ నెట్వర్క్, ఫుడ్ అండ్ అగ్రికల్చర్ ఆర్గనైజేషన్, న్యూయార్క్, యూఎఫ్ఎ, రిసోర్స్ అసెస్మెంట్, ఎకనామిక్స్ ఉ ఎక్స్టెన్షన్ డివిజన్ (ఎఫ్ఆర్ఏఈఈడీ) ఉ నోడల్ ఆఫీసర్, సీనియర్ మరియు డాక్టర్ టి రవిశంకర్, ప్రిన్సిపల్ సైంటిస్ట్ ఉ ఎస్ఐసీ, ఎస్ఎస్టీ, ఐసీఏఆర్ –సెంట్రల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ బ్రాకిష్ వాటర్ ఆక్వాకల్చర్, చెన్నై, తమిళనాడుకు సంబంధించిన ముఖ్యమైన అంశాలను పంచుకున్నారు. బీమా మరియు ఫిషరీస్/ఆక్వాకల్చర్లో గ్లోబల్ అనుభవాలు మరియు ఉత్తమ పద్ధతులు, భారతదేశంలో మెరైన్ ఫిషరీస్ ఇన్సూరెన్స్ మరియు రొయ్యల బీమా అవకాశాలు, వివిధ పంటల బీమా అవకాశాలు మొదలైన కీలక అంశాలను స్పృశించారు.

ఈ సందర్భంగా ఐసిఐసిఐ లాంబార్డ్ జనరల్ ఇన్సూరెన్స్ కో లిమిటెడ్ మరియు ఓరియంటల్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్తో సహా ప్రైవేట్ బీమా సంస్థల ప్రమేయం కనిపించింది. ఐసీఐసీఐ లాంబార్డ్ జనరల్ ఇన్సూరెన్స్ కో లిమిటెడ్లో సీనియర్ మేనేజర్ శుభం పాటియాల్, బీమా పరిగణనలకు అవసరమైన కీలకమైన పారామితులను వివరిస్తూ.. పారామెట్రిక్ బీమా పలు కీలక విషయాలను వివరించారు. ఓరియంటల్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ జనరల్ మేనేజర్ శ్రీమతి. మీరా పార్థసారథి, ఫిషరీస్లో బీమా ద్వారా రిస్క్ మిటిగేషన్ మేనేజ్మెంట్ అనే అంశాన్ని పరిశీలించారు. మత్స్య రంగానికి అనుగుణంగా బీమా ఉత్పత్తులను అభివృద్ధి చేయడంలో సీఐబీఏతో కలిసి చేస్తున్న కృషిని ఆమె నొక్కి చెప్పారు.

ఆక్వాకల్చర్ ఉ వెస్సెల్స్ ఇన్సూరెన్స్ కాన్ఫరెన్స్ బీమాతో పాటు మత్స్య రంగంలోని విభిన్న వాటాదారులను ఈ సదస్సు నిమగ్నం చేసింది. ఈ ఈవెంట్ అన్ని మత్స్య పరిశ్రమల బీమా సంబంధిత వాటాదారుల మధ్య భాగస్వామ్యాన్ని పెంపొందించడం, సహకార కార్యక్రమాలు, ఉత్తమ అభ్యాసాలు మరియు ఆవిష్కరణలను ప్రోత్సహించడం, పరిశోధన మరియు అభివృద్ధిలో లక్ష్యాలను నిర్దేశించడం, ప్రభావవంతమైన అనుభవాలు మరియు విజయ కథల ద్వారా బీమా కవరేజీని స్వీకరించడానికి రైతులు మరియు మత్స్యకారులను ప్రోత్సహించడం మరియు మత్స్యకారుల స్వీకరణ రేట్లను పెంచడం, అవగాహనను పెంపొందించడం ద్వారా మత్స్యకారుల సంఘంలో బీమా సంస్కృతి విస్తరించడానికి ఈ సదస్సు సాక్ష్యంగా నిలిచింది.

మత్స్యకారులు, మత్స్యకారుల ప్రయోజనాలను పరిరక్షించడంపై అవగాహన కల్పించడంతోపాటు మత్స్య రంగంలోని వివిధ వాటాదారులు, బీమా కంపెనీలు, బీమా మధ్యవర్తులు, ఆర్థిక సంస్థలతో ఉత్పాదక చర్చలు జరపాల్సిన అవసరాన్ని గుర్తించి మత్స్యశాఖ ఈ జాతీయ సదస్సును నిర్వహించింది. ఈ ఈవెంట్లోని చర్చలు.. మత్స్యకారులు మరియు ఆక్వాకల్చర్ రైతులకు బీమా ప్యాకేజీలను మరింత సరసమైనదిగా మరియు ఆకర్షణీయంగా చేసే విస్తృత అమలు ఫ్రేమ్వర్క్, సహకార కృషి మరియు వినూత్న పరిష్కారాలను (ప్రోత్సాహకాలు, ఉత్పత్తి ఆవిష్కరణ మొదలైనవి) అభివృద్ధి చేయడంలో సహాయపడుతుంది.

ఎఫ్ఏఓ అధికారులు, సీఎంఎఫ్ఆర్ఐ మరియు సీఐబీఏ నుండి శాస్త్రవేత్తలు, ఐసీఐసీఐ లాంబార్డ్, ఓరియంటల్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్, మత్స్యఫెడ్, కేరళ మరియు ది న్యూ ఇండియా అస్యూరెన్స్ కో.లిమిటెడ్ నుండి ప్రతినిధితో సహా పరిశ్రమ నిపుణులు మరియు పరిశోధకులతో కూడా చర్చలు జరిగాయి. మత్స్య బీమా పొందడంలో ఎదురవుతున్న సవాళ్లకు సంబంధించి రైతులు మరియు మత్స్యకార సంఘాలు తమ అనుభవాన్ని పంచుకున్నారు.

కాన్ఫరెన్స్లో పాల్గొన్నవారిలో చేపల రైతులు మరియు మత్స్యకారులు, మత్స్య సహకార సంఘాలు మరియు ఉత్పత్తి సంస్థలు, మత్స్య నిర్వహణలో పాలుపంచుకున్న రాష్ట్రాలు/కేంద్ర పాలిత ప్రాంతాల ప్రభుత్వ అధికారులు, పరిశోధకులు ఉ విద్యావేత్తలు, కృషి వికాస కేంద్రాలు, బీమా కంపెనీలు మరియు ఆర్థిక సంస్థ, ట్రేస్బిలిటీ ఉ సర్టిఫికేషన్ సర్వీస్ ప్రొవైడర్లు మొదలైనవారు ఉన్నారు. సంబంధిత గ్రామ పంచాయతీలు, కృషి విజ్ఞాన కేంద్రం (కెవికెలు), మత్స్య విశ్వవిద్యాలయాలు మరియు కళాశాలలు, రాష్ట్రాలు/కేంద్ర పాలిత ప్రాంతాల డిఓఎఫ్ అధికారులు మొదలైన వాటి నుండి విస్తృతమైన ప్రజల భాగస్వామ్యం ఈ సదస్సులో కనిపించింది. వీసీ (వీడియో కాన్ఫరెన్సింగ్) ద్వారాఈ సదస్సు నిర్వహించబడింది. కాన్ఫరెన్స్లో మొత్తం 6850 (వ్యక్తిగతం 350, మరియు వర్చువల్-6500) పాల్గొన్నారు. మొత్తం కమ్యూనిటీ ప్రయోజనం కోసం మత్స్య రంగంలో బీమా పరిధిని పటిష్టం చేయడానికి మరియు విస్తరించడానికి ఒక సమగ్ర విధానాన్ని కాన్ఫరెన్స్ వివరించింది.

చేపల పెంపకం మరియు ఆక్వాకల్చర్ ఆహారం, పోషణ, ఉపాధి, ఆదాయం మరియు విదేశీ మారకద్రవ్యానికి ముఖ్యమైన వనరులు. ఈ రంగం ప్రాథమిక స్థాయిలో 3 కోట్ల కంటే ఎక్కువ మంది మత్స్యకారులు మరియు మత్స్యకారులకు జీవనోపాధి, ఉపాధి మరియు వ్యవస్థాపకతను అందిస్తుంది మరియు విలువ గొలుసుతో పాటు అనేక లక్షల మంది. ప్రపంచ చేపల ఉత్పత్తిలో 8% వాటాతో భారతదేశం 3వ అతిపెద్ద చేపలను ఉత్పత్తి చేసే దేశం. గత తొమ్మిదేళ్లలో, భారత ప్రభుత్వం దేశంలో మత్స్య మరియు ఆక్వాకల్చర్ రంగం యొక్క సమగ్ర అభివృద్ధికి పరివర్తన కార్యక్రమాలు చేపట్టింది.

మత్స్య రంగం భారతదేశ ఆర్థిక వ్యవస్థకు కీలకమైన సహకారాన్ని అందిస్తుంది, లక్షలాది మందికి జీవనోపాధిని అందిస్తుంది. ఈ రంగంలో సుస్థిరమైన మరియు బాధ్యతాయుతమైన అభివృద్ధిని పెంపొందించడానికి, భారత ప్రభుత్వం మే 2020లో 'ప్రధాన్ మంత్రి మత్స్య సంపద యోజన' (పీఎంఎంఎస్వై)ని ప్రవేశపెట్టింది. చేపల ఉత్పత్తి, పంటకోత అనంతర మౌలిక సదుపాయాలు, ట్రేస్బిలిటీలో ఉన్న క్లిష్టమైన అంతరాలను పరిష్కరించడం ద్వారా నీలి విప్లవాన్ని ఉత్ప్రేరకపరచడం ఈ చొరవ లక్ష్యం.., మరియు మత్స్యకారుల సంక్షేమం. నేషనల్ ఫిషరీస్ డెవలప్మెంట్ బోర్డ్ (ఎన్ఎఫ్డీబీ) భీమా పథకాలతో సహా పీఎంఎంఎస్వై అమలు కోసం నోడల్ ఏజెన్సీగా నియమించబడింది. దాని ప్రాముఖ్యత ఉన్నప్పటికీ, మత్స్య రంగం ప్రకృతి వైపరీత్యాలు మరియు మార్కెట్ హెచ్చుతగ్గులు వంటి దుర్బలత్వాలను ఎదుర్కొంటుంది, ఇవి పాల్గొన్న వారి శ్రేయస్సును ప్రతికూలంగా ప్రభావితం చేస్తాయి.

సాంప్రదాయిక మత్స్యకారులను ప్రకృతి వైపరీత్యాల సమయంలో చేపల పెంపకానికి సంబంధించిన ప్రమాదాల నుండి రక్షించాల్సిన అవసరం ఉంది. ఈ దిశగా, సముద్ర మత్స్యకారుల మత్స్యకారులకు మరియు మత్స్యకారులకు బీమా రక్షణ కోసం సహాయం పీ ఎంఎంఎస్వై కింద అందించబడింది. అయినప్పటికీ, ట్రెండింగ్ సవాళ్లు– నావిగేషనల్ ప్రమాదాలు, వృద్ధాప్య విమానాలు మరియు నిర్వహణ సమస్యలు, విపత్తు సంఘటనలు మొదలైనవి.

భారతదేశంలో ఆక్వాకల్చర్ వ్యాధులు, విపరీతమైన వాతావరణ సంఘటనలు మరియు మార్కెట్ హెచ్చుతగ్గుల వంటి వివిధ ప్రమాదాలకు గురవుతుంది. ఆక్వాకల్చర్ పరిశ్రమ యొక్క డైనమిక్ స్వభావం కారణంగా ఈ నష్టాలను అంచనా వేయడం మరియు నిర్వహించడం సవాలుగా ఉంటుంది. పైలట్ ఆక్వా కల్చర్ పంటల బీమా పథకంలో కేవలం ప్రాథమిక బీమా కల్పించడంతోపాటు వ్యాధులతో సహా సమగ్రంగా అందించకపోవడంతో రైతులు పెద్దగా ఆసక్తి చూపలేదు. ఆక్వాకల్చర్ పంట నష్టంపై బీమా కంపెనీల వద్ద లెగసీ డేటా లేదు. బీమా కంపెనీలు ఆక్వా పంటల విస్తృత కవరేజీని బీమా చేయాలని ఆశించినప్పటికీ, ఉత్పత్తి ఖరీదైనది అయినందున ప్రస్తుతం దాని ఆమోదయోగ్యం తక్కువగా ఉంది. చాలా మంది ఆక్వాకల్చర్ ఆపరేటర్లకు బీమా ప్రయోజనాల గురించి తెలియకపోవచ్చు లేదా అందుబాటులో ఉన్న ఉత్పత్తుల గురించి అవగాహన లేకపోవచ్చు. బీమా కంపెనీలకు రీఇన్సూరెన్స్ సపోర్ట్ చాలా అవసరం.

శివసేన తెలంగాణ రాష్ట్ర ప్రధన కార్యదర్శి ఏ సుదర్శన్‌కు శ్రీ రామ యజ్ఞం ఆహ్వానం

హైదరాబాద్ జనవరి 18 (ఎక్స్ ప్రెస్ న్యూ స్); అయోధ్య రామాలయ ప్రారంభం బాల రాముని విగ్రహ ప్రతిష్ఠ సందర్భంగా హైదరాబాద్ నగరంలో రామాయణ ప్రవచకుల మార్గ నిర్దేశంలో శ్రీరామ యజ్ఞంతో పాటు శ్రీరామనామ కేసరి హనుమాన్ నమ జపాలు తదితర ఆధ్యాత్మిక కార్యక్రమాలు జరుగుతున్నాయి. అదృష్టం కొద్ది మన జీవితాలలో లభించిన ప్రత్యేక సందర్భంలో జరిగే పుణ్య కార్యక్రమం లో పాల్గొని తారక రాముని ఆశీర్వాదములు టి ప్రసాదాలు అందుకోండి అంటూ తనకు ఆహ్వానం అందటం ఆనందం గాఉందని శివసేన తెలంగాణ రాష్ట్ర ప్రధన కార్య దర్శి ఏ సుదర్శన్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమ లో నెలాంటి మధు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

గజ్వేల్‌లో కెసిఆర్‌ను ఓడించేందుకు విపక్షాలు కుట్ర - హరీష్ రావు

మెదక్, జనవరి 18: (నేటినిజం ప్రతినిధి):గజ్వేల్ లో కేసీఆర్ ని ఓడించడానికి చాలా కుట్రలు జరిగాయని, అందుకోసం 154 నామినేషన్లు వేయించాలరి చూశారని అన్నారు మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు .. గజ్వేల్ లో నేడు జరిగిన బిఆర్ఎస్ పార్టీ కృతజ్ఞత సభలో ఆయన మాట్లాడుతూ.. గతంలో కేటీఆర్ దావోస్ కి వెళ్తే దండగ అన్నారని.. ఇప్పుడు మీరెందుకు వెళ్లారు అని ఆయన ప్రశ్నించారు. ఇంకో 15 రోజుల్లో గజ్వేల్ క్యాంపు ఆఫీస్ కి మాజీ సీఎం కేసీఆర్ వస్తారన్నారు..

కర్ణాటకలో 5 గ్యారెంటీలు అమలు కావట్లేలేదని, .. అక్కడ ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఓడిపోతున్నది అని సర్వేలు చెబుతున్నాయన్నారు..ఇక్కడ కూడా హామీలు అమలు చేయకుంటే హస్తం పార్టీకి ఘోర ఓటమి తప్పదన్నారు..

.

కేసీఆర్ గజ్వేల్ ని అభివృద్ధి చేస్తే కాంగ్రెస్ వాళ్లు బీఆర్ఎస్ కార్యకర్తలపై కేసులు పెడుతున్నారని ఆరోపించారు?. పీఏసీఎస్ చైర్మన్లు, ఎంపీపీ, మున్సిపల్ చైర్మన్ లని బెదిరించి అక్రమ కేసులు పెడుతున్నారు అని హరీష్ రావు అన్నారు.

కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి ఎన్నో హామీలు ఇచ్చింది అని అన్నారు. చాల హామీలు ఇంకా అమలు కాలేదన్నారు.. .. నిరుద్యోగ భృతిపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అసెంబ్లీలో అబద్ధాలు చెప్పారన్నారు.. .. ప్రగతి భవన్ లో 250 రూములు, స్విమ్మింగ్ పూల్స్ ఉన్నాయి అని ప్రచారం చేశారని, ఇప్పుడు అక్కడ ఏమున్నాయో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు.. కార్యకర్తలపై కేసులు పెడితే తాను వారి తరపున పోరాడుతానని ఆయన పేర్కొన్నారు. తనకు పోలీస్ స్టేషన్ లు , పోరాటాలు కొత్త కాదని చెప్పారు.. బీఆర్ఎస్ హయాంలో మంజూరు చేసిన పనులను కాంగ్రెస్ పార్టీ ఆపేస్తుంది అని హరీష్ రావు ఆరోపించారు.

జాతీయ వర్క్‌షాప్‌కు 24 రాష్ట్రాలు మరియు యుటిల నుండి 800 మందికి పైగా పాల్గొనే అవకాశం ఉంది

న్యూఢిల్లీ, జనవరి 18:ఆంధ్ర ప్రదేశ్లోని తిరుపతిలో 2024 జనవరి 18వ తేదీన ఆరోగ్యవంతమైన రేపటి దిశగా ఆరోగ్యకరమైన గ్రామంపై మూడు రోజుల జాతీయ వర్క్షాప్ను పంచాయితీ రాజ్ శాఖ సహాయ మంత్రి శ్రీ కపిల్ మోరేశ్వర్ పాటిల్ ప్రారంభించనున్నారు. ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి మరియు పంచాయతీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శ్రీ బూడి ముత్యాల నాయుడు, పంచాయతీరాజ్ మంత్రిత్వ శాఖ కార్యదర్శి శ్రీ వినేక్ భరద్వాజ్ మరియు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కె.ఎన్. జవహర్ రెడ్డి కూడా పాల్గొంటారు.

పంచాయితీ రాజ్ మంత్రిత్వ శాఖ, ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ పంచాయితీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖతో సన్నిహిత సహకారంతో 2024, జనవరి,18వ తేదీ నుండి 20వ తేదీ వరకు ఆరోగ్యకరమైన గ్రామం అనే థీమ్ 2పై నేపథ్య విధానాలను అనుసరించడం ద్వారా గ్రామ పంచాయతీలలో స్థిరమైన అభివృద్ధి లక్ష్యాల స్థానికీకరణపై ఈ జాతీయ వర్క్షాప్ను నిర్వహిస్తోంది.

శ్రేష్ఠమైన వ్యూహాలు, విధానాలు, కన్వర్జెంట్ చర్యలు మరియు వినూత్న సమీకరణాలను అభిసరణ చర్యల ప్రదర్శన; ఉత్తమ పద్ధతులు; ఆరోగ్య ప్రమాణాలను పర్యవేక్షించడంలో పంచాయతీల పాత్ర, అంటువ్యాధులు , అంటని వ్యాధుల నివారణ చర్యలు మరియు గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక లో గ్రామ ఆరోగ్య ప్రణాళికను ఏకీకృతం చేయడం వర్క్షాప్ యొక్క ప్రధాన లక్ష్యం.

ఆరోగ్యకరమైన గ్రామం యొక్క విభిన్న అంశాలపై పరస్పర చర్చల కోసం పాల్గొనే రాష్ట్రాలు/యుటిలతో విభిన్న వర్కింగ్ గ్రూపులు ఏర్పాటు చేయబడతాయి. పోషకాహార లోపం, జీవనశైలి వ్యాధులు, వెక్టార్ జనన వ్యాధులు, ముఖ్యమైన ఆరోగ్య సూచికలు మరియు నాణ్యమైన ఆరోగ్య సేవలను అందుబాటులోకి తీసుకురావడంలో పీ ఆర్ ఐ ల పాత్ర వంటి వివిధ ప్రోత్సాహక, నివారణ చర్యల ద్వారా ఆరోగ్యకరమైన గ్రామాన్ని రూపొందించడానికి వ్యూహాలు, విధానాలు మరియు రోడ్ మ్యాప్పై ప్రదర్శన అంతర్దృష్టులను అందిస్తుంది.అంటువ్యాధులు , అంటని వ్యాధుల నివారణ చర్యలలో గ్రామ పంచాయతీ పాత్ర వంటి అంశాలు; నాణ్యమైన ఆరోగ్య సంరక్షణ సేవల లభ్యత మరియు ప్రాప్యత; మహిళలు, పిల్లలు మరియు కౌమారదశలో ఉన్నవారిలో పోషకాహార లోపం సమస్యలను పరిష్కరించడం; వృద్ధులు మరియు ప్రత్యేక అవసరాలు ఉన్న వ్యక్తుల కోసం ఉపశమన సంరక్షణ; జీవనశైలి వ్యాధుల (హైపర్ టెన్షన్/ డయాబెటిస్/ ఆస్తమా మొదలైనవి); మత్తు పదార్థాల దుర్వినియోగం, సారాయి , మద్యం మరియు పొగాకు యొక్క హానికరమైన వినియోగం మరియు లింగిక మరియు పునరుత్పత్తి ఆరోగ్య సంరక్షణ సేవలు మరియు కుటుంబ నియంత్రణతో సహా మాదకద్రవ్య దుర్వినియోగం యొక్క నివారణ మరియు చికిత్స వంటి వాటిలో గ్రామ పంచాయతీల పాత్ర కార్యక్రమం సందర్భంగా చర్చించబడుతుంది.

ఈ వర్క్షాప్ సహకారం, విజ్ఞానాన్ని పంచుకోవడం మరియు ఆరోగ్యకరమైన రేపటిని నిర్మించడానికి వ్యూహరచన కోసం ఒక ప్రత్యేకమైన వేదికను అందిస్తుంది. సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు (ఎల్ఎస్డీజీ) స్థానికీకరించడం మరియు అట్టడుగు స్థాయిలో నిర్దిష్ట సవాళ్లు మరియు అవకాశాలను పరిష్కరించడం లక్ష్యంగా పెట్టుకుంది. ఎల్ ఎస్ డీ జీ ల థీమ్ 2 అంటే ఆరోగ్యకరమైన గ్రామఆరోగ్యం మరియు శ్రేయస్సుకు ప్రాధాన్యతనిస్తూ గ్రామాల సమగ్ర అభివృద్ధిపై దృష్టి పెడుతుంది.

పంచాయతీరాజ్ మంత్రిత్వ శాఖ అదనపు కార్యదర్శి డాక్టర్ చంద్ర శేఖర్ కుమార్, ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం పంచాయతీరాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శ్రీ బుడితి రాజశేఖర్, జాయింట్ సెక్రటరీ, ఎం ఓ పీ ఆర్ శ్రీ వికాస్ ఆనంద్, ఆర్ డీ ఉ పీ ఆర్ శాఖ కమిషనర్, ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం శ్రీమతి ఎ. సూర్య కుమారి మరియు ఇతర ప్రముఖులు మరియు పంచాయతీ ప్రతినిధులు కూడా జాతీయ వర్క్షాప్లో పాల్గొంటారు. భారత ప్రభుత్వం మరియు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాల ప్రధాన కార్యదర్శి డాక్టర్ కె.ఎన్. జవహర్ రెడ్డి కూడా పాల్గొంటారు.

పంచాయతీ రాజ్ మంత్రిత్వ శాఖ, ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ పంచాయితీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖతో సన్నిహిత సహకారంతో 2024, జనవరి,18వ తేదీ నుండి 20వ తేదీ వరకు ఆరోగ్యకరమైన గ్రామం అనే థీమ్ 2పై నేపథ్య విధానాలను అనుసరించడం ద్వారా గ్రామ పంచాయతీలలో స్థిరమైన అభివృద్ధి లక్ష్యాల స్థానికీకరణపై ఈ జాతీయ వర్క్షాప్ను నిర్వహిస్తోంది.

శ్రేష్ఠమైన వ్యూహాలు, విధానాలు, కన్వర్జెంట్ చర్యలు మరియు వినూత్న సమీకరణాలను అభిసరణ చర్యల ప్రదర్శన; ఉత్తమ పద్ధతులు; ఆరోగ్య ప్రమాణాలను పర్యవేక్షించడంలో పంచాయతీల పాత్ర, అంటువ్యాధులు , అంటని వ్యాధుల నివారణ చర్యలు మరియు గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక లో గ్రామ ఆరోగ్య ప్రణాళికను ఏకీకృతం చేయడం వర్క్షాప్ యొక్క ప్రధాన లక్ష్యం.

ఆరోగ్యకరమైన గ్రామం యొక్క విభిన్న అంశాలపై పరస్పర చర్చల కోసం పాల్గొనే రాష్ట్రాలు/యుటిలతో విభిన్న వర్కింగ్ గ్రూపులు ఏర్పాటు చేయబడతాయి. పోషకాహార లోపం, జీవనశైలి వ్యాధులు, వెక్టార్ జనన వ్యాధులు, ముఖ్యమైన ఆరోగ్య సూచికలు మరియు నాణ్యమైన ఆరోగ్య సేవలను అందుబాటులోకి తీసుకురావడంలో పీ ఆర్ ఐ ల పాత్ర వంటి వివిధ ప్రోత్సాహక, నివారణ చర్యల ద్వారా ఆరోగ్యకరమైన గ్రామాన్ని రూపొందించడానికి వ్యూహాలు, విధానాలు మరియు రోడ్ మ్యాప్పై ప్రదర్శన అంతర్దృష్టులను అందిస్తుంది.అంటువ్యాధులు , అంటని వ్యాధుల నివారణ చర్యలలో గ్రామ పంచాయతీ పాత్ర వంటి అంశాలు; నాణ్యమైన ఆరోగ్య సంరక్షణ సేవల లభ్యత మరియు ప్రాప్యత; మహిళలు, పిల్లలు మరియు కౌమారదశలో ఉన్నవారిలో పోషకాహార లోపం సమస్యలను పరిష్కరించడం; వృద్ధులు మరియు ప్రత్యేక అవసరాలు ఉన్న వ్యక్తుల కోసం ఉపశమన సంరక్షణ; జీవనశైలి వ్యాధుల (హైపర్ టెన్షన్/ డయాబెటిస్/ ఆస్తమా మొదలైనవి); మత్తు పదార్థాల దుర్వినియోగం, సారాయి , మద్యం మరియు పొగాకు యొక్క హానికరమైన వినియోగం మరియు లింగిక మరియు పునరుత్పత్తి ఆరోగ్య సంరక్షణ సేవలు మరియు కుటుంబ నియంత్రణతో సహా మాదకద్రవ్య దుర్వినియోగం యొక్క నివారణ మరియు చికిత్స వంటి వాటిలో గ్రామ పంచాయతీల పాత్ర కార్యక్రమం సందర్భంగా చర్చించబడుతుంది.

ఈ వర్క్షాప్ సహకారం, విజ్ఞానాన్ని పంచుకోవడం మరియు ఆరోగ్యకరమైన రేపటిని నిర్మించడానికి వ్యూహరచన కోసం ఒక ప్రత్యేకమైన వేదికను అందిస్తుంది. సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు (ఎల్ఎస్డీజీ) స్థానికీకరించడం మరియు అట్టడుగు స్థాయిలో నిర్దిష్ట సవాళ్లు మరియు అవకాశాలను పరిష్కరించడం లక్ష్యంగా పెట్టుకుంది. ఎల్ ఎస్ డీ జీ ల థీమ్ 2 అంటే ఆరోగ్యకరమైన గ్రామఆరోగ్యం మరియు శ్రేయస్సుకు ప్రాధాన్యతనిస్తూ గ్రామాల సమగ్ర అభివృద్ధిపై దృష్టి పెడుతుంది.

పంచాయతీరాజ్ మంత్రిత్వ శాఖ అదనపు కార్యదర్శి డాక్టర్ చంద్ర శేఖర్ కుమార్, ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం పంచాయతీరాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శ్రీ బుడితి రాజశేఖర్, జాయింట్ సెక్రటరీ, ఎం ఓ పీ ఆర్ శ్రీ వికాస్ ఆనంద్, ఆర్ డీ ఉ పీ ఆర్ శాఖ కమిషనర్, ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం శ్రీమతి ఎ. సూర్య కుమారి మరియు ఇతర ప్రముఖులు మరియు పంచాయతీ ప్రతినిధులు కూడా జాతీయ వర్క్షాప్లో పాల్గొంటారు. భారత ప్రభుత్వం మరియు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాల ప్రధాన కార్యదర్

ఈనెల 28న కరీంనగర్‌కు అమిత్ షా రాక

-నా బలం- బలగం మీరే
-బీజేపీని గెలిపిస్తేనే తెలంగాణకు కేంద్రం అదనపు నిధులు
-మోదీ ప్రభుత్వ విజయాలను, అందించిన నిధుల వివరాలను జనంలోకి తీసుకెళ్లండి
- బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్

కరీంనగర్, జనవరి 18:(నేటి నిజం ప్రతినిధి) కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ఈనెల 28న కరీంనగర్ రానున్నారు. ఆరోజు బీజేపీ నిర్వహించే క్లస్టర్ సమావేశానికి హాజరుకానున్నారు. దీంతోపాటు కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని క్రియాశీల కార్యకర్తలతో నిర్వహించే సమ్మేళనంలో పాల్గొని ప్రసంగించనున్నారు. ఈ సమ్మేళనంలో ఒక్కో పోలింగ్ బూత్ పరిధిలోని 20 మంది కార్యకర్తల చొప్పున పార్లమెంట్ పరిధిలో దాదాపు 40 వేల మంది కార్యకర్తలు పాల్గొనన్నారు. గురువారం సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని లహరి ఫంక్షన్ హాలులో జరిగిన కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ సమావేశానికి హాజరైన బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ ఈ విషయాన్ని ప్రకటించారు. సిరిసిల్ల, కరీంనగర్ జిల్లాల అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ, గంగాడి క్రిష్ణారెడ్డి, రాష్ట్ర కార్యదర్శి బొమ్మ జయశ్రీ, అధికార ప్రతినిధి రాణి రుద్రమదేవి, రాష్ట్ర నాయకులు మిాసాల చంద్రయ్య, క్రిష్ణారెడ్డి, చెన్నమనేని వికాస్ రావు, ఆరెపల్లి మోహన్, బాస సత్యనారాయణ, బోయినిపల్లి ప్రవీణ్ రావు తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.రాబోయే పార్లమెంట్ ఎన్నికలను పార్టీ నేతలను సమాయాత్తం చేయడమే లక్ష్యంగా నిర్వహించిన ఈ అంతర్గత సమావేశానికి దాదాపు 700 మంది మంది నాయకులు వచ్చారు. వీరిలో ఒక్కొక్కరిని ఒక్కో ఎంపీటీసీ ప్రాతినిధ్యం వహించే ప్రాంతానికి సమన్వయకర్తలుగా నియమించారు. రాబోయే ఎన్నికల్లో తమకు అప్పగించిన గ్రామాల్లో బీజేపీ కార్యకర్తలను సమన్వయం చేయడంతోపాటు అత్యధిక ఓట్లు సాధించి గెలుపే లక్ష్యంగా చేసుకుని పనిచేయనున్నారు. ఈ సందర్భంగా సమావేశానికి వచ్చిన నాయకుల్లోని జోష్ ను చూసిన సంజయ్ మాట్లాడుతూ బీజేపీ కార్యకర్తల జోష్ చూసిన బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు ఎంపీ ఎన్నికల్లో పోటీ చేయడానికే భయపడు తున్నాయని వ్యాఖ్యానించారు. "నా బలం-బలగం మీరే. సిరిసిల్ల జిల్లాలో అధికారంలో ఉన్నన్నాళ్లు కేటీఆర్ బీజేపీ కార్యకర్తలను ఇబ్బంది పెట్టినా భరించారు. కొ?ట్లాడారు. జైలుకు వెళ్లారు. మీ పోరాటానికి హ్యాట్సాఫ్' అని పేర్కొన్నారు.పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీని గెలిపించుకోవాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. కేంద్రంలో మళ్లీ వచ్చేది మోదీ సర్కారేననే విషయం అందరికీ తెలిసిందేనన్నారు. రాష్ట్రంలో నూ బీజేపీ నుండి అత్యధిక మంది ఎంపీలు గెలిస్తేనే తెలంగాణకు అదనపు నిధులు వచ్చే అవకాశం ఉందన్నారు. అప్పుల్లో ఉన్న రాష్ట్రాన్ని గట్టెక్కించాలంటే మోదీతోనే సాధ్యమనే భావన కాంగ్రెస్, బీఆర్ఎస్ శ్రేణుల్లో నెలకొందన్నారు. ఈ నేపథ్యంలో వచ్చే ఎన్నికల్లో బీజేపీకి ఓటేస్తామని ఆ పార్టీల కార్యకర్తలు కూడా చెబుతున్నారని తెలిపారు. ఈ సందర్భంగా బండి సంజయ్ తనను ఎంపీగా గెలిపించిన తరువాత చేపట్టిన కార్యక్రమాలను వివరించారు. పార్టీ రాష్ట్ర అధ్యక్ష బాధ్యతలు అప్పగించిన తరువాత ఏనాడూ ఖాళీగా కూర్చోలేదని బీజేపీ కార్యకర్తలు తలెత్తుకుని కాషాయ జెండా పట్టుకుని తిరిగేలా పోరాటాలు చేశానన్నారు. కరీంనగర్ జిల్లాకు బండి సంజయ్, మోదీ చేసిందేమిటని కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలు పసలేని ఆరోపణలు చేస్తున్నారన్నారు. ఎంపీగా గెలిచాక దాదాపు 10 వేల కోట్ల రూపాయల నిధులు తెచ్చి కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడ్డానని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఏ గ్రామానికి ఎన్ని నిధులు ఇచ్చిందనే పూర్తి వివరాలను వెల్లడించడంతోపాటు అతి త్వరలో గ్రామ గ్రామాన ఈ మేరకు ఫ్లెక్సీలు, బోర్డులు ఏర్పాటు చేసి కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతల నోళ్లు మూయిస్తానని చెప్పారు.

సబ్ రిజిస్టర్ కార్యాలయ ఆకస్మిక తనిఖీ

రాజన్న సిరిసిల్ల, జనవరి 18:(నేటినిజం ప్రతినిధి): ఉమ్మడి కరీంనగర్ నూతన రిజిస్ట్రార్ ప్రవీణ్‌కుమార్ వేములవాడ సబ్ రిజిస్టర్ కార్యాలయాన్ని గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు. తనిఖీ అనంతరం జిల్లా రిజిస్ట్రార్ మాట్లాడు తూ సబ్ రిజిస్టర్ కార్యాలయానికి వచ్చే ప్రతి వినియోగదారునికి అందించే సేవల్లో ఎలాంటి లోపం ఉండొద్దని సూచిం చారు. వినియోదారులకు అందించేసే వల వివరాలను స్థానిక సబ్ రిజిస్టర్ ను అడిగి తెలుసుకున్నారు. ఏదైనారి జిస్టర్ కార్యాలయంలో ఏమైనా ఇబ్బం దులు ఉంటే తన దృష్టికి తీసుకురా వాలని సబ్ రిజిస్టర్ కు సూచించారు. కార్యాలయ రికార్డులను తనిఖీ చేశా రు. ఆ యనవెంట స్థానిక సబ్ రిజిస్టర్ చెర్ల సురేంద్రబాబు, ఆఫీస్ సిబ్బందిఉన్నారు.

19 నుండి తెలుగు టైటాన్స్ ప్రొ కబడ్డీ లీగ్ సీజన్ చీ హోమ్ మ్యాచ్‌లు

www.bookmyshow.comలో అందుబాటులో ఉన్న టిక్కెట్లు

హైదరాబాద్, జనవరి 18, (ఎక్స్ ప్రెస్ న్యూ స్); ప్రో కబడ్డీ లీగ్ సీజన్ చీలో తెలుగు టైటాన్స్ హోమ్ మ్యాచ్‌లకు ఆతిథ్యం ఇవ్వడానికి హైదరాబాద్ సిద్ధమైంది. సీజన్ 9లో ముందుగా అక్కడ ఆడిన , తెలుగు టైటాన్స్ తమ సీజన్ చీ హోమ్ మ్యాచ్‌లను 2024 జనవరి 19 నుండి 24 వరకు హైదరాబాద్‌లో ఆడనుంది. సీజన్ చీ హోమ్ మ్యాచ్‌లను గురించి తెలుగు టైటాన్స్ సీఈఓ , త్రినాథ్ రెడ్డి మాట్లాడుతూ: " ఈ లీగ్ పోటీ నాణ్యత, గేమ్‌ప్లే మరియు ఆటగాళ్ల ప్రదర్శనల పరంగా మహోన్నత స్థాయికి పెరిగింది. ప్రో కబడ్డీ లీగ్ యొక్క ప్రస్తుత సీజన్, చాలా గట్టి పోటీతో కూడిన కొన్ని మ్యాచ్‌లకు సాక్షిగా నిలిచింది. తెలుగు టైటాన్స్‌లో కెప్టెన్ పవన్ సెహ్రావత్ మరియు సందీప్ ధుల్, పర్వేష్ వంటి దిగ్గజాలు తమ ఆటను పునర్నిర్వచించుకోవడం తో పాటుగా కొత్త ఆటగాళ్లు కొన్ని అద్భుతమైన ప్రదర్శనలు ఇచ్చారని అని అన్నారు. హోమ్ లీగ్ గురించి రెడ్డి మాట్లాడుతూ "మేము లీగ్ ముగింపు కు ముందు హోమ్ లెగ్ లోకి ప్రవేశించాము. కాబట్టి మనం మెరుగైన ప్రదర్శన చేయడం ముఖ్యం. దీనికి, హైదరాబాద్‌లోని అభిమానుల మద్దతు కోసం మేము ఎదురుచూస్తున్నాము, వారు ఎల్లప్పుడూ మాకు మద్దతు ఇస్తూ, మాకు అదనపు బలం అందిస్తుంటారు. ఈ మద్దతే ప్రో కబడ్డీ లీగ్ 2024ని దేశంలో అత్యధికంగా అనుసరించే స్పోర్ట్స్ లీగ్‌లలో ఒకటిగా మార్చింది " అని అన్నారు. "దీన్ని ఒకచోట చేర్చడంలో మాకు సహాయం చేసిన మా భాగస్వాములందరికీ కృతజ్ఞతలు తెలియజేయడానికి కూడా మేము ఈ అవకాశాన్ని ఉపయోగిం చాలనుకుంటున్నాము. మాతో భాగస్వామ్యం కొనసాగించినందుకు గ్రీన్‌కోకు ప్రత్యేక ధన్యవాదాలు.." అని పేర్కొన్నారు.

తెలుగు టైటాన్స్ తమ మొదటి హోమ్ లెగ్ మ్యాచ్‌ను జనవరి 19 న బెంగళూరు బుల్స్‌తో ఆడుతుంది. అభిమానులు ప్రతి మ్యాచ్‌ని లైవ్‌లో, రాత్రి 7:30 గంటలకు ఈం ఛానెల్ స్టార్ స్పోర్ట్స్ ఫస్ట్, స్టార్ స్పోర్ట్స్ 2 ఉ స్టార్ స్పోర్ట్స్ 2 ఊఆ ? ఇంగ్లీష్, స్టార్ స్పోర్ట్స్ 1 హిందీ, స్టార్ స్పోర్ట్స్ 1 హిందీ ఊఆ, స్టార్ స్పోర్ట్స్ 1 తమిళం, కన్నడలో స్టార్ సువర్ణ ప్లస్‌లో, తెలుగులో స్టార్ మా గోల్డ్ మరియు హాట్‌స్టార్ తో సహా స్టార్ స్పోర్ట్స్ నెట్‌వర్క్‌లో చూడవచ్చు.

జెర్సీ, రేస్ రూట్, రేస్ మెడల్, ఛారిటీ బిబ్‌లను ఆవిష్కరించిన ఐడీసీఆర్



హైదరాబాద్, జనవరి 18:ఇనార్బిట్ మాల్ సైబరాబాద్, మైండ్‌స్పేస్ బిజినెస్ పార్క్స్, ది వెస్టిన్, మాదాపూర్ భాగస్వామ్యంతో త్వరలో నిర్వహించబోనున్న భారీ కార్యక్రమం, ఇనార్బిట్ దుర్గం చెరువు రన్ (ఐడీసీఆర్) 2024 కోసం అధికారిక జెర్సీ, రేస్ రూట్, రేస్ మెడల్, ఛారిటీ బిబ్‌లను ఆవిష్కరించింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ జి వినీత్, ఐపిఎన్, డిసిపి, మాదాపూర్, టి.శ్రీనివాసరావు, ఐపిఎస్, డీసీపీ ట్రాఫిక్ తో పాటు సృజన, ఐపీఎస్, డీసీపీ ఉమెన్ సేఫ్టీ, శ్రవణ్ గౌనె , సీఓఓ, కే రహేజా కార్ప్, శరత్ బెలవాడి, సెంటర్ హెడ్, ఇనార్బిట్ మాల్ హైదరాబాద్, అండ్ మయూర్, వ్యవస్థాపకుడు అండ్ సీఈఓ, నిర్మాణ్.ఆర్గ్ సహా ప్రముఖులు హాజరయ్యారు.

ఈనెల 28న ఈ రన్ జరుగనుంది. ఈ 4వ ఎడిషన్ రన్ లో దేశవ్యాప్తంగా ఉన్న రన్నర్లు 21కిమీ, 10 కిమీ, 5 కిమీల మూడు విభాగాలలో పోటీపడతారు. నిర్మాణ్.ఆర్గ్ ఈ సంవత్సరం సీఎన్ఆర్ భాగస్వామిగా కొనసాగుతుంది, బిజినెస్ పార్క్ పార్టనర్ గా మైండ్‌స్పేస్, హాస్పిటాలిటీ పార్టనర్‌గా ది వెస్టిన్ వ్యవహరిస్తుంది.

ఈ సందర్భంగా ఇనార్బిట్ మాల్ హైదరాబాద్ సెంటర్ హెడ్ శరత్ బెలవాడి మాట్లాడుతూ? ఎల్జీ బీటీక్యూ ప్లస్ కమ్యూనిటీకి చెందిన సభ్యులతో పాటు ఈ రన్ లో దాదాపు 100మంది దివ్యాంగులు కూడా పాల్గొంటారన్నారు. మొత్తం బహుమతి రూ.6లక్షలు కాగా, వివిధ విభాగాల్లోని 48మంది రన్నర్‌లకు ఇది అందించబడుతుందన్నారు. ఈ పరుగులో పాల్గొనేందుకు నమోదు చేసుకోవడానికి చివరి తేదీ ఈనెల 21 అని, దాదాపు 6500 మంది ఈ రన్ లో పాల్గొనే అవకాశం ఉందన్నారు. నిర్మాణ్.ఓ ఆర్ జి వ్యవస్థాపకుడు అండ్ సీఈఓ మయూర్ మాట్లాడుతూ? ఐడీసీఆర్ చాలా బలమైన కారణం రన్ ఫర్ ఇంక్లూజన్ తో అనుబంధించబడిందన్నారు. దివ్యాంగులు (పిడబ్ల్యుడిలు), బాలికలు, మహిళలు, ఎల్‌జిబిటిక్యూ ప్లస్ వ్యక్తులకు విద్య, నైపుణ్యం, ఉపాధి, వ్యవస్థాపక అవకాశాలను పొందేందుకు సహాయం చేయడానికి నిధులను సేకరించడం ఈ రన్ లక్ష్యమన్నారు. ఛారిటీ అండ్ కార్పొరేట్ భాగస్వామ్యం ద్వారా ఇప్పటివరకు రూ.99 లక్షలు సేకరించబడ్డాయన్నారు.

మల్కాజిగిరి లోక్ సభ స్థానం నుంచి పోటీ చేయాలని ఉంది - ఈటల

కరీంనగర్, జనవరి 18:వచ్చే లోక్ సభ ఎన్నికలలో మల్కాజిగిరి స్థానం నుంచి పోటీ చేసే అవకాశం ఇవ్వమని బిజెపి అధిష్టానాన్ని కోరినట్లు , తెలంగాణ బిజెపి చేరికల కమిటీ ఛైర్మన్, మాజీ మంత్రి ఈటల రాజేందర్ వెల్లడించారు. కరీంనగర్‌లో సిట్టింగ్ ఎంపీ ఉండటతో ఆ స్థానాన్నిఆశించడం లేదన్నారు. కరీంనగర్ జిల్లా ఇళ్ళందకుంట మండలం లక్ష్మాజిపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ. అధిష్టానం ఎలా చెబితే అలా నడుచుకుంటానని వ్యాఖ్యానించారు. సోషల్ మీడియాలో కొన్ని పత్రికలు చిల్లర మల్లరగా రాస్తున్నాయని.. తాను కాంగ్రెస్‌లోకి వెళ్తున్నానని దుష్ప్రచారం చేస్తున్నాయని తీవ్రంగా మండిపడ్డారు. ఆ ప్రచారాలను ఎవరూ నమ్మవద్దన్నారు.

ఆమెరికా లాంటి అగ్రరాజ్యం భారతదేశానికి రెడ్ కార్పెట్ వేస్తున్నదని, మోడీ వల్లే మన దేశం ఇంతగా అభివృద్ధి చెందిందన్నారు. బీజేపీ పార్టీ కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూల్చి వేస్తుంది అంటున్నారని.. ప్రజలు అధికారం బెట్టారని, మళ్ళీ కూల్చే అధికారం వారికే ఉంటుందన్నారు. 2018లో కేసీఆర్ కాంగ్రెస్ నుంచి ఎమ్మెల్యేలను తీసుకున్నారని, అందుకే ప్రజలు బీఆర్ఎస్ పార్టీకి తగిన బుద్ధి చెప్పారన్నారు. రెండవ విడుత దళిత బంధు వెంటనే ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ప్రజాపాలనలో పాత్రికేయులు భాగస్వాములు కావాలి

- పత్రికావ్యవస్థద్వారా సమాజాభివృద్ధికిపాటుపడాలి
- 'పీపుల్స్ డైరీ' క్యాలెండర్ ను ఆవిష్కరించిన మంత్రి పొంగులేటి, మాజీ కేంద్రమంత్రి రేణుక చౌదరి,ఎమ్మెల్యే జారే ఆదినారాయణ

ఖమ్మం, జనవరి 18:(నేటినిజం ప్రతినిధి): పాత్రికేయులు 'ప్రజాపాలన'లో భాగస్వామ్యులై పత్రికా వ్యవస్థ ద్వారా సమాజాభివృద్ధికి పాటుపడాలని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఖమ్మం నగరంలోని గురువారం మంత్రి తన క్యాంపు కార్యాలయంలో "పీపుల్స్ డైరీ" తెలుగు దినపత్రిక క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ...గతంలో పత్రికా వ్యవస్థకు నేటి వార్త ప్రపంచానికి గణనీయమైన మార్పులు చోటుచేసుకున్నాయని తెలిపారు. నాడు ఇంటికి వచ్చే పత్రిక ద్వారానే దైనందిన సమాచారాన్ని తెలుసుకునే వారమని, నేడు అలాంటి పరిస్థితి లేకుండా పోయిందని పేర్కొన్నారు. యావత్ ప్రపంచం గ్రామంగా మారిపోయిన ఈ రోజుల్లో..చేతిలో ఇమిడి ఉన్న సెల్ ఫోన్ ద్వారా అనేక కబుర్లను నిమిషాల వ్యవధిలోని తెలుసుకోగలుగుతున్నమని గుర్తు చేశారు. ఈ క్రమంలో పత్రికా వ్యవస్థలోను సమూలమైన మార్పులు తీసుకురావాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. పత్రికలు తెరచి చూసే సమయం లేని ఈ రోజుల్లో డిజిటల్ వ్యవస్థ అవసరం ఉందని ఈ దిశగా పత్రికా రంగం అడుగులు వేయాలని పేర్కొన్నారు. అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ మాట్లాడుతూ...ప్రజాక్షేత్రంలో ప్రజలు ఎదుర్కొంటున్న మౌలిక సమస్యలను అధికారులు పాలకుల దృష్టికి తీసుకురావడంలో పత్రికలు ఎంతో కాలంగా చాలా కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. అనంతరం "పీపుల్స్ డైరీ" దినపత్రిక ఖమ్మం జిల్లా బ్యూరో బండి కుమార్, దమళ్ళ సత్యం, రిపోర్టర్స్, క్యాలెండర్ ను మంత్రి చేతుల మీదుగా ఆవిష్కరింపజేశారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి రేణుక చౌదరి మాట్లాడుతూ...ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తూ వాస్తవాలకు ప్రతిరూపంగా నిలవాలని, నిజాన్ని నిర్భయంగా ప్రజలకు తెలియజేస్తూ...ప్రజా పాలనలో భాగస్వాములై ప్రజా సమస్యలను అధికారులు, ప్రజా ప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లి, సమస్యను పరిష్కరించే దిశగా కృషి చేయాలని అన్నారు. ఈ సందర్భంగా పీపుల్స్ డైరీ యాజమాన్యానికి మాజీ కేంద్ర మంత్రి రేణుకా చౌదరి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నేతలు మానుకొండ రాధా కిషోర్, ముస్తఫా, గుమ్మ రోశయ్య, రాష్ట్ర మాజీ మార్క్ పెడ్ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, వైరా మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్, వైరా నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ కోసూరి శ్రీనివాసరావు, కాంగ్రెస్ నేత పెద్దమునగాల గ్రామసర్పంచ్ పరికపల్లి శ్రీనివాసరావు, కొనిజర్ల సర్పంచ్ సూరంపల్లి రామారావు, దయాకర్ రెడ్డి, గోపాల్, రేణుక శీను, ధరావత్ రామ్మూర్తి నాయక్, రాయల పుల్లయ్య, నాయకులు, కార్యకర్తలు, జర్నలిస్టులు పాల్గొన్నారు.

చేతనైతే చేనేతపై జీఎస్టీని తొలగించాలి.. బండి సంజయ్‌కు కాంగ్రెస్ ఎమ్మెల్యే సవాల్

రాజన్న సిరిసిల్ల, జనవరి 18:(నేటినిజం ప్రతినిధి): మరో నాలుగు నెలల్లో పదవిని కోల్పోతున్న బండి సంజయ్ గడిచిన నాలుగున్నర సంవత్సరాల్లో చేనేతలకు ఏ ఒక్క రూపాయి సహకారం అందించలేదని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆరోపించారు.

ముఖ్యమంత్రి రేవం త్‌రెడ్డి కి వస్త్ర పరిశ్రమపై బండి సంజ య్ లేఖ రాయడాన్ని తప్పుపడుతూ మీడియాతో మాట్లాడారు. దయ్యాలు వేదాలు వల్లించినట్టుగా సంజయ్ లేఖ ఉందని విమర్శించారు.

20 వేల మంది ఉన్న కార్మికులు ఉన్న సిరిసిల్ల ప్రాంతం నుంచి కాకతీయ టెక్స్ టైల్స్ పార్క్‌ను వరంగల్ కు తరలించింది మీరు కాదా అని ప్రశ్నించారు.

జీఎస్టీ పేరుతో నేతన్నలపై భారము మోపుతుంది కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వమేనని ఆరోపించారు. జీఎస్టీ ఎత్తివేయాలని తాము అనేకసార్లు ఆందోళనలు చేసిన విషయాన్ని గుర్తు చేశారు.

ఎంపీగా, రాష్ట్ర అధ్యక్షుడిగా బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఉన్న బండి సంజయ్ జీఎస్టీని తొలగించేందుకు ఎందుకు పనిచేయడం లేదని అన్నారు. నేతన్నలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని పేర్కొన్నారు.

ఏజీ అండ్ పీ ప్రథమ్, బీపీసీఎల్ భాగస్వామ్యంతో సీఎన్ జీ నెట్‌వర్క్ విస్తరణ

హైదరాబాద్, జనవరి 18: భారతదేశంలోని సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ (సీజీడీ) రంగంలో అగ్రగామిగా ఉన్న ఏజిడిపి ప్రథమ్ ఈరోజు చిత్తూరు జిల్లాలో 14వ సీఎన్ జీ స్టేషన్‌కు తన కంప్రెస్డ్ నేచురల్ గ్యాస్ (సీఎన్ జీ) నెట్‌వర్క్‌ను విస్తరించిన్నట్లు ప్రకటించింది.

ఈసందర్భంగా ఏజీ అండ్ పీ ప్రథమ్ రీజినల్ హెడ్ చిరాగ్ కె భన్వాడియా మాట్లాడుతూ దేశం కీలకమైన గ్రీన్ ఎనర్జీ వినియోగానికి అనుగుణంగా ఆంధ్రప్రదేశ్ అంతటా తమ సహజ వాయువు పంపిణీ నెట్‌వర్క్‌ను విస్తరించడంపై తాము దృష్టి సారించామన్నారు. ఏజి అండ్ పి ప్రథమ్ అందించే సీఎన్ జీ సేవలు ఆటోలు, కార్లు, చిన్న వాణిజ్య వాహనాలు, ట్రక్కులు, ట్రాక్టర్లు, బస్సులతో సహా అనేక రకాల వాహనాలకు అందుతాయన్నారు.

చిత్తూరు జిల్లాలోని పలమనేరులో కొత్తగా ప్రారంభించబడిన సీఎన్ జీ స్టేషన్ ద్వారా పరిశుభ్రమైన మరింత స్థిరమైన సీఎన్ జీ ని అందించడానికి ఏజి అండ్ పి ప్రథమ్ నిబద్ధతకు అనుగుణంగా, ప్రైవేట్, పబ్లిక్ రవాణా రెండింటికీ పర్యావరణ అనుకూల ఇంధన ప్రత్యామ్నాయాన్ని అందిస్తుందన్నారు. పర్యావరణ పరిరక్షణ, ప్రత్యామ్నాయ ఇంధన పరిష్కారాలపై దృష్టి సారించిందన్నారు. భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ సహకారంతో సీఎన్జీని మరింత అందు బాటులోకి తీసుకురా వాలనే తమ సంకల్పాన్ని మరింత బలపరుస్తుందన్నారు. హరిత భవిష్యత్ దిశగా భారతదేశం పరివర్తనకు దోహదం చేస్తుందన్నారు.

అయోధ్య రామమందిరం అక్షింతలు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న మల్లిబాబు

ఖమ్మం, జనవరి 18:(నేటినిజం ప్రతినిధి): ఈనెల 22న అయోధ్య రామ మందిరంలో బాల రాముని విగ్రహ ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం సందర్భంగా గురువారం కామేపల్లి మండలం బండిపాడు, రాయి గూడెం, రిక్కి తండా గ్రామాలలో అయోధ్య నుండి వచ్చిన పవిత్రమైన అక్షింతలను భక్తిశ్రద్ధలతో ఇంటింటికి పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో పొంగులేటి ప్రధాన అనుచరుడు, డిసిసిబి డైరెక్టర్ వేకల మల్లి బాబు యాదవ్ గ్రామంలోని ప్రజలతోపాటు జైశ్రీరామ్, నినాదాలతో గ్రామంలో ఇంటింటికి తిరిగి అక్షింతలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ... దాదాపు 500 సంవత్సరాల తర్వాత శ్రీరాముని జన్మస్థలమైన అయోధ్యలో తిరిగి రామాలయం పునరుద్ధరించబడుతుందని, లోక కళ్యాణార్థం బాల రాముని విగ్రహ ప్రాణ ప్రతిష్ట ఈనెల 22న జరుగుతుందని, ఆ రోజున దేశంలోని ప్రతి పట్టణాల్లో గ్రామాలలో వాడవాడలా ఒక పండుగ వాతావరణం లాగ జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ఇంటింటికి రెండు గ్రాముల చొప్పున అక్షింతల పంపిణీ జరుగుతుందని, ప్రాణ ప్రతిష్ట జరుగుతున్న రోజున వాటిలో ఇంట్లో తయారు చేసుకున్న అక్షింతలను కలిపి దేవాలయానికి తీసుకువెళ్లి పూజా కార్యక్రమం జరుపుకొని ఇంటికి తీసుకువెళ్లి దేవుని పటం దగ్గర ఉంచుకోవాలని, శుభకార్యాలు జరుపుకున్నప్పుడు అక్షింతలను ఉపయోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భానోత్ నరసింహ నాయక్, మేకల లక్ష్మీనారాయణ, కొప్పుల వెంకన్న, పరిమిశెట్టి సాంబయ్య, బండి లక్ష్మి నర్సు, బండి ఉపేందర్, కొప్పుల రాధమ్మ, గుగులోతు రవి, మేకల మహేష్ బాబు, ఓరుగంటి యుగంధర్, చెన్నబోయిన కృష్ణ, చిన్నబోయిన సత్యం, ఉబ్బని రాములు, ఉబ్బని ప్రసాదు, ఓరుగంటి సైదులు, బానోత్ బాలకృష్ణ, చిన్నబోయిన రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

స్వర్గీయ ఎన్టీఆర్‌కు భారతరత్న అవార్డ్ ప్రదానం చేయాలి

- అఖిల భారత ఎన్టీఆర్ అభిమాన సంఘం నాయకులు చింతనిప్పు కృష్ణచైతన్య

ఖమ్మం, జనవరి 18:(నేటినిజం ప్రతినిధి): స్వర్గీయ నందమూరి తారకరామారావుకు కేంద్ర ప్రభుత్వం భారతరత్న అవార్డ్ ను ప్రధానం చేయాలని బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం జిల్లా అధ్యక్షులు, అఖిల భారత ఎన్టీఆర్ అభిమాన సంఘం నాయకులు చింతనిప్పు కృష్ణచైతన్య డిమాండ్ చేశారు. ఖమ్మం నగరంలోని ఇల్లందు రోడ్డులో ఉన్న ఎన్టీఆర్ సర్కిల్ లో ఎన్టీఆర్ 28వ వర్ధంతి సందర్భం గాఎన్టీఆర్ విగ్రహంకు కృష్ణ చైతన్య పూలమాల వేసి నివాళులర్పించారు. ఈనందర్భంగా చింతనిప్పు కృష్ణచైతన్య మాట్లాడుతూ...సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు అని నమ్మిన స్వర్గీయ ఎన్టీఆర్ ఆదర్శ ప్రాయుడని అన్నారు. బడుగు,బలహీన వర్గాల ప్రజలకు ఆశాజ్యోతిగా నిలిచి అభ్యున్నతికి కృషి చేసిన వ్యక్తి ఎన్టీఆర్ అని తెలిపారు.

అల్ ఇండియా పోలీస్ కమాండో పోటీలకు అధిత్యం ఇవ్వనున్న విశాఖపట్నం..

అమరావతి, జనవరి 18: అల్ ఇండియా పోలీస్ కమాండో పోటీలకు విశాఖపట్నం ఆధిత్యం ఇవ్వనుంది. అడిషనల్ డీజీపీ రాజీవ్ కుమార్ మీనా తెలిపారు. 14వ అల్ ఇండియా పోలీస్ కమాండో కాంపిటీషన్-2024 ఈ సారి విశాఖలో జరగనున్నాయని పేర్కొన్నారు.

ఈ నెల 22 నుంచి 30వతేది వరకూ కొనసాగుతాయని చెప్పారు. ప్రారంభోత్సవ వేడుకలలో ముఖ్య అతిథిగా ఎపి హోం శాఖ మంత్రి తానేటి వనిత హాజరవుతారని చెప్పారు.. ముగింపు వేడుకలలో ఎపి డిజిపి రాజేంద్రనాథ్ రెడ్డి పాల్గొంటారని తెలిపారు..

కాగా, 2008వ సంవత్సరం నుంచి ప్రతి ఏటా కొనసాగుతున్న ఈ పోటీలలో పలు రాష్ట్రాల నుంచి కేంద్ర పోలీసు బలగాలు పాల్గొనున్నాయి.. ప్రస్తుతం 14వ ఏఐపీసీసీ - 2024 కు ఆంధ్ర ప్రదేశ్ తరపున గ్రేహౌండ్స్ ఆతిథ్యం వహిస్తుంది అని తెలిపారు. 13వ ఆలిండియా పోలీస్ కమాండో కాంపిటీషన్స్ పోటీలు మనేసర్ లో జరిగింది.. 10వ ఏఐపీసీసీ-2018 పూణేలో నిర్వహించడం జరిగింది అని మీనా చెప్పారు. కోవిడ్ కారణంగా 11, 12వ ఏఐపీసీసీ రద్దు చేశారని తెలిపారు. ఇటీవల జరిగిన 13వ ఏఐపీసీసీ పోటీల్లో విజేతగా ఐటీబీపీ నిలిచిందన్నారు. ఏపీ గ్రేహౌండ్స్ జట్టు ఉత్తమ కాన్డిడెన్స్ కోర్స్ ట్రోఫిని.. 6వ ఏఐపీసీసీ పోటీలలో రన్నర్ ట్రోఫీని గెలుచుకుంది అని చెప్పారు. ప్రస్తుతం 14వ ఏఐపీసీసీ- 2024 పోటీల్లో 23 జట్లు పాల్గొనున్నాయి.. 23 జట్లుల్లో 16 రాష్ట్రాల పోలీసులు జట్లు, 7 కేంద్ర పోలీసు సంస్థల జట్లు ఉన్నాయన్నారు.

Printed, Published and own ed by VEENADAS, at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telang ana. Published at SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana. 'Editor: B. Devadas. **RNI No.52865/93.**
E-mail :netinijam93@gmail.com.